ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

# ప్రజా కలం

Published From Nizamabad

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

PRGI No.TELTEL/2010/33275

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

గురువారం | 23-04- 2026 | సంపుటి: 17, సంచిక: 21, | నిజామాబాద్, | పేజీలు: 12, | వెల: 3/- | ఎడిటర్: కలకొండ రామకృష్ణ

## సాంస్కృతిక అస్తిత్వం నుంచి రాజకీయం కోసం

# కవిత పోరు

- 20 ఏళ్ళ ప్రస్థానంలో మలుపులు తిప్పిన లిక్కర్ స్కాం
- తండ్రి ఉద్యమం, కూతురు రాజకీయం
- బీఆర్ఎస్ కీలక నేతల పై మాటల తుటాలు, కవిత పై వేటు



హైదరాబాద్: ఏప్రిల్ 22: ప్రజా కలం ప్రతినిధి తెలంగాణ మలిదశ ఉద్యమం ఉధృతంగా సాగుతున్న సమయంలో, కేవలం రాజకీయ పోరాటమే కాకుండా సాంస్కృతిక అస్తిత్వం ముఖ్యమని కవిత గుర్తించారు. ఈ క్రమంలో 2006లో తెలంగాణ జాగృతి సంస్థను స్థాపించారు. బతుకమ్మ పండుగకు ప్రపంచ స్థాయిలో గుర్తింపుకు కారణం జాగృతి, కల్వకుంట్ల కవిత అని చెప్పక తప్పదు. బతుకమ్మ పండుగను ఊరూరా ఉత్సాహంగా నిర్వహించడంతో పాటు ప్రపంచ దేశాల్లో బతుకమ్మ వేడుకలు నిర్వహించి తెలంగాణ సంప్రదాయాన్ని చాటి చెప్పారు. అణచివేతకు గురైన తెలంగాణ సంస్కృతిని, బతుకమ్మ పండుగను ఆత్మగౌరవ ప్రతీకగా నిలబెట్టారు. తెలంగాణలోనే కాకుండా అమెరికా, లండన్, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో కూడా బతుకమ్మ సంబరాలను నిర్వహించి, ఈ పండుగకు అంతర్జాతీయ గుర్తింపు తెచ్చారు.

**సామాజిక సేవలో జాగృతి**

జాగృతి కేవలం పండుగలకే పరిమితం కాకుండా వివిధ సామాజిక అంశాలపై దృష్టి సారించింది. నైపుణ్యాభివృద్ధి, నిరుద్యోగ యువత కోసం శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి, వేలాది మందికి తర్ఫీదునిచ్చి ఉపాధి అవకాశాలు కల్పించారు.

తరువాయి 2వ పేజీలో...



## పెట్టుబడి ఒప్పందాలు వేగంగా

# అమల్లోకి రావాలి

### ఒప్పందాల అమలుకు ఉన్న ఆటంకాలను తక్షణమే తొలగించాలి

రియల్ టైం డాష్ బోర్డు ద్వారా పర్యవేక్షించాలి - ఐటీ టవర్లను సద్వినియోగం చేయాలి

పెట్టుబడులపై సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 22 (ప్రజాకలం) :** వివిధ వేదికలపై ప్రముఖ కంపెనీలతో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాలు (ఎంవోయూ) వేగంగా అమల్లోకి వచ్చేలా చూడాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇప్పటికే భూముల కేటాయింపుతో పాటు ఇతర అనుమతులు ఇచ్చిన కంపెనీలు త్వరగా పనులు ప్రారంభించేలా చూడాలన్నారు. దావోస్, తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌తో పాటు ఇతర వేదికలపై వివిధ సంస్థలతో కుదుర్చుకున్న ఎంవోయూలపై పురోగతిపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బుధవారం రాత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాలకు సంబంధించి పనులు ప్రారంభమైన కంపెనీలు... అనుమతుల దశలో ఉన్న కంపెనీలు.. సాంకేతిక, ఇతర సమస్యలతో పనులు పెండింగ్‌లో ఉన్న సంస్థల వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. ఫ్యూచర్ సిటీతో పాటు వివిధ ప్రాంతాల్లో ఆయా సంస్థకు కేటాయించిన భూములు, అక్కడి మార్కెట్ ధరలు.... ఆయా కంపెనీలు చెల్లించేందుకు ఆసక్తి చూపుతున్న మొత్తాన్ని అధికారులు వివరించారు. ప్రభుత్వ విధానం ప్రకారం.. క్యూర్, ప్యూర్, రేర్ ప్రాంతాల్లో ఆయా సంస్థలకు భూములు కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. పెట్టుబడులకు సంబంధించిన అనుమతులు వేగంగా ఇవ్వాలని... అదే సమయంలో ఆయా కంపెనీలు పనులు త్వరగా ప్రారంభించేలా ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. ఎంవోయూలు కుదుర్చుకున్న కంపెనీలకు కేటాయించాల్సిన భూములకు సంబంధించి పెండింగ్ భూసేకరణ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కంపెనీలకు కల్పించాల్సిన సౌకర్యాలు, భవిష్యత్ అవసరాలకు సంబంధించి వివరాలను ముందుగానే తెలుసుకొని ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని సీఎం అధికారులకు సూచించారు.

తరువాయి 2వ పేజీలో...

## నాణ్యతే 'లక్ష్యం'..

# ప్రగతే 'పథం'

- రూ. 6.50 కోట్లతో బీటీ రోడ్డు పనులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన
- వర్షాకాలం లోపే నిర్మాణం పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం
- ఏదులాపురం మున్సిపాలిటీకి రూ. 16.70 కోట్లతో అభివృద్ధి పనులు
- త్వరలోనే రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ



పాలేరు ఏప్రిల్ 22( ప్రజా కలం న్యూస్ ) పాలేరు ఏదులాపురం మున్సిపాలిటీ ప్రభుత్వ పనుల్లో కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలని, నాణ్యతతో కూడిన రహదారులను నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని చింతపల్లి నుంచి ముత్తగూడెం వరకు రూ. 6.50 కోట్ల వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు పనులకు అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు.

**గడువులోగా పనులు పూర్తి కావాలి**

శంకుస్థాపన అనంతరం మంత్రి మాట్లాడుతూ.. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని, ఈ లోపే రహదారి పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ పడకూడదని స్థానిక ప్రజాప్రతినిధులు పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. గతంలోనే ముత్తగూడెం అభివృద్ధి కోసం రూ. 16.70 కోట్లు మంజూరు చేశామని, త్వరలోనే మున్సిపాలిటీ వ్యాప్తంగా మరిన్ని సీసీ రోడ్లు, డ్రైన్ల పనులు చేపడతామని హామీ ఇచ్చారు.

**అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం**

తమ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమాంతరంగా అమలు చేస్తోందని మంత్రి పేర్కొన్నారు.

తరువాయి 2వ పేజీలో...



## 148 కోట్లతో అప్రోచ్ రోడ్ల నిర్మాణం

1:4 నిష్పత్తిలో ప్రతిపాదనలు పంపండి

ఇన్ఫ్రా స్ట్రక్చర్ మరియు క్యాపిటల్ వర్క్స్ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్, ఏప్రిల్ 22 (ప్రజాకలం) :** రాష్ట్రంలో మూడు సంవత్సరాల క్రితం బ్రిడ్జిలు నిర్మించినప్పటికీ వాటికి అప్రోచ్ రోడ్లు నిర్మించకపోవడం మూలంగా అవి నిరుపయోగంగా ఉన్నాయి, సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న అప్రోచ్ రోడ్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో

తరువాయి 2వ పేజీలో...

## నగరంలోని అభివృద్ధి పనులను

# త్వరితగతిన పూర్తి చేయాలి

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- చర్చికాంపౌండ్ ఓవర్ బ్రిడ్జ్ మరమ్మత్తులకు చర్యలు చేపట్టండి



ఖమ్మం ఏప్రిల్ 22(ప్రజా కలం న్యూస్ ) ఖమ్మం నగరంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు సౌకర్యవంతమైన మౌలిక వసతులు అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం నగరంలోని చర్చికాంపౌండ్, ప్రకాష్ నగర్ ఓవర్ బ్రిడ్జ్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి మంత్రి ప్రత్యక్షంగా పరిశీలించారు.

తరువాయి 2వ పేజీలో...

## పర్యాటక రంగంలో సరికొత్త ప్రయోగం:

# రివర్స్ టూరిజం

- 'ఆదివాసీ టూరిజం ఎక్స్‌పోజర్ ప్రోగ్రామ్' కు జెండా ఊపి ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు
- ఆదివాసీలతో కలిసి బస్సులో ప్రయాణించిన మంత్రి జూపల్లి - హైదరాబాద్ పయనమైన 250 మంది అడవి బిడ్డలు
- మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్ చేరుకోనున్న ఆదివాసీ బృందం
- తారామతి బారదరి లో సాదర స్వాగతం పలకనున్న పర్యాటక శాఖ అధికారులు

ఉట్నూరు, ఏప్రిల్ 22: రాష్ట్ర పర్యాటక రంగ చరిత్రలో సరికొత్త ఒరవడికి నాంది పడింది. కేవలం నగరవాసులు ప్రకృతిని చూడటానికి పల్లెలకు వెళ్లడమే కాకుండా, అడవి బిడ్డలు సైతం ఆధునిక అభివృద్ధిని, చారిత్రక వైభవాన్ని కళ్లారా చూడాలన్న సంకల్పంతో పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు 'రివర్స్ టూరిజం'కు శ్రీకారం చుట్టారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు మండలం గోండు గూడెంలో బుధవారం నిర్వహించిన 'ఆదివాసీ టూరిజం ఎక్స్‌పోజర్ ప్రోగ్రామ్'ను మంత్రి జూపల్లి కృష్ణారావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ..

తరువాయి 2వ పేజీలో...



## కలం కౌంటర్



# వేసవి వేళ రామ సహాయం

- 44 గ్రామాల్లో తాగునీటి కష్టాలకు ఎంపీ రఘురాం రెడ్డి చెక్
- రూ.35 లక్షల నిధులతో ప్రజల దాహార్తి తీర్చేందుకు చర్యలు
- వారం రోజుల్లోనే పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు

ఖమ్మం ఏప్రిల్ 22( ప్రజా కలం న్యూస్) ఖమ్మం వేసవిలో భానుడు భగభగలాడుతుండటంతో జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు, ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు.

తరువాయి 2వ పేజీలో...



## పెట్టుబడి ఒప్పందాలు వేగంగా
# అమల్లోకి రావాలి

మొదటి పేజీ తరువాయి...
డాటా సెంటర్లకు ఎస్టీపీల ద్వారా శుద్ధి చేసిన నీటిని వినియోగించుకునే అవకాశం ఉన్నందున అందుకు తగినవిధంగా ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పెట్టుబడులుగా ఒప్పందం కుదుర్చుకున్న సంస్థలను మూడు కేటగిరీలుగా విభజించాలని సీఎం సూచించారు. మల్టీనేషనల్, మార్కెట్‌లో పేరు ప్రతిష్టలున్న కంపెనీలకు మొదటి ప్రాధాన్యం ఇచ్చి ఆయా సంస్థలు త్వరగా పనులు ప్రారంభించేలా చూడాలన్నారు. వేగంగా ఎదుగుతున్న కంపెనీలు, భవిష్యత్ లోనూ మంచి ప్రతిభ కనపర్చుతాయనుకునే సంస్థలకు తర్వాత ప్రాధాన్యం ఇవ్వాలని, మిగతా కంపెనీలను మూడో ప్రాధాన్యంగా ఎంచుకొని వాటి పెట్టుబడులు పట్టాలెక్కేలా ప్రేరణ కల్పిం చాలని సీఎం అధికారులకు సూచించారు. పెట్టుబడుల సాధనకు రాష్ట్రాల మధ్య ఉన్న పోటీతత్వాన్ని అధికారులు గుర్తించాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారు. ఈ విషయంలో ఎప్పటికప్పుడు అప్‌డేట్‌గా ఉండాలన్నారు.. ఫ్యూచర్ సిటీలో కార్యాలయం పనులు త్వరగా పూర్తి చేసి అక్కడే ఎంవోయూల అమలు, పురోగతిపై నిరంతరం పర్యవేక్షించా లని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారుల ను ఆదేశించారు. పనులు పూర్తయిన కంపెనీల ప్రతినిధులతో చర్చించి వాటి ప్రారంభోత్సవా నికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఎం సూచించారు. ఎప్పుడెప్పుడు ఏ ఏ ఎంవోయూ లు కుదుర్చుకున్నాం.. అవి ఏ స్థితిలో ఉన్నాయి... అమలుకు ఉన్న ఆటంకాలు... వాటి పెట్టుబడి... కల్పించే ఉద్యోగాలు.. ఇలా ప్రతి అంశం సీఎంవో, ఆయా శాఖల మంత్రులు తెలుసుకునేలా డ్యాష్ బోర్డు ఏర్పాటు చేయా లని.. దానిలో రియల్ టైం అప్‌డేట్ ఉండాలని సీఎం ఆదేశించారు.... పెట్టుబడులకు సంబంధించి ఒక పూర్తి స్థాయి మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఒక సీనియర్ ఐఏఎస్ అధికారి ఆధ్వర్యంలో అది పని చేసేలా చూడాలన్నారు. టైర్ 2, టైర్ 3 సిటీల్లో ఏర్పాటు చేసిన ఐటీ టవర్లలో కొనసాగుతున్న కార్యకలా పాలపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఆయా టవర్లను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సీఎం సూచించారు. పరిశ్రమలు, ఐటీ రంగాలకు సంబంధించి జైకా నిధులతో చేపట్టనున్న పనులపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. ఆయా పనులకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం స్పెషల్ సెక్రటరీ బి.అజిత్ రెడ్డి, టీజీఐఐసీ ఎండీ కె.శశాంక, రాష్ట్ర పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి భవేష్ మిశ్రా, పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీలో మెట్రో పనులకు సంబంధించి మిగిలిన కొంత భూ సేకరణను వేగంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. పరిశ్రమల శాఖపై సమీక్షకు ముందు హైదరాబాద్ మెట్రో రైలు పనులపై సీఎం సమీక్షించారు. రెండేళ్లలోనే చాంద్రాయణగుట్ట వరకు మెట్రో రైలు పనులు పూర్తి కావాలని ఆదేశించారు.

రెండో దశ మెట్రో అనుమతులు, బహదూర్‌గూడ వద్ద హైస్పీడ్ కారిడార్ వద్దకు మెట్రో విస్తరణ అంశాలపైనా చర్చించారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, మెట్రో సలహాదారు ఎన్.వి.ఎస్.రెడ్డి పాల్గొన్నారు.

# 148 కోట్లతో అప్రోచ్ రోడ్ల నిర్మాణం

మొదటి పేజీ తరువాయి...
డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన ఇన్ఫ్రా స్ట్రక్చర్ మరియు క్యాపిటల్ వర్క్స్ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో మంత్రులు, క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులైన కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దుద్దిల్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి అవసరమైన రూ.148 కోట్ల నిధుల విడుదలకు క్యాబినెట్ సబ్ కమిటీ ఆమోదం తెలిపిందని డిప్యూటీ సీఎం ప్రకటించారు. సరైన పద్ధతిలో ప్రతిపాదనలు పంపితే ఆమోదం తెలపడం, అమలు చేయడం సులభం అవుతుందని పనులు వేగవంతం అవుతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. 1:4 నిష్పత్తిలో వివిధ శాఖల నుంచి ఆర్థిక శాఖకు ప్రతిపాదనలు పంపితే సబ్ కమిటీలు చర్చించి ఆమోదం తెలుపుతామని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని జూన్ 8 లోపల అప్రోచ్ రోడ్ల నిర్మాణం పూర్తి కావాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి సంబంధించిన ప్రగతిని తాను ప్రత్యేకంగా ప్రతి వారం సమీక్షిస్తానని మంత్రి కోమటిరెడ్డి స్పష్టం చేశారు. టెండర్లు పిలవడం, పనులు చేపట్టడం , నాణ్యతతో పనులు పూర్తి చేయడం వంటి అన్ని అంశాలను తాను ప్రత్యేకంగా పర్యవేక్షిస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి వేళ రామ సహాయం

మొదటి పేజీ తరువాయి...
తన నియోజకవర్గ అభివృద్ధి నిధుల (ఎంపీలడ్స్ ) నుంచి రూ.35 లక్షలు మంజూరు చేస్తూ తక్షణ చర్యలకు శ్రీకారం చుట్టారు.

**దప్పిక తీర్చే 'ఎంపీ లాడ్స్':**
జిల్లాలోని సత్తుపల్లి, మధిర, వైరా, పాలేరు నియోజకవర్గాలోని 44 గ్రామాల్లో రూ.35,20,000 నిధులతో కొత్తగా చేతిపంపులను ఏర్పాటు చేయించనున్నారు. ముఖ్యంగా శివారు ప్రాంతాలు, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో నీటి సమస్య పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయగా.. ఇప్పటికే కొన్ని ప్రారంభమయ్యాయి. దీనివల్ల వృద్ధులు, మహిళలకు దూర ప్రాంతాల నుంచి నీళ్లు తెచ్చుకునే కష్టాలు తప్పనున్నాయి.

**వారం రోజుల్లోనే పనులు పూర్తి కావాలి..**
నిధుల అనుమతులు మంజూరైన నేపథ్యంలో పనులను పట్టాలెక్కించాలని ఎంపీ అధికారులను ఆదేశించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆర్ డబ్ల్యూఎస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.? తాగునీటి సమస్య తీవ్రతను గుర్తించి తక్షణమే నిధులు కేటాయించినందుకు స్థానిక సర్పంచ్ లు, ప్రజలు ఎంపీ రఘురాం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## నగరంలోని అభివృద్ధి పనులను
# త్వరితగతిన పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి...
ఈ సందర్భంగా బ్రిడ్జ్‌ల ప్రస్తుత పరిస్థితి, మరమ్మత్తుల అవసరం, ట్రాఫిక్ సౌకర్యాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. చర్చికాంపౌండ్ ఓవర్ బ్రిడ్జ్‌పై ప్రయాణించే వాహనదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు.లి బ్రిడ్జ్ మధ్యభాగంలో రబ్బరు స్ట్రిప్స్ ఏర్పాటు చేసి వాహనాల ప్రయాణాన్ని సాఫీగా మార్చాలని సూచించారు. అలాగే, బ్రిడ్జ్‌పై ఉన్న గుంతలు, పగుళ్ళు తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని, బ్రిడ్జ్ మీద ఉన్న పూల కుండలలో మొక్కలు సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. అవసరమైన చోట్ల హెచ్చరిక బోర్డులు, ప్రమాదాల సూచనలు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలను నివారించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.
నగర అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న అన్ని పనులు నాణ్యతతో, సమయపాలనతో పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను దశలవారీగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతే 'లక్ష్యం'.. ప్రగతే 'పథం'

మొదటి పేజీ తరువాయి...
ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్ వంటి పథకాలతో ప్రజలకు భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామని, త్వరలోనే రెండో విడత పంపిణీ ప్రక్రియను ప్రారంభిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత, ప్రత్యేక అధికారి రమేష్, ఆర్‌డబి ఎస్ఈ యాకోబు, ఇతర శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక అస్తిత్వం నుంచి రాజకీయం కోసం
# కవిత పోరు

మొదటి పేజీ తరువాయి...
ఇక మహిళా సాధికారతకు పెద్దపీట వేశారు. మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ, స్వయం ఉపాధి పథకాలపై అవగాహన కల్పించడం,వారికి మనోధైర్యంను వంచి సమస్యలను ఎదురుకొంటేనే విజయం వస్తుందని ప్రోత్సహించిన ఘనత జాగృతి కవిత కు దక్కింది.

**గల్ఫ్ కార్మికుల సంక్షేమంకోసం జాగృతి**
గల్ఫ్ దేశాల్లో ఇబ్బందులు పడుతున్న తెలంగాణ కార్మికుల కు మొదట అండగా నిలబడింది జాగృతి.విధేశాల్లో చిక్కున్న వారిని స్వదేశానికి తీసుకురావడంలో జాగృతి కీలక పాత్ర పోషించింది.

**యువత కోసం లైబ్రరీలు:**
గ్రామీణ ప్రాంతాల్లో యువత కోసం గ్రంథాలయాలను ఏర్పాటు చేయడం ద్వారా పఠనాసక్తిని పెంపొందించారు. పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యే వారికి అండగా నిలిచారు.

**సాహిత్యము, కళా సేవ**
తెలంగాణ కవులు, కళాకారులను ప్రోత్సహించడానికి ప్రత్యేక వేదికలను జాగృతి కల్పించారు.తెలంగాణ చరిత్ర, భాష,సాహిత్యంపై అనేక పుస్తకాలను ప్రచురించారు.పల్లెల్లో అంతరించిపోతున్న జానపద కళలను పునరుద్ధరించడానికి కృషి చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, తెలంగాణ జాగృతి తన కార్యకలాపాలను మరింత విస్తరించింది. ఐక్యరాజ్యసమితి వంటి వేదికల పై తెలంగాణ సంస్కృతి,మహిళా సమస్యల పై కవిత ప్రసంగించింది అంటే జాగృతి ఏస్థాయిలో పని చేసిందో అర్థం చేసుకోవాలి.
తెలంగాణ అస్తిత్వం,సంస్కృతి అనే నినాదంతో మొదలైన కవిత జాగృతి ప్రస్థానం,తాజాగా ఒక బలమైన సామాజిక శక్తిగా ఎదిగింది. ఉద్యమ కాలంలో ప్రజలను ఏకం చేయడం లో ఈ సంస్థ పోషించిన పాత్ర చరిత్రలో ప్రత్యేకమని చెప్పకు తప్పదు.

**ఉద్యమకారుల కోసం ఆత్మగౌరవ సభ:**
తెలంగాణ ఉద్యమకారులకు అండగా ఉంటూ, వారి గుర్తింపు కోసం, పెన్షన్ల కోసం ఆత్మగౌరవ సభలను ఏర్పాటు చేశారు.

**తెలంగాణ పోరు, కవిత జోరు..**
కల్వకుంట్ల కవిత రాజకీయ ప్రయాణం సాఫీగా సాగినా..లిక్కర్ స్కామ్ తనకు మాయని మచ్చగా మిగిలింది. తండ్రి కెసిఆర్ పోరాటం తో తెలంగాణ లో అధికారం చేపట్టాగా, నిజామాబాద్ ఎంపీ గా పోటీ చేసిన గెలిచిన తొలి మహిళగా చరిత్ర నెలకొల్పింది. అతర్వాత ఎమ్మెల్సీగా ఎంపికయ్యారు. కానీ కవిత రాజకీయ జీవితం లో ఢిల్లీ లిక్కర్ స్కాం అనూహ్య మార్పులకు దారితీసింది.

**ఢిల్లీ లిక్కర్ కేసు,కవిత అరెస్ట్**
ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో భాగంగా మార్చి 15, 2024న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కవితను హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో అరెస్ట్ చేశారు. అరెస్ట్ అనంతరం ఆమెను ఢిల్లీలోని తీహార్ జైలుకు తరలించారు. సుమారు 5 నెలల పాటు ఆవె జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు.ఆగస్టు 27, 2024న సుప్రీంకోర్టు ఆమెకు బెయిల్ మంజూరు చేయడం తో తీహార్ జైలు నుండి విడుదలయ్యారు.కవిత జైలు జీవితం,ఆమె రాజకీయ భవిష్యత్తు చిన్న భిన్నం చేసింది. కవిత పై పార్టీలో కీలక చర్చ సాగింది.పార్టీ లో కొందరు కవిత కు సహకారం అందిస్తే మరికొందరు నోరు పారేసుకున్నారు. జైలు నుంచి బయటికి వచ్చిన కవిత కాస్త ఓపికగా ఉన్న తరువాత మాత్రం తనదైన స్టైల్ లో బీ ఆర్ ఎస్ నేతల పై మాటలతూటాలు పేల్చింది. తాను అమెరికా వెళ్లుతూ ఒక లేఖను విడుదల చేసి,పార్టీలో రచ్చ రచ్చ చేశారు. దేనితో నేతల్లో చర్చ సగడం, తండ్రి కెసిఆర్ వెనకాల కుట్ర జరుగుతోందని చెప్పడంతో పాటు కీలక నేతల పేర్లు బహిరంగంగా చెప్పడంతో కుటుంబ సభ్యుల మధ్య విభేదాలు ఒక్కసారి బయట పడ్డాయి.దేనితో పార్టీ లో ఆమె ప్రస్థానం మిగిసింది అని చెప్పుతూ..వేటు వేయడం కవిత బయటకు రాక తప్పలేదు. కానీ ప్రజల మధ్య ఉంటాని, ప్రజా సమస్యల పై పోరు చేస్తాని స్పష్టం చేసిన తిరిగి తెలంగాణ జాగృతి పేరు తో ప్రజల మధ్యనిలిచారు.

**కవిత కు ఊరట**
ఫిబ్రవరి 2026లో ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ఈ కేసులో కవిత, మరికొందరిని విడుదల చేస్తూ తీర్పునిచ్చింది. అయితే, దీనిపై CBI పైకోర్టును ఆశ్రయించగా, ప్రస్తుతం ఆమెకు కోర్టు నోటీసులు అందాయి.
రాజకీయ పరిణామాలు & BRS నుండి విడదీత
గత కొంతకాలంగా కవితకు, ఆమె సోదరుడు కె.టి. రామారావు పార్టీలోని ఇతర ముఖ్య నేతలతో విభేదాలు వచ్చాయని వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో:
ఆమెను BRS పార్టీ నుండి సస్పెండ్ చేయడం లేదా ఆమె స్వయంగా పార్టీకి రాజీనామా చేయడం జరిగింది.
ముఖ్యంగా హరీష్ రావు వంటి నేతలపై ఆమె చేసిన వ్యాఖ్యలు పార్టీలో దుమారం రేపాయి.

**కొత్త రాజకీయ పార్టీ**
కవిత తెలంగాణ రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేయడానికి కొత్త పార్టీని స్థాపించబోతున్నారు. సర్వోదయ తెలంగాణ, తెలంగాణ జన జాగృతి, లేదా తెలంగాణ ఫస్ట్ అని ఉండే అవకాశం ఉందని తెలుస్తుంది.

**కవిత టార్గెట్ సిద్దిపేట, హరీష్ రావు**
తెలంగాణ జాగృతి అనే సామాజిక సంస్థను నడుపుతున్న కవిత ఏప్రిల్ 25, 2026న మేడ్చల్ జిల్లాలోని మునీరాబాద్ వద్ద భారీ బహిరంగ సభ ద్వారా పార్టీని అధికారికంగా ప్రకటిస్థాని వెల్లడించారు.బీసీ, ఓబీసీ ఓటర్లను ఆకర్షించడం,
తెలంగాణ అజెండా తో కాంగ్రెస్, బీజేపీలకు ప్రత్యామ్నాయం గా ఎదగడం ఆమె ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.పార్టీ ని ప్రకటించిన తరువాత, వచ్చే ఎన్నికల్లో సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్లా, నిజామాబాద్ నియోజకవర్గాల్లో ఏదైనా ఒక నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు కార్యాచరణ చేస్తారని తెలుస్తుంది. మాజీ మంత్రి హరీష్ రావు ను టార్గెట్ చేసి మాట్లాడిన ఆమె కచ్చితంగా సిద్దిపేట నుంచి పోటీ చేసిన గెలువా లని కృతనిశ్చయంతో పావులు కదుపనుంది.

# రైతు పక్షపాతి మన ప్రభుత్వం

**- సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్**
**- ఆరు నెలల్లోనే రూ. 21 వేల కోట్ల రుణమాఫీ**
**- మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి**



పాలేరు ఏప్రిల్ 22( ప్రజా కలం న్యూస్ )
నేలకొండపల్లి మండల పరిధిలోని బుధవారం రాష్ట్రంలో రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. బుధవారం నేలకొండపల్లిలో నాచేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబుతో కలిసి ఆయన ప్రారంభించారు.

**- అన్నదాతకు అండగా నిర్ణయాలు**
ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తు చేస్తూ, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. నాడు వరి వేస్తే ఉరి అన్న పాలకులకు భిన్నంగా, నేడు సన్న వడ్ల సాగును ప్రోత్సహిస్తూ మద్దతు ధరతో పాటు అదనంగా రూ. 500 బోనస్ చెల్లిస్తున్నామని ప్రకటించారు. రైతులు పండించిన పంటను విక్రయించిన వెంటనే, ఆలస్యం లేకుండా వారి ఖాతాల్లోనే నగదు జమ చేస్తున్నామని వివరించారు.

**- మాట నిలబెట్టుకున్న రేవంత్ సర్కార్**
ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోయినా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదలకు ఇచ్చిన ప్రతి మాటను ప్రభుత్వం నెరవేరుస్తోందని పొంగులేటి స్పష్టం చేశారు. గత పాలకులు ఐదేళ్లలో చేయలేని రుణమాఫీని, తమ ప్రభుత్వం కేవలం ఆరు నెలల్లోనే రూ. 21 వేల కోట్లు విడుదల చేసి 25 లక్షల మంది రైతులకు రూ. 2 లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేసిందని గుర్తు చేశారు. గతంలో రైతు బంధు కింద రూ. 10 వేలు అందిస్తే, ప్రస్తుతం రైతు భరోసా ద్వారా రూ. 12 వేలు అందిస్తున్నామన్నారు.

**- విస్తృతంగా గోదాముల నిర్మాణం**
రైతులు పండించిన పంటను భద్రపరుచుకునేందుకు వీలుగా రాష్ట్రంలో గోదాముల సామర్థ్యాన్ని 200 శాతం మేర పెంచేలా కార్యాచరణ రూపొందించినట్లు మంత్రి వెల్లడించారు. ప్రైవేటు రంగానికి దీటుగా ప్రభుత్వ ఆధ్వర్యంలోనే కోల్డ్ స్టోరేజీలను నిర్మించి త్వరలోనే అందుబాటులోకి తెస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డుల జారీ వంటి అనేక సంక్షేమ పథకాలను అప్పుల భారం ఉన్నప్పటికీ చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## పర్యాటక రంగంలో సరికొత్త ప్రయోగం:
# రివర్స్ టూరిజం

మొదటి పేజీ తరువాయి...ఆదివాసీలకు కొత్త అనుభవాలు ఇవ్వడం, నగర జీవన విధానం పరిచయం చేయడం, ఆత్మవిశ్వాసం పెంచడం, రెండు సంస్కృతుల మధ్య అవగాహన పెంచడం, సాంస్కృతిక మార్పిడి, అంతిమంగా ఆదివాసీల జీవన ప్రమాణాలు మెరుగుపరచాలనే లక్ష్యంతో ఈ వినూత్న కార్యక్రమానికి రూపకల్పన చేసినట్లు వివరించారు.

**ఆదివాసీలతో మమేకమైన మంత్రి**
కార్యక్రమాన్ని ప్రారంభించడమే కాకుండా, మంత్రి జూపల్లి స్వయంగా ఆదివాసీలతో కలిసి బస్సులో ప్రయాణించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ప్రయాణ పొడవునా వారితో ముచ్చటిస్తూ పర్యటన లక్ష్యాన్ని వివరించారు. "బయటి ప్రపంచంతో అనుసంధానం కావడం వల్ల పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. నగరాల్లోని అభివృద్ధిని చూసి చదువుల పట్ల ఆసక్తి పెంచుకోవాలి. ఉన్నత చదువులు చదివి ప్రయోజకులు కావాలి. అప్పుడే ఆదివాసీల జీవన ప్రమాణాల్లో మార్పులు వస్తాయి" అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**నగర నాగరికతకు – సంస్కృతికి వారధి**
ఆదివాసీల విశిష్ట సంస్కృతికి, నగర నాగరికతకు మధ్య ఈ కార్యక్రమం ఒక వారధిలా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు. 5 ప్రత్యేక బస్సుల్లో బయలుదేరిన 250 మంది ఆదివాసీలు మధ్యాహ్నం హైదరాబాద్‌లోని తారామతి బారాదరికి చేరుకుంటారు. రెండు రోజుల పాటు సాగే ఈ పర్యటనలో విమానాశ్రయం, చార్మినార్, గోల్కొండ కోట, లుంబినీ పార్క్, శిల్పారామం వంటి ప్రాంతాలను వీరు సందర్శించనున్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటీడీఏ పీఓ యువరాజ్ మర్మట్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ కామ్డే పాల్గొన్నారు. వీరితో పాటు డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్, ఆత్రం సుగుణ, కాంగ్రెస్ నాయకులు ఆత్రం సక్కు, సోయం బాపురావు, ఆడే గజేందర్ తదితరులు పాల్గొన్నారు,

## మెట్ పల్లిలో బిఆర్ఎస్ సంబరాలు



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఏప్రిల్ 22 (ప్రజా కలం)

జగిత్యాల బీఆర్ఎస్ అధ్యక్షులు విద్యాసాగర్ రావు ఆదేశాల మేరకు పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు తీర్పుని స్వాగతించి మెట్‌పల్లిలో బిఆర్ఎస్ నాయకులు బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ హైకోర్టు తీర్పు కాంగ్రెస్ కుట్రలకు చెంపపెట్టు లాంటిదని అన్నారు. రాజకీయ కక్ష సాధింపు కోసం వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్న రేవంత్ రెడ్డికి ఇది గుణపాఠం అని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా రాజకీయ కుట్రలు పక్కన పెట్టి రైతన్నల కోసం రేవంత్ రెడ్డి పని చేయాలని కోరారు.అది పీసీ ఘోష్ కమిషన్ కాదు, ముమ్మాటికీ పీసీసీ నివేదిక అని మా కేటీఆర్ గారు ముందు నుంచి చెబుతున్న విషయం ఇవాళ అక్షరాల నిజమని తేలిపోయిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, వార్డ్ ఇంచార్జులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

### - ఏఎంసి చైర్మన్ చెలుకల తిరుపతి



రుద్రంగి, ఏప్రిల్ 22, (ప్రజాకలం ప్రతినిధి) రుద్రంగి మండలం ఉమ్మడి మానాల పరిధిలోని ఐకెపి మరియు ఫ్యాక్స్ సెంటర్ ల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం రుద్రంగి ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పరచిన ఐకెపి కొనుగోలు కేంద్రాలలోనే తాము పండించిన వరి ధాన్యాన్ని పోసి మద్దతు ధర పొందాలని తెలిపారు. అలాగే ప్రభుత్వం ఇచ్చే బోనస్ ను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పుష్పలత, ఐకెపి సూపర్వైజర్ రజిత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు కొమ్ముల రవీందర్ రెడ్డి,గజల్ లాల్, మానాల సర్పంచ్ బుర్ర శంకర్ గౌడ్, గంగాధర్, రాజు, జవహర్ లాల్, కిషన్, తిరుపతి, రాజు, రాందాస్,నరహరి, జక్కు మోహన్, లక్కాకుల రమేష్, తిక్క భూమయ్య, గురుదాస్,జక్కు వంశీ, ఎర్రం రాజలింగం, అశోక్, మదన్, బలరాం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అధిక మద్యం సేవించిన వ్యక్తికి వడదెబ్బ తగిలి మృతి

### మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు

ధర్మపురి, ఏప్రిల్ 22 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణ ప్రాంతం సమీపంలో గల కమలాపూర్ ఫ్లాట్స్ నందు బుధవారం రోజున ఉదయం 6 : 00 గంటల ప్రాంతం లో ఒక వ్యక్తి పడిపోయి ఉన్నాడని సమాచారం అందడం తో ధర్మపురి సీఐ ఎలపాటి రామ్ రామ్నర్సిం హారెడ్డి, ఎస్సై జి మహేష్ లు, వెళ్లి చూడగా ఒక వ్యక్తి మృతి చెంది ఉన్నట్టు తెలిసింది.ఆ వ్యక్తి గురించి ఆరా తీయాగ అతడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన బాపట్ల జిల్లా చీరాల ప్రాంత నివాసి అయిన యోహాన్ ఏ మహేష్ వయస్సు (28) సంవత్సరాలు అని తెలిసింది. మృతుడు కూలి పని నిమిత్తం ధర్మపురికి వలస వచ్చినట్లు తెలిసింది. ఆ వ్యక్తిని పరిశీ లించగా ఆ వ్యక్తి అధికంగా మద్యం సేవించి ఎండ దెబ్బకు గురై తుమ్మ చెట్టు కింద పడి మృతి చెందాడు అని తెలిసింది. మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని ధర్మపురి ఎస్సై జి మహేష్ తెలిపారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి అడ్లూరి..

గొల్లపల్లి ఏప్రిల్ 22 ప్రజాకలం ప్రతినిధి గొల్లపల్లి మండలం ఇస్రాజ్ పల్లి గ్రామంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బుధవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రైతులకు మద్దతు ధర అందించాలని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని మంత్రి అన్నారు. రైతులు ఏలాంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో తప్ప తాలు పేరుతో క్వింటాల్ కు నాలుగు నుంచి ఐదు కిలోల వరకు కోతల విధించేవారని మంత్రి అన్నారు. దళారుల దోపిడీ లేకుండా రైతులకు నేరుగా లాభం చేకూరే విధంగా కొనుగోలు కేంద్రాల్లో అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్, ముస్కూ నిశాంత్ రెడ్డి, పురపాటి రాజి రెడ్డి, చిర్ర గంగాధర్, కొండా వెంకటేష్, రెవెల్ల సత్యనారాయణ,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.



# అరవింద్ కు మతిభ్రమించింది

### - అందుకే నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నాడు
### - కెసిఆర్ ఆనవాళ్లు తుడిచివేయడం అసాధ్యం
### - నిజామాబాద్ పార్లమెంట్ లో బీజేపీకి పాడె కడుతుందే అరవింద్

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఏప్రిల్ 22(ప్రజా కలం) నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కు మతిభ్రమించి మాట్లాడుతున్నారని, మాజీ సీఎం కేసీఆర్ ఆనవాళ్లు తుడిచిపెట్టడం ఎవరికి అసాధ్యం కాదని ఆ విషయం ధర్మపురి అరవింద్ తెలుసుకోవాలని బీఆర్ఎస్ నాయకుడు న్యాయవాది జె.డి.సుమన్ అన్నారు.బుధవారం స్థానిక విలేకరులకు పత్రిక ప్రకటనను విడుదల చేశారు. మాజీ సీఎం కేసీఆర్ గురించి మాట్లాడే అర్హత నిజామాబాద్ ఎంపీకి లేదన్నారు. గత కొన్ని రోజులుగా ఆయన మతిభ్రమించి ప్రవర్తిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో సైతం ఆయన అధికార పార్టీకి అమ్ముడుపోయారని విమర్శించారు. ఎక్కువ సీట్లు వచ్చిన స్థానాల్లో కూడా మున్సిపల్ ను కైవసం చేసుకోకుండా



అధికార పార్టీకి అమ్ముడుపోయి బిజెపిని నట్టేట ముంచారని విమర్శించారు. సొంత పార్టీని కాపాడుకోలేని ఆయన ఇతర పార్టీలపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు.ఓ క్లారిటీ లేకుండా రాజకీయాలు చేయడం హాస్యాస్పదమని,ఏ విషయంపైన అయినా క్లారిటీ ఉండి మాట్లాడాలని సూచించారు. విషయ పరిజ్ఞానం లేకుండా మాట్లాడడం ఒక్క నిజాంబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కే దక్కుతుందని విమర్శించారు. ఇతర పార్టీలను విమర్శించడం మానుకొని సొంత పార్టీని నమ్ముకున్న వాళ్లకు న్యాయం చేయాలని హితవు పలికారు.నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ పార్టీని చెజేతులారా నాశనం చేస్తు మా ఉద్యమ పార్టీ మీద మాట్లాడం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు.మరో మారు తెలంగాణ రాష్ట్ర సాధనకర్త మాజీ సీఎం కేసీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తెలంగాణ ఉద్యమకారులం ఊరుకోమని హెచ్చరించారు. ఇలాంటి చౌకబారు విమర్శలు మానుకోవాలని సూచించారు.కేంద్రం నుండి రాష్ట్రానికి కానీ సొంత నియోజకవర్గంకు నిధులు తెచ్చే మొహం లేదు, రాముని పేరు చెప్పుకుని గెలిచి పార్లమెంట్ నియోజకవర్గంలో శితిలావస్థలో ఉన్న రామ మందిరాలని అభివృద్ధి చేసే సోయి లేదు గాని నోరు ఉంది కదా అని ఇష్టం వచ్చినట్టు మాట్లాడద్దు అని హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్ర ప్రజల గుండెల్లో ఉద్యమ పార్టీ బిఆర్ఎస్ ఎపుడు బతికే ఉంటదని అయన అన్నారు

## నిబంధనల మేరకే కో ఆప్షన్ ఎన్నిక

### - మిడిమిడి జ్ఞానంతో నాయకులు అపహాస్యం కావద్దు
### - మెట్ పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఏప్రిల్ 22(ప్రజా కలం) నిబంధనల మేరకే కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక ప్రక్రియకు నోటిఫికేషన్ జారీ చేయడం అయినదని మెట్పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ వెల్లడించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కో ఆప్షన్ ఎన్నిక కోసం ప్రత్యేక సమావేశం ఎజెండా పై వచ్చిన ఆరోపణలు నిరాధారణమైనవన్నారు. వ్యక్తిగత కక్ష, రాజకీయ దురుద్దేశంతో చేస్తున్నట్లు మండిపడ్డారు.తెలంగాణ మున్సిపల్ యాక్ట్ ప్రకారం 2019 చాప్టర్ 2 సెక్షన్ 23 (1)(బి) ప్రకారం మున్సిపల్ ఎజెండా తయారు చేసే పూర్తి అధికారాలు చైర్పర్సన్ కు ఉ ఒదన్నారు.తెలంగాణ ప్రభుత్వం ఎన్నిక కోసం ప్రత్యేకంగా జారీ చేసిన సర్క్యులర్ కాలం నెంబర్ 4 లో సంపూర్ణంగా సమావేశాలు నిర్వహించే అధికారం చైర్పర్సన్ కున్నట్టు స్పష్టంగా ఉందన్నారు. అవగాహన లేక మిడిమిడి జ్ఞానంతో కొందరు ఆరోపణలు చేయడం సరి కాదని అన్నారు. సోషల్ మీడియాలో ఆరోపణలు నిరాధారమైనవని, చౌకబారు



విమర్శలతో ప్రజల్లో అపహాస్యం కావద్దని నాయకులకు హితవు పలికారు. పట్టణ అభివృద్ధి విషయంలో పార్టీలకు అతీతంగా కౌన్సిలర్లు అభివృద్ధిపై చర్చించుకుంటూ పట్టణ అభివృద్ధి పై దృష్టి సాధిస్తే చైర్మన్ పై ఆరోపణ చేయడం తగదన్నారు. కో ఆప్షన్ ఎన్నిక వాయిదా పడుతుందని ఆరోపణలు చేయడం తప్పని, యధావిధిగా కో ఆప్షన్ ఎన్నికల చట్ట ప్రకారమే జరుగుతాయన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు బత్తుల నరేష్, పందిరి రమేష్, రెబ్బాస్ మహేష్, గుడికందుల అజయ్, మాసుల ప్రవీణ్, నునుగొండ నరేష్, నాయకులు ముఖిమ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల లో డిజిటల్ క్లాస్ రూమ్ ఏర్పాటు చేసిన మద్దుల

### - లక్ష పదివేల స్వంత ఖర్చుల తో పాఠశాలకు సామాగ్రిని అందజేసిన మద్దుల గోపాల్ రెడ్డి
### - కంప్యూటర్, టీవీ, క్రీడా సామాగ్రి, ప్యూరిఫైయర్ త్రాగునీరు కొరకు వితరణ




ఎండపల్లి, ఏప్రిల్ 22 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం సూరారం గ్రామం లో ప్రాథమిక పాఠశాల 2025-26 విద్యా సంవత్సరంలో ఎంపీపీఎస్ సూరారం ప్రాథమిక పాఠశాల లో పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో మద్దుల గోపాల్ రెడ్డి పాఠశాల లో డిజిటల్ క్లాస్ రూమ్ ఏర్పాటు చేయుటకు కంప్యూటర్, టీవీ, పిల్లలు ఆడు కోవడానికి వివిధ రకాల క్రీడా సామాగ్రిని, స్వచ్ఛమైన త్రాగునీరు కొరకై ప్యూరిఫైయర్ ను ఇవ్వడం జరిగింది. దాదాపు లక్ష పదివేల రూపాయల విలువైన వస్తువు లను సూరారం పాఠశాలకి అందించడం జరిగింది. సూరారం పాఠశాలను కార్పొరేట్ స్థాయి లో తీర్చి దిద్దుతానని పక్క గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తానని మద్దుల గోపాల్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగింది. పిల్లలు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నాటికలు, ఆట పాటల తో అల రించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయు లు సంతోష్, మండల విద్యాధి కారి సముద్రాల హరికృష్ణ, సర్పంచ్ కోడిపెల్లి కొమురమ్మ-శ్రీనివాస్, ఉపసర్పంచ్ చల్ పూరి రవీందర్, వార్డు సభ్యులు, ముఖ్యఅతిథిగా పాల్గొన్న మద్దుల గోపాల్ రెడ్డి, యువకులు, మండలం లోని పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం సంతోష్ తెలిపారు.

## దేశద్రోహులను పెంచి పోషించేదే కాంగ్రెస్

### - బీజేపీ మండల అధ్యక్షుడు వేల్పుల రమేష్

పెద్దపల్లి,ఏప్రిల్ 22:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

దేశంలో ఇస్లామిక్ ఉగ్రవాదుల ఆగడాలను పెంచిపోషించింది కాంగ్రెస్ పార్టీయేనని,వారి డీఎన్ఏలోనే దేశవిద్రోహ కణాలు ఉన్నాయని భారతీయ జనతా పార్టీ నాయకులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రధాని నరేంద్ర మోదీని ఉగ్రవాది అంటూ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలకు నిరసనగా జిల్లా కేంద్రంలో బుధవారం బీజేపీ శ్రేణులు ఆయన దిష్టిబొమ్మను దహనం చేశాయి. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు వేల్పుల రమేష్ మాట్లాడుతూ ఖర్గే వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీ రాజకీయ దాష్టిత్వానికి నిదర్శనమని మండిపడ్డారు. పశ్చిమ బెంగాల్,అస్సాం,కేరళ వంటి రాష్ట్రాల్లో ఉనికి కోల్పోతున్న వేళ,ముస్లీం ఓట్లను ఆకర్షించేందుకు రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ఖర్గే ఇలాంటి నీతిమాలిన వ్యాఖ్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. 60 ఏళ్ల పాలన తర్వాత కనుమరుగవుతున్న కాంగ్రెస్,ఆ ఓటమిని జీర్ణించుకోలేక ప్రజల మధ్య వైషమ్యాలు



రెచ్చగొడుతోందని,రాబోయే ఎన్నికల్లో తెలంగాణ,కర్ణాటకలో నూ ఆ పార్టీకి పతనం తప్పదని ఆయన జోస్యం చెప్పారు. ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు పోల్సాని సంపత్ రావు,కావేటి రాజగోపాల్,పట్టణ ప్రధాన కార్యదర్శి గుడ్ల సతీష్,మండల ఉపాధ్యక్షులు మేడగొని శివయ్య, కోశాధికారి గాదాసి సతీష్,ముంజ రాజేందర్,శివ, యువమోర్చా మండల అధ్యక్షుడు రేండ్ల వేణు,పోగుల రాజు,కుక్క అంజి,సిందే శివ,సాయి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ




మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఏప్రిల్ 22 (ప్రజా కలం) కోరుట్ల పట్టణంలోని జిఎస్ గార్డెన్స్ లో 315 మంది లబ్ధిదారులకు రూ. 1,05,46,000 రూపాయలు విలువ గల ముఖ్యమంత్రి సహాయక నిధి చెక్కులను వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల, మెట్ పల్లి మున్సిపల్ చేర్మెన్ లు వైస్ చేర్మెన్ లు. వార్డ్ కౌన్సిలర్ లు మార్కెట్ కమిటీ చేర్మెన్ లు. వైస్ చేర్మెన్లు.కాంగ్రెస్ పార్టీ మండల. పట్టణఅధ్యక్షులు. వివిధ గ్రామాల సర్పంచ్ లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వాల్ పోస్టర్లు ఆవిష్కరణ



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఏప్రిల్ 22( ప్రజా కలం) ఈనెల 25న తెలంగాణ జాగృతి కొత్త రాజకీయ శక్తిగా ఆవిర్భావం చెందనున్న నేపథ్యంలో, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు మెట్ పల్లి పట్టణంలోని అంబేద్కర్ పార్కులో ఈ నెల 25 తేదీన మేడ్చల్ లో నిర్వహించే ఆవిర్భావ సభకు సబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాగృతి నాయకులు మాట్లాడుతూ అమరుల ఆశయాలు, ఉద్యమకారుల ఆత్మగౌరవం, సామాజిక తెలంగాణే లక్ష్యంగా కొత్త రాజకీయ శక్తిగా వస్తున్న కవిత పెట్టబోయే పార్టీకి నియోజకవర్గంలోని ప్రజలు యువకులు,మహిళలు,మేధావులు, కళాకారులు,కవులు అందరూ కలిసి పెద్ద ఎత్తున తరలి వచ్చి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేడిచెల్మెల నాని, జగ్గసాగర్ సర్పంచ్ పుల్ల జగన్ గౌడ్,పోతారపు రమేశ్, సుజాత,కొండ యుగంధర్,కొలిచెల్మెల లత,ప్రీతి,ఏశాల రమేశ్, మున్నా,వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## సంకెనపల్లి అంగన్ వాడి కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం

### - గ్రామ సర్పంచు కొదురుపాక పూజ-సతీష్ అధ్యక్షతన



వెల్గటూర్, ఏప్రిల్ 22 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి ప్రాజెక్టులోనీ వెల్గటూర్ వన్ సెక్టార్ లో పోషన్ పక్వాడ్ కార్యక్రమం గ్రామ సర్పంచ్ కొదురుపాక పూజ-సతీష్ అధ్యక్షతన సంకెనపల్లి గ్రామం లో బుధవారం రోజున నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమం ఉద్దేశించి సెక్టర్ సూపర్వైజర్ స్వప్న మాట్లాడుతూ పిల్లల్లో అధిక స్క్రీన్ టైం తగ్గించడం, తల్లిదండ్రులు, సమాజం కలిసి ఆరోగ్యవంతమైన డిజిటల్ అలవాట్లను పెంపొందించాలని, భోజన సమయం లో, నిద్రకు ముందు మొబైల్ వినియోగం నివారించాలని తెలిపారు. అదే విధంగా పిల్లల యొక్క శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడే విధంగా కథలు చెప్పడం, పిల్లల తో ఆటలాడించడం ప్రోత్స హించాలి అని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ కొదురుపాక పూజ-సతీష్, ఉప సర్పంచ్ తోకల నారాయణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి గోపు భీమన్న, ప్రాథమిక పాఠశాల టీచర్లు, అంగన్వాడీ టీచర్ పద్మ, ఆయా, గర్భిణీ, బాలింతలు, పిల్లల యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గంజాయితో పట్టుబడ్డ యువకుడు

### - కేసు నమోదు చేసిన పోలీసులు

ధర్మపురి, ఏప్రిల్ 22 : ( ప్రజా కలం ప్రతినిధి )

మంచిర్యాల జిల్లా లక్షేట్టిపేట మండల కేంద్రానికి చెందిన ఈసారపు ప్రణీత్ కుమార్ వయస్సు (25) సంవత్సరాలు అనే వ్యక్తి కొన్ని సంవత్సరాల నుండి గంజాయి తాగడానికి అలవాటు పడినాడు. అదే విందంగా గంజాయి తీసుకుని ధర్మపురి ప్రాంతం లోని హెచ్ పి పెట్రోల్ బంకు దగ్గర ఉన్న సమయం లో ముందస్తు సమాచారం అందుకున్న పోలీస్ వారు వెళ్లి చాకచక్యంగా అతడిని పట్టుకోవడం జరిగింది. అతడిని విచారించగ అతడి వివరాలు తెలిపినాడు. తర్వాత అతడి దగ్గర 60 గ్రాముల నిషేధిత గంజాయి ని స్వాధీన పరచుకుని ఇద్దరు పంచుల సమక్షంలో దాని ని సీజ్ చేయడం జరిగింది. నింది తుడి మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగు తుందన్నారు. ఈ సందర్భంగా ధర్మపురి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి మహేష్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు సేవిస్తూ లేదా పట్టుబడిన ఉపేక్షించేది లేదని కట్టు దిట్టంగా కేసులు చేస్తామని గంజాయిని అరికట్టడమే ప్రధాన ధ్యేయమని తెలిపారు.



ప్రజా కలం
గురువారం, ఏప్రిల్ 23, 2026

# ఐటీ ఉద్యోగుల మెడపై ఏఐ కత్తి..

## మరో 3 లక్షల మంది ఔట్?

2026 తొలి త్రైమాసికంలో టెక్ రంగం తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కారణంగా ఈ 2026 మొదటి మూడు నెలల్లోనే 73 వేల మందికి పైగా టెకీలు ఉద్యోగాలు కోల్పోయారు. మెటా, ఒరాకిల్, స్నాప్ చాట్ వంటి దిగ్గజ కంపెనీలు భారీగా లేఆఫ్స్ చేశాయి. మెటా కంపెనీ ఇటీవలే 8 వేల మందిని తొలగిస్తున్నట్లు తెలిపింది. ఏఐతో భర్తీ చేస్తూ ఖర్చులను తగ్గించుకునేందుకు కంపెనీలు ప్రయత్నాలు మొదలు పెట్టాయి. ఈ ఏడాది చివరి నాటికి 3 లక్షల మందికి ఉపాధి పోవచ్చనే అంచనాలు ఆందోళన కలిగిస్తున్నాయి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం అంటే ఒకప్పుడు యువత కలల జాబ్. కానీ ఇప్పుడు అంతా తారుమారు అయింది. ఐటీ ఉద్యోగం అంటే ఎప్పుడు ఊడిపోతుందో చెప్పలేని పరిస్థితి వచ్చింది. టెక్ రంగానికి 2026 సంవత్సరం ఒక పీడకలలా మారిపోతోంది. ఎందుకంటే గత మూడు నెలల్లోనే 95 కంపెనీలు 73,200 మందికి పైగా ఐటీ, టెక్ ఉద్యోగులను తొలగించాయి. ఇది ఇక్కడితోనే ఆగిపోయేలా కనిపించడం లేదు. ఏప్రిల్‌లో స్నాప్, ఒరాకిల్, డిస్నీ, మెటా వంటి ప్రపంచ స్థాయి టెక్ దిగ్గజాలు ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఈ ఏడాది 2026 చివరి నాటికి ఉద్యోగుల తొలగింపుల సంఖ్య 3 లక్షలకు చేరవచ్చనే అంచాలను ఆందోళన కలిగిస్తున్నాయి. ఒకప్పుడు కంపెనీలు వృద్ధి గురించి మాట్లాడితే కేవలం ఏఐ ఎఫిషియన్సీ జపం చేస్తున్నాయి. తమ ఉద్యోగులకు స్నాప్ సీఈఓ ఇవాన్ స్పీగెల్ పంపిన మెమోలో ఓ పచ్చి నిజాన్ని నివేదించారు. ఉద్యోగాల కోత కంపెనీకి ఒక అగ్ని పరీక్షగా అభివర్ణించారు. ఏఐ టూల్స్ తో తక్కువ మందితోనే ఎక్కువ పని చేయించవచ్చని, దీంతో ఏడాదికి 500 మిలియన్ డాలర్లు ఆదా అవుతాయని తెలిపారు. అంటే, మనుషుల కంటే మెషీన్ల ద్వారానే చౌకగా పనులు పూర్తి చేయవచ్చని టెక్ కంపెనీలు భావిస్తున్నాయని ఆయన మాటల్లో అర్థమవుతోంది. మరోవైపు.. టెక్ దిగ్గజం ఒరాకిల్ వ్యవహరించిన తీరు ప్రస్తుతం ఐటీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మార్చి 31న దాదాపు 30 వేల మంది ఉద్యోగులకు ఉదయం 6 గంటలకే టెర్మినేషన్ మెయిల్స్ పంపించి షాక్ ఇచ్చింది. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా ఈ భారీ కోతలు విధించడం గమనార్హం. కంపెనీ తన పెట్టుబడులను ఏఐ డేటా సెంటర్ల వైపు మళ్లించడమే ఇందుకు ప్రధాన కారణం. ఇక డిస్నీ కొత్త సీఈఓ జోష్ డి అమారో సైతం తన బాధ్యతలు చేపట్టిన ఒక్క నెలలోనే స్టూడియోలు, ఈఎస్‌పీఎన్ విభాగాల్లో ఉద్యోగుల తొలగింపులూ మొదలుపెట్టారు. నిజానికి చాలా కంపెనీలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వల్ల ఉద్యోగాలు పోతున్నాయని అంటున్నా ఇది కొంత వరకు ఖర్చుల కోత కోసం ఆడుతున్న నాటకం అని విశ్లేషకులు భావిస్తున్నారు. భవిష్యత్తులో ఉద్యోగాలు ఉండాలంటే ఏఐ టూల్స్‌పై పట్టు సాధించడం ఏకైక మార్గంగా చెబుతున్నారు. ఒకవైపు కంపెనీలు లేఆఫ్స్ ప్రకటిస్తూనే మరోవైపు వేల సంఖ్యలో ఉద్యోగ ప్రకటనలు చేస్తుండడం గమనార్హం. వీటిని ఘోస్ట్ జాబ్స్ గా చెబుతున్నారు. అంటే నిజానికి ఆ ఉద్యోగాలు భర్తీ చేయరని, కంపెనీ ఇంకా వృద్ధి చెందుతోందని ఇన్వెస్టర్లను నమ్మించేందుకు ఇలా చేస్తున్నారని ఐటీ విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారి. ఇది నిరుద్యోగులను తీవ్ర గందరగోళానికి గురిచేస్తోంది. సజీవ భాషలు నిరంతరం అభివృద్ధి చెందుతూనే ఉంటాయి. యాస, మర్యాదపూర్వక సంభాషణా స్వరాలు మెల్లగా అనుభవంతో అలవడతాయి. యంత్రం వీటిని నమోదు చేయగలదు. కానీ అది మనిషి కాదు కదా! కనుక అది మన మాటల లయలో పాల్గొనలేదు. వినడం, అర్థం చేసుకోవడం, తగిన విధంగా ప్రతిస్పందించడం నిరంతర తర్ఫీదు, ఇదే నిజమైన భాషా ప్రావీణ్యత సాధనా మార్గం. కొన్ని దశాబ్దాలుగా పట్టణీకరణ జోరందుకున్నది. ఆంగ్ల మాధ్యమ కాన్వెంట్ చదువులు విస్తృతంగా పెరిగాయి. ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలంటే ఇప్పుడు ఇంగ్లిష్ తప్పని సరైంది. నేడు ఏ భాషనైనా ఏఐ పరికరాల సాయంతో అనువదించడం చాలా సులువైంది. కష్టం లేకుండా చేస్తున్నది టెక్నాలజీ. ఇదే పెనుముప్పు కలిగించే అవకాశం ఉన్నది. భాష నేర్చుకోవలసిన అవసరం లేదనే భావన మనలో ఏర్పరుస్తున్నది. అందుకే టెక్నాలజీని నేర్పుగా వాడాలని భాషా శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. భాష నేర్వడం అంటే పదవినియోగం, శ్రద్ధగా వినడం, జవాబు చెప్పడం, చదవడం, రాయడం మాత్రమే కాదు, సాంస్కృతిక సందర్భం గుర్తెరగాలి. ఇది సామాజిక సంబంధాలను నిలిపే సాధనం. కానీ వ్యక్తిత్వ ఎదుగుదలకు సోపానం. నూతన ఆలోచనా ప్రపంచాలను చేరువచేసే మార్గం. భాష నెమ్మదిగా వంటబడుతుంది. ఇలా నేర్చుకోవడంలో భావోద్వేగం, మానవతలు మిళితమై ఉంటాయి. ఇదే నిజమైన భాషా పండిత్య సాధనకు సోపానం. దీర్ఘకాల ప్రయత్నంతోనే భాషా పటిమ పట్టుబడుతుంది. ఈ సాధనే భాష సజీవంగా నిలిచి వెలిగేలా చేస్తుంది. సైన్స్ ఫార్ములా తెలుసుకోవడం ఓ వియుక్త నైపుణ్యం. మాట్లాడటమే భాష. మాటలో, నవ్వులో, స్వరంలో అనేక భావాలుదాగి ఉంటాయి. ఆలోచన చెప్పడంలో పొరపడి, జాగ్రత్తగా దిద్దుకుంటాం. ఇవి అన్నీ చిన్న చిన్న విషయాలు అనిపిస్తాయి. ఇవి తీపి, చేదు అనుభూతులు కలిగిస్తాయి. అమెరికాలో జరుగుతున్న భారీ లేఆఫ్స్ ప్రభావం భారత్‌లోని ఆఫ్‌షోర్ సెంటర్లపైనా పడుతోంది. అమెరికాలో ఒక ఉద్యోగం పోతే భారత్‌లో 3-4 ఉద్యోగాలపై ఆ ప్రభావం ఉంటుంది. ముఖ్యంగా బెంగళూరు, హైదరాబాద్‌లోని సర్వీస్ బేస్డ్ కంపెనీలపై ఉంటుంది.

### బెస్ట్ అవైలబుల్ స్కూల్ లో ప్రవేశం కొరకు

# దరఖాస్తుల ఆహ్వానం

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ఏప్రిల్ 22:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)



2026-27 సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ స్కూల్ లో 3వ,5వ,8వ తరగతుల్లో ప్రవేశం కొరకు పెద్దపల్లి జిల్లాలోని గిరిజన విద్యార్థినీ,విద్యార్థులు మే 7లోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ నందు జిల్లాకు చెందిన గిరిజన విద్యార్థినీ,విద్యార్థులకు మొత్తము ఐదు సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. మూడవ తరగతిలో లంబాడ బాలికలకు ఒకటి,బాలురకు ఒకటి,ఎరుకుల బాలురకు ఒకటి చొప్పున కేటాయించడం జరిగిందని తెలిపారు. ఐదవ తరగతిలో గోండు బాలురకు ఒకటి,8వ తరగతిలో లంబాడ బాలికలకు ఒకటి చొప్పున కేటాయించడం జరిగిందన్నారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం అర్బన్ ప్రాంతంలో రెండు లక్షలు,రూరల్ ప్రాంతంలో ఒక లక్షా 50 వేలు ఉండాలని,ధ్రువీకరణ పత్రాలు ఆదాయం, కులం,బర్త్,స్టడీ సర్టిఫికెట్,ఆధార్ కార్డు,పాస్ పోర్ట్ 2 సైజ్ ఫోటోలను జత చేసి పూర్తి చేసిన దరఖాస్తులను మే 07 లోగా కరీంనగర్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని, వచ్చిన దరఖాస్తుల నుండి మే 14న లాటరీ పద్ధతిలో ద్వారా ఎంపిక చేయనున్నట్లు, ఇతర వివరాలకు ఫోన్ నెంబరు 9502664044, 9959914511 నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

## - ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు



పెద్దపల్లి,ఏప్రిల్ 22 (ప్రజాకలం జిల్లాప్రతినిధి)

రైతును రాజుగా చూడాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని,సాగునీటి విడుదల నుంచి ధాన్యం కొనుగోలు వరకు ప్రతి అడుగులోనూ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అన్నారు. బుధవారం ఓదెల మండలంలోని గుండ్లపల్లి, కనగర్తి,మడక,పోత్కపల్లి, శానగొండ,బాయమ్మపల్లి,ఇందుర్తి, గుంపుల,గూడెం గ్రామాల్లో సింగిల్ విండో సొసైటీ, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన స్థానిక నాయకులు,అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండు సంవత్సరాల మూడు నెలల కాలంలో పెద్దపల్లి నియోజకవర్గ రైతుల సంక్షేమం కోసం అనేక విప్లవాత్మక మార్పులు చేపట్టామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఓదెల,కాల్వ శ్రీరాంపూర్ మండలాల రైతులు సాగునీరు అందక, పంటలు ఎండిపోయి తీవ్ర ఇబ్బందులు పడ్డారని,కానీ నేడు చివరి ఆయకట్టు వరకు పుష్కలంగా సాగునీరు అందించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. ప్రస్తుతం రైతులు సాగునీరు పుష్కలంగా ఉండటంతో ఎకరానికి 40 నుంచి 60 బస్తాల దిగుబడి తీస్తున్నారని, సాగునీరు ఇక మాకు చాలు అనే స్థాయికి రైతులు చేరుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. గతంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 40 కిలోలకు 3 నుంచి 10 కిలోల వరకు కటింగ్ చేస్తూ రైతుల పొట్ట కొట్టేవారని,కానీ తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి ఏ ఒక్క రైతుకు నష్టం జరగకుండా,ఒక్క కిలో కూడా కటింగ్ లేకుండా మద్దతు ధరకే మిల్లులకు ధాన్యం పంపిస్తున్నామని తెలిపారు. ఓదెల మండలంలో సన్న వడ్లకు 2024-25లో రూ. 6.67 కోట్లు,2025-26లో రూ. 13.52 కోట్ల బోనస్ రైతుల ఖాతాల్లోకి చేరిందని వెల్లడించారు. ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ ఇవ్వడం వల్లే సీడ్ కంపెనీలు సైతం పోటీపడి క్వింటాకు రెట్టింపు ధర ఇస్తూ,హార్వెస్టర్ కటింగ్ వంటి ఖర్చులను కూడా అవే భరిస్తున్నాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు నేతృత్వంలో కేవలం తొమ్మిది రోజుల్లోనే రూ. 9 వేల కోట్ల రైతు భరోసా నిధులను ఎకరాకు రూ. 6000 చొప్పున విడుదల చేశామని,అలాగే 25 లక్షల మంది రైతులకు రూ. 20 వేల కోట్ల రుణమాఫీ చేశామని గుర్తు చేశారు.

గత ప్రభుత్వం చేసిన లక్షల కోట్ల అప్పులకు అసలు,వడ్డీలు కడుతూనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వివరించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వంపై చేస్తున్న విమర్శలన్నీ అబద్ధాలని,ఆయన మాటలను ప్రజలెవరూ నమ్మే పరిస్థితిలో లేరని మండిపడ్డారు. రైతుల విజ్ఞప్తి మేరకు ఓదెలలో కూడా మక్కల కొనుగోలు సబ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓదెల మండల అధ్యక్షులు మూల ప్రేమ సాగర్ రెడ్డి,మార్కెట్ చైర్మన్ కూర మల్లారెడ్డి,మాజీ సింగిల్ విండో చైర్మన్ సుమన్ రెడ్డి,రజినీకాంత్,వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ల్మార్కెట్ డైరెక్టర్లు,ఉపసర్పంచ్‌లు,వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు దాతల 'చేయూత'

## - ఊషన్నపల్లి పాఠశాలకు రూ.9 వేల సామగ్రి వితరణ



పెద్దపల్లి,ఏప్రిల్ 22:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు బుధవారం సుమారు 9 వేల రూపాయల విలువైన సామగ్రిని దాతలు వితరణ చేశారు. కాల్వశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు కేతిపల్లి మహేందర్ రెడ్డి 8 ప్లాస్టిక్ కుర్చీలు,విశ్రాంత పీజీహెచ్‌ఎం నార్ల వెంకయ్య 4 గోడ గడియారాలు,ఉపాధ్యాయుడు కరుణాకర్ 6 అద్దాలను పాఠశాలకు పంపించగా,వీటిని గ్రామ సర్పంచ్ రేకుల జ్యోతి రఘు చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్యకు అందజేశారు. ఇటీవల నూతనంగా నిర్మించిన పాఠశాల భవనం కోసం ప్రధానోపాధ్యాయుడి అభ్యర్థన మేరకు దాతలు వెంటనే స్పందించి ఈ సామగ్రిని సమకూర్చారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ ఈ గోడ గడియారాలు, అద్దాలు విద్యార్థులకు చక్కటి టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ గా ఉపయోగపడతాయని తెలిపారు. గడియారాల ద్వారా పిల్లలకు సమయాన్ని చూడటం నేర్పిస్తామని,అద్దాల ముందు నిలబడి మాట్లాడటం వల్ల వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని,అభినయం ప్రాక్టీస్ చేయడానికి,సైన్స్‌లోని మిర్రర్ ఇమేజ్ వంటి అంశాలను అర్థం చేసుకోవడానికి ఇవి ఎంతో దోహదపడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేకుల జ్యోతి రఘుతో పాటు నాయకులు ముస్కు మధుకర్,ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్,మంద శ్రీవాణి,ఎడ్ల స్రవంతి,గోపిశెట్టి సుప్రియ, విద్యార్థుల తల్లిదండ్రులు కొమ్ము నరేష్,ముస్కు సంపత్, కుమారస్వామి, మొత్కూరి మానస తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ షాక్.. ప్రయాణికులకు లక్

## - పురుషులకు కూడా ఆర్టీసీ బస్సు ప్రయాణం ఉచితం

పెద్దపల్లి,ఏప్రిల్ 22:(ప్రజాకాలం జిల్లా ప్రతినిధి)

రాష్ట్రవ్యాప్త ఆర్టీసీ డ్రైవర్లు,కండక్టర్ల సమ్మె పిలుపుతో పెద్దపల్లి జిల్లాలో ప్రయాణికులకు ఊహించని వెసులుబాటు లభించింది. సమ్మె కారణంగా కండక్టర్లు విధులకు హాజరుకాకపోవడంతో,ప్రయాణికులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. బుధవారం రోజున బస్సుల్లో ప్రయాణించే మహిళలతో పాటు పురుషులకు కూడా ఉచిత ప్రయాణాన్ని ప్రకటించారు. గోదావరిఖని డిపోకు చెందిన పలు బస్సులు కండక్టర్లు లేకుండానే కేవలం డ్రైవర్ల సహాయంతో నడుస్తున్నాయి. టికెట్లు ఇచ్చే సిబ్బంది లేకపోవడంతో,పై అధికారుల ఆదేశాల మేరకు డ్రైవర్లు ప్రయాణికులందరినీ ఉచితంగా గమ్యస్థానాలకు చేరవేస్తున్నారు. ఎప్పుడూ లేని విధంగా పురుషులకు కూడా ఉచిత సౌకర్యం కల్పించడంతో పెద్దపల్లి బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ పెరిగింది. ఈ వెసులుబాటు కేవలం ఈరోజు మాత్రమే ఉంటుందని,సమ్మె తీవ్రతను బట్టి రేపటి నిర్ణయం ఉంటుందని డ్రైవర్లు వెల్లడించారు. మహిళలకు ఎలాగో ఫ్రీ ఉన్న తరుణంలో,తమకు కూడా నేడు ఉచిత ప్రయాణం లభించడం పట్ల పురుష ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అయితే గోదావరిఖని డిపో చెందిన బస్సులు మాత్రమే పురుషులకు ఉచిత ప్రయాణాన్ని కల్పించడం విశేషం

# ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ..



మల్లాపూర్ ఏప్రిల్ 22 (ప్రజా కలం ప్రతినిధి) ఎండ తీవ్రత ఎక్కువ ఉండడంతో మండలంలోని సిర్పూర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్స్ ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో ఉపాధి కూలీలకు మజ్జిగ అందించడం ద్వారా ఉపసనం గా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సోమ నాగార్జున, పెంట శ్రీనివాస్, కోట సత్యం, గడ్డం శ్రీధర్, ఏలేటి అంజన్న, ఏనుగు రవి, ఇప్ప గంగారెడ్డి మాధవరెడ్డి, రాజు నాయక్, రాజేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రతి విద్యార్థి పాఠశాలలో చేరడమే లక్ష్యం



మల్లాపూర్ ఏప్రిల్ 22 ( ప్రజా కలం ప్రతినిధి)ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చేరడమే లక్ష్యం గా పని చేస్తాం అని కొత్త ధాం రాజ్ పల్లి జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ అన్నారు ఈ మేరకు గ్రామంలోనీ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాల ప్రోత్సాహం కోసం నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తో పాటు బుధవారం ఇంటింటి సర్వే నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి పాఠశాలలకు వెళ్ళని పిల్లలను గుర్తించడం వారికి విద్యా ప్రాముఖ్యతను వివరించడం తో పాటు తల్లిదండ్రులను చైతన్య పరిచే కార్యక్రమాలు చేపట్టారు. ప్రతి విద్యార్థి పాఠశాలలో చేరేలా కృషి చేయడం తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, ఉపాధ్యాయులు రాజయ్య, పరమేశ్వర్,గంగాధర్, నరేష్, హరీష్ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్ లో గ్రాడ్యుయేషన్ డే



జగిత్యాల:(ప్రతినిధి) ఏప్రిల్ 22 (ప్రజా కలం)

జగిత్యాల అర్బన్ 3 అంగన్వాడీ కేంద్రంలో పోషణ కార్యక్రమంలో భాగంగా బుధవారం పిల్లలలో ఆరోగ్యకరమైన డిజిటల్ అలవాట్లు పెంచడం బుధవారం అవగాహన కల్పించారు. పిల్లలలో అధిక స్క్రీన్ టైం తగ్గించి ఆరోగ్యకరమైన అలవాట్లు పెంపొందిచడం ఇండోర్ గేమ్స్ ఔట్డోర్ గేమ్స్ పాటలు రైమ్స్ వినిపించారు. తలితండ్రులతో కలిసి సమయం గడిపేలా వారికీ అవకాశాలు కలిపించి ప్రతి పిల్లలకు వారి వయసు ప్రకారం రోజులో ఎంత టైం ఫోన్ వాడాలనే అంశంపై అవగాహన కల్పించారు. అంగన్వాడీ స్కూల్ ప్రీస్కూల్ పిల్లల అసైన్ మెంట్ కార్డులపై వారి తలితండ్రులకు వివరించి గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. సూపర్వైజర్ స్వరూప రాణి,అంగన్వాడీ టీచర్స్ రిజవ్వానబేగం,షహీన్,తిరుమల,సహీబా,అతియభాను,సాజిదా,విజయలక్ష్మి, తల్లులు, పిల్లలు, ఆయాలు పాల్గొన్నారు.

# జూన్ లోపే గురుకులాలకు మరమ్మత్తులు పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

సుల్తానాబాద్,ఏప్రిల్ 22:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వెల్ఫేర్ వీక్ సందర్భంగా హాస్టళ్లు,గురుకులాల్లో చేపట్టిన చిన్నపాటి మరమ్మత్తు పనులను వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఫీల్డ్ సందర్శనలో భాగంగా సుల్తానాబాద్ ఎస్సీ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి అక్కడ సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ డోర్లు,కిటికీల మరమ్మత్తులకు సంబంధించిన అంచనాలను ఈరోజు సాయంత్రం వరకు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన బడ్జెట్ విడుదలకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్, డైనింగ్ హాల్‌ను పరిశీలించి,విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని మరమ్మత్తు పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేసి విద్యార్థులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని,కిచెన్ పరిసరాలను క్రమం తప్పకుండా పరిశీలించాలని,ఆహారం నిల్వ విధానాన్ని తనిఖీ చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట కళాశాల ప్రిన్సిపల్ కృష్ణమాచార్య,సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## నెరవేరుతున్న పేదల సొంతింటి కల

మల్లాపూర్ ఏప్రిల్ 22 ( ప్రజా కలం ప్రతినిధి)

మల్లాపూర్ మండలం వాల్గొండ తండాలో ఇస్లావత్ జయరాం దంపతులకు చెందిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమం ఘనంగా జరిగింది.



ఈ కార్యక్రమానికి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ఇంటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సొంత ఇంటి కల కలగానే మిగిలిపోకుండా నిజం కావాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేదల సొంతింటి కల సాకారం అవుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధరంసోత్ సురేష్, కార్యదర్శి కవిత, ఉప సర్పంచ్ శ్రీనివాస్ నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పూంద్ర శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కోటగిరి ఆనంద్, ఎండీ జమాల్, రవి, వికాస్, కిరణ్, భరత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్‌కు అభినందనల వెల్లువ



పెద్దపల్లి,ఏప్రిల్ 22:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి మున్సిపల్ నూతన చైర్మన్ నూగిళ్ల మల్లయ్యను తెలంగాణ ఎస్సీ,ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర వ్యవస్థాపకులు ఆరెల్లి మల్లేష్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ ఛాంబర్లో పాత్రికేయులు కుషనపల్లి సహకుమార్‌తో కలిసి మల్లయ్యకు మొక్కను అందజేసి వారు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆరెల్లి మల్లేష్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే నంబర్ వన్ దిశగా అభివృద్ధి చేయాలని,పట్టణ సుందరీకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని చైర్మన్‌ను కోరారు.అదేవిధంగా ప్రజా సమస్యల పరిష్కారంలో మున్సిపల్ యంత్రాంగం నిరంతరం చురుగ్గా వ్యవహరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## హింసకు పాల్పడితే ఉక్కుపాదమే

- ఆర్టీసీ విధుల్లో చేరేవారికి పోలీస్ కవచం
- ఎవరైనా అడ్డుకుంటే 100కు కాల్ చేయండి
- రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా

పెద్దపల్లి,ఏప్రిల్ 22:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) రాష్ట్రంలో కొనసాగుతున్న ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్



అంబర్ కిషోర్ ఝా స్పష్టం చేశారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ,ప్రజల రక్షణ మరియు శాంతిభద్రతల పరిరక్షణ తమ ప్రథమ ప్రాధాన్యమని పేర్కొన్నారు.సమ్మె సమయంలో ప్రజా రవాణాకు ఆటంకం కలగకుండా విధుల్లో చేరేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్న ప్రైవేట్ డ్రైవర్లు,కండక్టర్లు మరియు బస్సు యజమానులను లక్ష్యంగా చేసుకుని కొందరు వ్యక్తులు దాడులకు దిగడం, బెదిరించడం వంటి ఘటనలను పోలీసులు తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలిపారు.విధులకు హాజరయ్యే వారిని అడ్డుకున్నా లేదా వారి ఇళ్లపై దౌర్జన్యాలకు పాల్పడినా అటువంటి వారిపై చట్టపరంగా కఠిన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఉద్యోగం కోసం వచ్చే వారికి పూర్తి స్థాయిలో భద్రత కల్పిస్తామని,ప్రజలు మరియు కార్మికులు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని సీపీ భరోసా ఇచ్చారు.ఎవరైనా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటే ఏమాత్రం ఉపేక్షించబోమని,అరాచక శక్తులపై ఉక్కుపాదం మోపుతామని పునరుద్ఘాటించారు.ఎవరైనా దాడులకు లేదా బెదిరింపులకు గురైతే వెంటనే రామగుండం పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 87126 56597 కు గానీ లేదా డయల్ 100 కు గానీ సమాచారం అందించాలని ఆయన సూచించారు.

## పలు గ్రామాల లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

వెల్గటూర్, ఏప్రిల్ 22 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం వెల్గటూర్ మండలం పలు గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం. రాష్ట్ర మంత్రి ఆడ్లూరి లక్ష్మణ్ కుమారు ఆదేశానుసారం బుధవారం రోజున వెల్గటూర్ మండలం లో పలు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఐకేపీ కేంద్రాలు ప్రారంభోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి వెల్గటూర్ తాసిల్దార్ శేఖర్, ఆర్ ఐ దొంత రాజేశ్వరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇంచార్జి గా నూతనంగా బాధ్యతలు తీసుకున్న గోల్ల తిరుపతి, డైరెక్టర్లు, రత్నాకర్, గూడ రాంరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పూదరి రమేష్, అనుమాల మంజుల, మురలీ గౌడ్, రమేష్, పోలోజు శ్రీనివాస్, చంద్రమౌళి, మేరుగు మురళి, పలు గ్రామాల సర్పంచులు, గ్రామశాఖ అధ్యక్షులు, పలు గ్రామాల రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, హమాలీలు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు పాల్గొన్నారు.



## మైనారిటీ గురుకుల విద్యార్థుల ప్రతిభ అమోఘం



### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ఏప్రిల్ 22:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో మైనారిటీ గురుకుల విద్యాసంస్థల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందించారు.జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పి.నరేష్ కుమార్ నాయుడు విద్యార్థులతో కలిసి బుధవారం జిల్లా కలెక్టర్‌ను ఆయన ఛాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి ఫలితాలను వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన ఫలితాలు జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు.భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు పోటీ పరీక్షలపై దృష్టి సారించాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతి విద్యార్థిని వారి ఫలితాల గురించి అడగగా,విద్యార్థులు తమ మార్కులను వివరించారు.శ్రీ శాంతి 482/500,షీబా 480/500 మార్కులు సాధించినట్లు తెలిపారు.చంద్ర వైష్ణవి 491/500 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంక్ సాధించి,టిజీ ఏంఆర్ఈఐఎస్ లో 1వ స్థానం పొందినట్లు పేర్కొన్నారు.కె.హర్షిత 485/500 మార్కులు సాధించగా, సువర్ణ రాణి 943/1000,నస్రీన్ 891/1000 మార్కులు సాధించినట్లు తెలిపారు.లక్ష్మీ ప్రసన్న 981/1000 మార్కులతో టిజీ ఏంఆర్ఈఐఎస్ లో 2వ స్థానం పొందినట్లు,అఖిల 973/1000 మార్కులు సాధించినట్లు చెప్పారు.శివ సంజన మరియు శ్రీ హర్షిత ఇద్దరూ 455/470 మార్కులు సాధించగా,నిదా కౌనిన్ 990/1000 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 7వ ర్యాంక్ సాధించినట్లు తెలిపారు.మనోగ్న 436/440 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంక్ సాధించగా,రిమ్షా 964/1000 మార్కులు సాధించినట్లు వివరించారు.విద్యార్థులు సాధించిన ఈ ఫలితాలు రాష్ట్ర స్థాయిలో కూడా మంచి గుర్తింపు తీసుకువచ్చాయని కలెక్టర్ తెలిపారు.క్రమశిక్షణ,పట్టుదలతో చదివితే ఉన్నత స్థానాలు సాధించవచ్చని ప్రోత్సాహం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు,తదితరులు,పాల్గొన్నారు.

## ప్రాణవాయువునిచ్చే పర్యావరణంపై గొడ్డలి వేటు

- ఏడేళ్ల కష్టం బూడిదపాలు - వీర్లపల్లిలో హరితనిర్దాక్షిణ్యంగా పెకిలించివేసిన ఘటన



నందిగామ ఏప్రిల్ 22 (ప్రజా కలం): ప్రతినిధి

ఒకవైపు పెరుగుతున్న ఎండలు, మరో వైపు కాలుష్యంతో ప్రజలు వణికిపోతుంటే ఇంకో వైపు పచ్చని ప్రకృతిని చూసి ఓర్వలేక కొందరు అమానుషానికి ఒడిగట్టారు. ఏడేళ్ల పాటు అల్లారుముద్దుగా పెంచిన 'హరితహారం' చెట్లను జెసిబిలతో నిర్దాక్షిణ్యంగా పెకిలించి వేశారు.

**ఘటన వివరాలు**

నందిగామ మండల పరిధిలోని వీర్లపల్లి గ్రామంలో సుమారు ఏడు సంవత్సరాల క్రితం పర్యావరణ పరిరక్షణ కోసం వేలాది మొక్కలను నాటారు. అవి ఇప్పుడు పెరిగి పెద్దవై గ్రామా వాసులకి వృద్ధులకి చల్లని నీడను, స్వచ్ఛమైన గాలిని అందిస్తున్నాయి. అయితే, తాజాగా కొందరు వ్యక్తులు దాదాపు అర ఎకరంలో ఏపుగా పెరిగిన ఈ చెట్లను జెసిబిలతో ధ్వంసం చేయడం స్థానికంగా కలకలం రేపుతోంది.ఈ దుర్ఘటనలు చూసిన గ్రామస్తుల ఆందోళన వ్యక్తపారు. మమ్మల్ని ఎవరు కాపాడాలి ఎంతో కష్టపడి పెంచిన చెట్లను ఇలా కళ్లముందే నాశనం చేస్తుంటే. ప్రాణావాయువునిచ్చే పచ్చని చెట్లని అమానుషంగా నరకడం చూసిన గ్రామస్తులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఏడేళ్ల శ్రమ ఒకే రోజులో నేలమట్టం కావడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రజాలు నాటిన మొక్కలను నాశనం చేసే హక్కు ఎవరికీ లేదని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఈ ఘాతుకంపై స్థానిక సర్పంచ్ చిదం పాండు ఇట్టి విషయంపై తీవ్రంగా స్పందించారు. ధ్వంసమైన చెట్లను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ ఘటనకి పాల్పడిన వారు ఎంతటి వారైనా సరే, వదిలిపెట్టే ప్రసక్తి లేదని.. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకునేలా పోరాడుతామని ఆయన హెచ్చరించారు.

## వన మహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటేందుకు శాఖల వారీగా లక్ష్యాలు నిర్దేశించుకోవాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్, ఏప్రిల్ 22( ప్రజా కలం జిల్లా ప్రతినిధి): మన మహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటేందుకు గాను ఇప్పటి నుంచే సంబంధిత శాఖల అధికారులందరూ తగు లక్ష్యాలను నిర్దేశించుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రాబోవు రోజుల్లో వనమహోత్సవం కార్యక్రమం కింద మొక్కలు నాటేందుకు ముందస్తు ప్రణాళికలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా అటవీ, పంచాయతీ, గ్రామీణ అభివృద్ధి, ఎక్సైజ్, మున్సిపల్, తదితర శాఖల ఆధ్వర్యంలో రాబోవు రోజుల్లో నాటే మొక్కలకు సంబంధించి ప్రణాళికలు ఇప్పటినుంచి సిద్ధం చేసుకోవాలన్నారు. గతంలో ఆయా శాఖల ఆధ్వర్యంలో నాటిన మొక్కల వివరాలు



అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి శాఖ ఆధ్వర్యంలో వీలైనన్ని ఎక్కువ మొక్కలు నాటాలన్నారు. మొక్కల పెంపకానికి సంబంధించి తగిన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిపిఓ శ్రీనివాస్, ఎక్సైజ్ అధికారి ఎం.ఎ. రజాక్, డిఈఓ భోజన్న, జెడ్పి సీఈవో భాగ్యలక్ష్మి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కాలనీలో పోషణ పక్వాడ్ కార్యక్రమం

- అక్షరాభ్యాసాన్ని ప్రారంభించిన సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు..



తల్లాడ ఏప్రిల్ 22 ( ప్రజా కలం న్యూస్ ):

పోషక విలువలతో కూడిన ఆహారాన్ని చిన్నారులకు, గర్భిణీలు, బాలింతలకు అందిస్తూ చిన్నారుల భవిష్యత్తుకు అంగన్వాడి కేంద్రాలు పునాదులుగా నిలుస్తున్నాయని తల్లాడ మేజర్ పంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు అన్నారు. బుధవారం తల్లాడ మేజర్ పంచాయతీ పరిధిలోని ఎన్టీఆర్ కాలనీ అంగన్వాడి సెంటర్ లో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం సర్పంచ్ చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పుట్టే పిల్లలకు జన్యుపరమై న సమస్యలు రాకుండా, భవిష్యత్తులో పిల్లలు అనారోగ్యానికి గురికాకుండా మానసికంగా దృఢంగా ఉండేందుకు గర్భిణీ స్త్రీలకు అంగన్వాడి సెంటర్ల ద్వారా బలమైన పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. జీరో నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడీ సెంటర్లలో చేర్పించాలని తద్వారా తల్లిపాలుతో పాటు అంగన్వాడి సెంటర్ లో అందించే పోషక విలువలు ఉన్న ఆహారాన్ని పిల్లలకు అందించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్క తల్లిని అంగన్వాడి సెంటర్లో ఏ ఏ ఆహారం అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. చిన్నారులను ప్రేమగా పలకరిస్తూ ముచ్చటించారు. సమస్యలు ఏమైనా ఉన్నాయని సర్పంచ్ అడిగారు. అందుకు తల్లులు అంగన్వాడి బిల్డింగ్ లేక ఇబ్బందులు పడుతున్నామని బిల్డింగ్ మంజూరయ్యే విధంగా కృషి చేయాలని కోరారు. అంగన్వాడి బిల్డింగ్ కు అనువైన స్థలాన్ని ఎన్టీఆర్ కాలనీలోని పరిశీలిస్తున్నామని సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని కొద్ది రోజుల్లోనే స్థల సమస్యను పరిష్కారం చేసుకొని బిల్డింగ్ నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.15 రోజులు జరగనున్న పోషణ పక్వాడ కార్యక్రమం గురించి ఏ సీ డీ పీ ఓ నవ్య శ్రీ, సూపర్వైజర్ రోజా అరుణకుమారి గర్భిణులకు, బాలింతలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, అంగన్వాడీ టీచర్ శైలజ, బాలింతలు గర్భిణీ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు సందర్శన..

మల్లాపూర్, ఏప్రిల్ 22 ( ప్రజా కలం ప్రతినిధి) మల్లాపూర్ మండల కేంద్రంలో ఉన్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రం



ను కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు దామెర. రాజ శేఖర్ రెడ్డి బుధవారం రోజున సందర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షపాతిగా ఉండి త్వరితగతిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని,దళారుల చేతుల్లో నష్టపోకుండా కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు మేలు జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలను రైతులు ఉపయోగించుకోవాలని, వెనువెంటనే తూకం వేయాలని అధికారులను కోరారు. కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన వారిలో పోగుల నారాయణ,కొత్తూరు.నారాయణ రెడ్డి,తోట. లక్ష్మ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చింతలపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



ధర్మారం, ఏప్రిల్ 22 : ( ప్రజా కలం ప్రతినిధి )

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం చింతలపల్లి గ్రామం లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ ఆదేశాల మేరకు చింతలపల్లి గ్రామం లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం బుధవారం రోజున వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్ల నాయక్, వైస్ చైర్మన్ అరిగే లింగయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి కలిసి ప్రారంభించ డం జరిగింది. ఈ కార్యక్రమం లో డిసిసి కార్యదర్శి కొత్త నర్సింహులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు ఆవుల శ్రీనివాస్, అలువాల రాజేశం, జనగామ తిరుపతి, కాంపెల్లి రాజేశం, సర్పంచ్ లు సూర రజిత–వెంకటేశం, ఆవుల మల్లయ్య, వేల్పుల రేవతి–నాగరాజు, గొల్ల కృష్ణ, సున్నం రాజయ్య, ఉపసర్పంచ్ మోహన్ నాయక్, ఒరేం చిరంజీవి, మండల ప్రధాన కార్యదర్శి నారా లక్ష్మన్, వార్డు సభ్యులు, పిఏసిఎస్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, హమాలీలు, మహిళలు, గ్రామ ప్రజలు, వరి ధాన్యం కొనుగోలు నిర్వాహకులు పాల్గొన్నారు.

## రాజీవ్ రహదారిపై 'స్వచ్ఛ' నిఘా

- రాజీవ్ రహదారి వెంట పారిశుద్ధ్యం పక్కాగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి,ఏప్రిల్ 22:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

రాజీవ్ రహదారి వెంట ఉన్న గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి,రోడ్డు పక్కన ఎక్కడా చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో లోకల్ బాడీస అదనపు కలెక్టర్ అరుణశ్రీ తో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రాజీవ్ రహదారి గర్రెపల్లి నుండి రామగుండం వరకు రోడ్డు పక్కన ఎక్కడా చెత్త వేయకుండా నిరంతరం శుభ్రత నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.హైవే వెంట ఉన్న గ్రామాలు రోడ్డు పక్కల శుభ్రతను క్రమం తప్పకుండా నిర్వహించాలని,గ్రామాల్లో ప్రతిరోజూ పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.గ్రామస్తులు ఎట్టి పరిస్థితుల్లోనూ రోడ్డు పక్కన చెత్త వేయకుండా అవగాహన కల్పించాలని అన్నారు.ఈ సమావేశంలో జడ్పి సీఈఓ నరేందర్,సంబంధిత అధికారులు,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో వాహనం..కరీంనగర్ జైలుకు పయనం

### - ట్రాఫిక్ సీఐ బి.రాజేశ్వరరావు



గోదావరిఖని,ఏప్రిల్ 22:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి వాహనం నడిపి పట్టుబడిన ఒక వ్యక్తికి న్యాయస్థానం మూడు రోజుల జైలు శిక్ష విధించింది.రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో చేపట్టిన తనిఖీలలో ముగ్గురు వ్యక్తులు మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడగా,వారిని బుధవారం గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ వెంకటేష్ దుర్వ ఎదుట హాజరుపరిచారు.నిందితుల్లో ఒకరు రెండోసారి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడటంతో న్యాయమూర్తి అతనికి మూడు రోజుల జైలు శిక్ష విధించగా, పోలీసులు అతడిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించారు.మిగిలిన ఇద్దరు వ్యక్తులకు చెరో రూ.4వేల చొప్పున జరిమానా విధించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ బి.రాజేశ్వరరావు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని,నిబంధనలు అతిక్రమించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.వాహనదారులు తప్పనిసరిగా వాహన పత్రాలను కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు.అతివేగంగా వాహనాలు నడపడం,రాంగ్ రూట్‌లో వెళ్లడం వంటి చర్యలు మానుకోవాలని,ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ ప్రమాదాల నివారణకు సహకరించాలని ఆయన కోరారు.

## ఈధులపల్లిలో ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠపన

### - బిజెపి నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డికి ఆహ్వాన పత్రికను అందచేసిన సర్పంచ్ సులోచన గణేష్ గౌడ్




నందిగామ ఏప్రిల్ 22 (ప్రజా కలం):ప్రతినిధి

నందిగామ మండల పరిధిలోని ఈధులపల్లి గ్రామంలో ఈ నెల 25,26, వ తేదీలలో జరగబోయే ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠపనా కార్యక్రమం నిర్వహిస్తున్న సందర్భంగా ఈధులపల్లి గ్రామ సర్పంచ్ బంటారం సులోచన గణేష్ గౌడ్ మరియు గ్రామ పెద్దలు కలిసి బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డికి షాద్నగర్ లోని వారి కార్యాలయంలో సహృదయంగా ఆహ్వాన పత్రికను అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి ఇస్నాతి శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు మిద్దె గణేష్, చెవుల బాస్కర్, శ్రీధర్ గౌడ్, మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## తానూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా జాదవ్ రవికిరణ్ నియామకం

తానూర్, ఏప్రిల్ 22 (ప్రజా కలం): తానూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ



జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా జాదవ్ రవికిరణ్ నియమితులయ్యారు, మామడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత 18 ఏళ్లుగా మ్యాథ్స్ లెక్చరర్‌గా విశేష సేవలందించిన ఆయన, తాజాగా ప్రిన్సిపాల్‌గా పదోన్నతి పొందారు,బుధవారం నిర్వహించిన కౌన్సెలింగ్‌లో ఆయన తానూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఎంపిక చేసుకున్నారు, సుదీర్ఘ అనుభవం కలిగిన ఆయన, ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టడంపై విద్యాశాఖ వర్గాలు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు, ఆయన పదవీ బాధ్యతలను విజయవంతంగా నిర్వహించాలని, కళాశాలను ఉన్నత స్థితికి తీసుకెళ్లాలని పలువురు అధ్యాపకులు, ప్రజాప్రతినిధులు ఆయనకు అభినందనలు తెలిపారు.

## అక్రిడిటేయేషన్ కార్డుల ప్రక్రియ పారదర్శకతతో పూర్తి చేయాలి:

### - జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



హనుమకొండ ఏప్రిల్ 22 ప్రజా కలం ప్రతినిధి హనుమకొండ జిల్లాలో మీడియా అక్రిడిటేయేషన్ కార్డుల జారీ ప్రక్రియను పారదర్శకంగా,నిష్పక్షపాతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్,జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్‌పర్సన్ చాహత్ బాజ్ పాయి అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో కలెక్టర్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ,దరఖాస్తుల సంఖ్య, పరిశీలన విధానం గురించి డీపీఆర్‌ఓను అడిగి తెలుసుకున్నారు.ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి,అర్హత కలిగిన నిజమైన జర్నలిస్టులకే అక్రిడియేషన్ కార్డులు జారీ చేయాలని సూచించారు. వృత్తి ప్రమాణాలు,అనుభవం,సంస్థ గుర్తింపు వంటి అంశాలను ప్రామాణికంగా పరిగణించాలన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని,బాధ్యతాయుతంగా నిజమైన సమాచారాన్ని ప్రజలకు అందించాలన్నారు.అక్రిడియేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి,ప్రతి దశలో పారదర్శకత పాటించాలని తెలిపారు. ఈ సమావేశంలో డీపీఆర్‌ఓ ఆయూబ్ అలీ,డిప్యూటీ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ అరుణ,డీఎంఎస్సి సభ్యులు గడ్డం కేశవమూర్తి,బీఆర్ లెనిన్,వల్లాల జగన్, సంతోష్,నయిమ్,బుచ్చిరెడ్డి,మధు, సుధాకర్,గోకారపు శ్యామ్,బొల్లా ఆమర్ పాల్గొన్నారు.

## వేటగాళ్ల కరెంటు ఉచ్చుకు వణ్యప్రాణి బలి

తిరుపతి : జిల్లా, పీలేరు నియోజకవర్గంలోని యర్రావారిపాలెం మండలం, కోటకాడపల్లి కి సమీపంలోని వ్యవసాయ పొలాల్లో రైతులు, వేటగాళ్లు కలసి కరెంటు తీసి వణ్య ప్రాణులను చంపేస్తున్నారు. నెల రోజుల క్రితం రెండు మదపుటేనుగులను కరెంటు తీసి చంపేసిన ఘటన మండలంలో మరువకనే..మరో ఘటన వెలుగులోకి రావడం తీవ్ర కలకలం రేపుతోంది. కరెంటుతో వణ్య ప్రాణులను చంపేస్తున్నా అటవీ, విద్యుత్ శాఖ, ఇతర శాఖల అధికారుల్లో ఏ మాత్రం చలనం లేక పోవడం విశేషం. ఉన్నతాధికారుల పట్టింపులేనితనంతోనే వణ్య ప్రాణులు బలైపోతున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. మదనపల్లిలో చిరుత పులి, అడవి పందులు, తంబళ్లపల్లి నియోజకవర్గం లో జింకలు, శేషచల అడవుల్లో దుప్పులు, వాల్మీకి పురంలో అడవి పందులను వేటాడి చంపేసిన ఘటనలు ఉన్నాయి. అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాలలో వణ్య ప్రాణాలను కరెంటు తీసి యదేచ్ఛగా చంపి మాంసం విక్రయాలు చేస్తున్న అధికారులు పట్టించుకోకపోవడంతో పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు...

## జైలు సూపరింటెండెంట్ పై వేటు

బాపట్ల : రేపల్లె జైలు సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు సస్పెన్షన్ వేటు పడింది. రిమాండ్ ఖైదీ అజిత్ కుమార్ పరారీ ఘటనలో ఉన్నతాధికారులు శాఖాపరమైన చర్యలు చేపట్టారు..రిమాండ్ ఖైదీ పై గుంటూరు జిల్లా తెనాలి వన్టౌన్ పీఎస్లో కేసు నమోదు అయింది.దాంతో నిందితుడు రేపల్లె సబ్జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. నిందితుడిని అనారోగ్యం పేరుతో జీజీహెచ్కు తరలించేందుకు జైలు సూపరింటెండెంట్ సహకారం అందించినట్లు విచారణలో వెల్లడి అయినట్లు సమాచారం.

## కూటమి నేతల కుమ్ములాటలు

కోనసీమ:కోనసీమ జిల్లాలో టీడీపీ–జనసేన మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. పి.గన్నవరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద జనసేన, టీడీపీ వాగ్వాదం చోటు చేసుకుంది. ఫ్లెక్సీలోపవన్ కళ్యాణ్ ఫొటో లేదనిజనసేన నేతలు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ సమక్షంలోనే టీడీపీ– జనసేన నేతల బాహాబాహీ నడిచింది. డ్వాక్రా యానిమేటర్స్ కు సెల్ ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో వివాదం జరిగింది. పవన్ కళ్యాణ్ లేని ఫ్లెక్సీ తీసేయాలంటూ జనసేన నేతలు డిమాండ్ చేసారు.

## రూ.4.61 కోట్ల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

### డంపింగ్ యార్డ్ రద్దు వరకు పోరాటం కొనసాగుతుంది

### పథకాల పేర్లు మార్చినా పర్లేదు.. పేదల పథకాలు నిలిపివేయొద్దు : ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



హుజురాబాద్ : హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంటర్లో నిర్వహించిన కార్యక్రమంలో 461 మంది లబ్ధిదారులకు రూ.4,61,53,473 విలువైన కళ్యాణ లక్ష్మి– షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో గణనీయమైన మార్పులు తీసుకువచ్చాయని అన్నారు. పథకాల పేర్లు మార్చినా పర్లేదు కానీ పేదలకు మేలు చేసే పథకాలను నిలిపివేయడం సరికాదని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఆడబిడ్డల భవిష్యత్తు కోసం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్తో పాటు తులం బంగారం ఇవ్వాలి అని ప్రభుత్వం కోరారు.గతంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లు, ప్రసవం అనంతరం కేసీఆర్ కిట్లు అందించి పేద కుటుంబాలకు పెద్ద ఎత్తున సహాయం చేసినట్లు గుర్తు చేశారు. అలాంటి సంక్షేమ కార్యక్రమాలను కొనసాగించాలని కోరారు. అదే విధంగా హుజురాబాద్లో ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్ ఏర్పాటుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, ఈ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, జీవన విధానం తీవ్రంగా దెబ్బతింటుందని అన్నారు. డంపింగ్ యార్డ్ రద్దు అయ్యే వరకు ప్రజలతో కలిసి ఐక్యంగా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, లబ్ధిదారులు మరియు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్థిక ఆయుధంగా ఇరాన్

న్యూఢిల్లీ : ఇరాన్–అమెరికా మధ్య ఉద్రిక్తతలు హోర్ముజ్ జలసంధిని కేంద్రంగా మరింత తీవ్రస్థితి చేరాయి. చర్చలు విఫలమై, ఇరాన్ జలసంధిపై కఠిన నియంత్రణలు ప్రకటించింది. ప్రపంచ చమురు సరఫరా దీనిపై ఆధారపడుతున్న నేపథ్యంలో ఆర్థిక ఆందోళనలు పెరుగుతున్నాయి. ఇస్లామాబాద్‌లో 21 గంటల సుదీర్ఘ చర్చలు ఫలితం లేకుండా ముగిశాయి. అమెరికా అణు కార్యక్రమంపై 20 సంవత్సరాల ఫ్రీజ్, జలసంధి దిగ్బంధనాలు డిమాండ్ చేసింది. ఇరాన్ ఇజ్రాయెల్, అమెరికా 'అర్థరహిత' షరతులను తిరస్కరించి, యుద్ధానికి సిద్ధంగా ఉన్నామని సవాల్ చేసింది. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ 'ఇరాన్‌కు బ్యాడ్ న్యూస్' అని హెచ్చరించారు. ఈ క్రమంలో ఇరాన్ శత్రుదేశాలకు షాక్ ఇచ్చేలా కొత్త చట్టం రూపొందిస్తోంది.ఇరాన్ సంయుక్త సైనిక ఆదేశాలు జలసంధిని తమ పూర్తి నియంత్రణలో ఉంచుతూ, అమెరికా దిగ్బంధనాలు ఉన్నంతకాలం రవాణాను అడ్డుకుంటామని ప్రకటించాయి. గత 50 రోజుల్లో ఆంక్షలు విధించి, ఇటీవల తెరిచినా మళ్లీ మూసివేశారు. ప్రపంచ చమురు, గ్యాస్ రవాణాకు ఇది కీలయం. తాజా నిర్ణయంతో చమురు రవాణాకు బ్రేక్ పడింది.పార్లమెంటరీ సివిల్ ఇంజనీరింగ్ కమిటీ చైర్మన్ మహమ్మద్ రెజాయ్ కూచీ ప్రకటించిన ముసాయిదా తుది దశలో ఉంది. ఇజ్రాయెల్ సంబంధ నౌకలపై పూర్తి నిషేధం ఉంటుంది. హార్ముజ్ దాటాలంటే జాతీయ భద్రతా మండలి అనుమతి తీసుకోవాలి. యుద్ధం కారణంగా జరిగిన నష్టానికి పరిహారం చెల్లించకపోతే ప్రయాణానికి అనుమతి ఇవ్వరు. రవాణా రుసుము ఇరాన్ కరెన్సీలో మాత్రమే చెల్లించాలి. భద్రత 'ఉచితం కాదు' అని ఉపాధ్యక్షుడు మహ్మద్ రెజా ఆరిఫ్ హెచ్చరించారు.

ఇరాన్ నిర్ణయంతో చమురు ధరలు 100–120 డాలర్ల వరకు రికార్డు స్థాయిలు చేరాయి.

హర్మూజ్ మూసివేతతో 20 శాతానికిపైగా పెరిగే అవకాశం ఉంది. గల్ఫ్ దేశాల నుంచి 40 శాతంపైగా చమురు దిగుమతి చేసుకునే భారత్ ఇప్పుడు ఆఫ్రికా, రష్యా నుంచి ఎక్కువగా దిగుమతి చేసుకుటటోంది. మరోవైపు పెట్రోల్–డీజిల్ ధరలు 15–90 శాతం పెరిగాయి. చైనా, యూరప్‌లో కూడా ఇంధన కొరత పెరుగుతోంది. మధ్యప్రాచ్య చమురుపై ఆధారపడి ఉన్న భారత్‌లో పెట్రో ఉత్పత్తుల ధరలు ఆకాశతాకుతాయి.ఇరాన్ ప్రతీకార వ్యూహం ఆర్థిక ఆయుధంగా మారింది. చర్చలు ఆలస్యమైతే ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ముప్పు. భారత్ వంటి దేశాలు వైవిధ్యమైన మూలాలపై దృష్టి పెట్టాలి.

## 100 కోట్ల తేడా..

### - ఎన్నికల వేళ టీవీకే విజయ్ కి షాక్

చెన్నై : క్షేత్రస్థాయిలో పార్టీ నిర్మాణం లేదు. బలమైన సోషల్ మీడియా విభాగం లేదు. మీడియా మేనేజ్మెంట్ తెలియడం లేదు. ఏం మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదు. చివరికి పార్టీలోని నాయకులే అధినాయకుడి మీద విమర్శలు చేస్తున్నారు. ఫలితంగా ప్రజల్లో నమ్మకం పోతోంది. అధికారం కాదు కదా.. కనీసం గౌరవప్రదమైన సీట్లు గెలుచుకుంటే చాలు అనే స్థాయికి పార్టీ పరిస్థితి జరిగింది.తమిళనాడులో త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ నేపథ్యంలో అక్కడ అధికారం కోసం డీఎంకే, అన్నా డీఎంకే తీవ్రంగా పోటీ పడుతున్నాయి. మధ్యలో టీవీకే పార్టీ కూడా వచ్చి చేరింది. దీనివల్ల తమిళనాడు రాజకీయాల్లో ఏం జరుగుతుందనేది అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. విజయ్ పార్టీ పెట్టిన తొలి రోజుల్లో పరిస్థితి బాగానే ఉండేది. కానీ ఎప్పుడైతే ఆయన భార్య, విజయ్ మీద విమర్శ చేయడం మొదలుపెట్టిందో అప్పుడే వ్యవహారం తేడాగా మారింది. అంతకుముందు ఓ సభలో కార్యకర్తలు చనిపోయారు. ఆ తర్వాత ఆయన నటించిన జన నాయకుడు అనే సినిమా విడుదలకు నోచుకోవడం లేదు. ఏకంగా సుప్రీంకోర్టు దాకా వెళ్ళినప్పటికీ అనుకూలంగా తీర్పు రావడం లేదు. ఇన్ని అవరోధాల మధ్య విజయ్ వ్యవహరిస్తున్న తీరు విచిత్రంగా ఉంది.ఎన్నికలు జరగబోతున్న నేపథ్యంలో టీవీ కే విజయ్ కి మద్రాస్ హైకోర్టు నోటీసులు ఇచ్చింది. ఆయన ప్రకటించిన అఫిడవిట్ లో అవకతవకలు ఉన్నాయని ఆయనకు వ్యతిరేకంగా పిటిషన్ దాకలైంది. దీనిపై వివరణ ఇవ్వాలని హైకోర్టు నోటులు జారీ చేసింది. ఇదే క్రమంలో ఎలక్షన్ కమిషన్, ఆదాయపు



పన్ను శాఖలకు కూడా నోటీసులు జారీ చేసింది. విజయ్ ఎన్నికల వివరాలు పరస్పరమైన విరుద్ధ విషయాలు ఉన్నాయి. తిరుచి తూర్పు నియోజకవర్గం లో పోటీ చేస్తున్న క్రమంలో విజయ్ తన చరాస్తులను 224 కోట్లుగా చూపించాడు. పెరంబుర్ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న విజయ్ తన చరాస్తులను 105 కోట్లుగా చూపించాడు. ఆస్తుల వెల్లాడిలో 100 కోట్లు తేడా ఉండడాన్ని విగ్నేష్ అనే వ్యక్తి ప్రధానంగా ప్రస్తావించాడు. అతడు ఏకంగా హైకోర్టు దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లాడు.ఎన్నికల అఫిడవిట్ లను మొత్తం కోర్టు దృష్టికి విగ్నేష్ తీసుకెళ్లాడు. దీంతో అతడు సమర్పించిన వివరాలను మద్రాస్ హైకోర్టు క్షుణ్ణంగా పరిశీలించింది. అఫిడవిట్ లో ఇన్ని విరుద్ధ అంశాలు ఎలా ఉంటాయని విజయ్ ని ప్రశ్నించింది. మరి దీనిపై విజయ్ ఎలాంటి సమాధానం చెప్తారో చూడాల్సి ఉంది.

## కాంగ్రెస్ కంచుకోటలకు బీటలు

చెన్నై : దాదాపు 50 ఏళ్ల తర్వాత లోక్‌సభ సీట్లు పెంచేందుకు కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఓ ప్రయత్నం చేసింది. ప్రస్తుతం ఉన్న 543 సీట్లు 1977లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసినవే. తాజాగా 130వ రాజ్యాంగ సవరణ ద్వారా లోక్‌సభ స్థానాలు 816కు పెంచడంతోపాటు మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. ఈమేరకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి రాజ్యాంగ సవరణ బిల్లు పెట్టింది. అయితే ఈ బిల్లే కాంగ్రెస్‌ను భయపెట్టింది. ఈ బిల్లు ఆమోదం పొందితే కాంగ్రెస్ భవిష్యత్ ప్రశ్నార్థకమవుతుంది. ఉనికే లేకుండా పోతుంది. అందుకే కాంగ్రెస్ విపక్షాలను ఏకం చేసి బిల్లును వ్యతిరేకించడంలో విజయవంతమైంది.కాంగ్రెస్ 50 ఏళ్ల పాలనలో తమ అనుకూలంగా సీట్లను ఒకటిగా, వ్యతిరేక సీట్లలో ఓటర్లను విభజించి అనుకూల నియోజకవర్గాల్లో కలపడం వంటివి చేసింది. తెలంగాణలో 2008?09 పునర్విభజనలో హైదరాబాద్ హిందూ ఓటర్లను ముస్లిం బలమైన పాత్‌బస్తీ ప్రాంతాలతో కలిపి బీఆర్ఎస్, బీజేపీ ఓట్లు చీలేలా చేశారు. 90 కి.మీ. దూరంలోని తాండూర్‌ను హైదరాబాద్ లోక్‌సభ సీటుకు చేర్చి ముస్లిం ఓట్లు బలోపేతం చేశారు. పశ్చిమ బెంగాల్, కేరళలో ముస్లిం, క్రిస్టియన్ ప్రాంతాల సీట్లు పెంచి, హిందూ బలమైన దక్షిణ కేరళలో సీట్లు తగ్గించారు. శ్రీరంగంలో బ్రాహ్మణులు గెలవకుండా విభజనలు చేశారని విమర్శలు వచ్చాయి.కేంద్రం మూడు బిల్లులు ప్రవేశపెట్టింది. డీలిమిటేషన్ బిల్లు–2026, మహిళా రిజర్వేషన్, కేంద్రపాలిత ప్రాంతాల సీట్ల పెంపు. లోక్‌సభ సీట్లు 50 శాతం పెంచి 816?850కి, రాష్ట్రాలకు 815, యూటీలకు 35 సీట్లు కేటాయించాలని ప్రతిపాదన. జూన్‌లో డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు, 84వ సవరణను సవరించి 2011 డేటాతో ముందుకు సాగాలని భావించింది. ఉత్తరప్రదేశ్‌కు 120 సీట్లు, తెలంగాణకు 25, ఏపీకు 38 సీట్లు పెరిగే అవకాశం. షెడ్యూల్డ్ కులాలు, తెగలకు సీట్లు పెరుగుతాయని కేంద్రం చెబుతోంది.తెలంగాణ, తమిళనాడు సీఎంలు దక్షిణ రాష్ట్రాల సమతౌల్యం దెబ్బతింటుందని వ్యతిరేకత వ్యక్తం చేశారు.

ఎంపీ సీట్ల మార్పు ఎమ్మెల్యే సీట్లను కూడా ప్రభావితం చేస్తుంది. ఉత్తర రాష్ట్రాల జనాభా ఆధారంగా సీట్లు పెరిగి దక్షిణానికి నష్టం అవుతుందని ఆందోళన వ్యక్తం చేసింది.ఇండియా కూటమి, మల్లికార్జున్ ఖర్గే దీన్ని రాజ్యాంగ విరుద్ధ కుట్రగా, బీజేపీ హైజాక్ ప్రయత్నంగా విమర్శిస్తోంది. కేసీ వేణుగోపాల్ బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## కూసుమంచి మండలం అభయాంజనేయ స్వామి ధ్వజస్తంభ మహోత్సవంలో కందాళ ఉపేందర్ పాల్గొంటూ మహా అన్నదానం

పాలేరు ఏప్రిల్ 22 (ప్రజా కలం న్యూస్)

కూసుమంచి మండలం పరిధిలోని లింగారాంతండ గ్రామం, శ్రీ అభయాంజనేయ స్వామి ధ్వజస్తంభ మహోత్సవం ఘనంగా జరుగుతున్న సందర్భంలో కందాళ ఉపేందర్ రెడ్డి పాల్గొని, తమ సొంత ఖర్చులతో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని భక్తులందరికీ ఆహారం అందించేందుకు ఆయన చేసిన ఈ సేవా కార్యక్రమం గ్రామ ప్రజల్లో ప్రశంసలు అందుకుంది. మంగళవారం మధ్యాహ్నం 12:00 గంటలకు లింగారాంతండ



గ్రామంలో జరిగిన ఈ ధ్వజస్తంభ మహోత్సవంలో కందాళ ఉపేందర్ రెడ్డి పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. "భక్తి మార్గంలో నడుస్తూ.. సేవా దృక్పథంతో అందరికీ ఆకలి తీర్చడం ఒక గొప్ప సంకల్పం" అని ఆయన అన్నారు. స్థానిక భక్తులు, గ్రామస్తులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. కందాళ ఉపేందర్ రెడ్డి తమ సొంత ఖర్చులతో నిర్వహిస్తున్న ఈ మహా అన్నదానం గ్రామంలోని అందరికీ అందుబాటులో ఉంది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మీడియా ప్రతినిధులు అందరూ హాజరు కావాలని ఆయన ఆహ్వానించారు. ఈ సేవా కార్యక్రమం ద్వారా స్థానిక సామాజిక సేవలకు ఒక మంచి ఉదాహరణగా మారింది.

## తాడిచెర్లలో చలివేంద్రం ఏర్పాటు చేసిన సర్పంచ్ బండి స్వామి

మల్హర్, ఏప్రిల్ 22 ప్రజాకలం ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి జిల్లా తాడిచెర్ల గ్రామంలో ప్రజలు మరియు ప్రయాణికుల సౌకర్యార్థం స్థానిక సర్పంచ్ బండి స్వామి ఆధ్వర్యంలో బుధవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. పెరుగుతున్న



ఎండల దృష్ట్యా, వేసవి కాలంలో బాటసారులు, వాహనదారులు మరియు స్థానిక ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ బండి స్వామి మాట్లాడుతూ.. ఎండలు తీవ్రమవుతున్న తరుణంలో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అందుబాటులో ఉన్న చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొబ్బిలి రాజు, వార్డు సభ్యులు పైడాకుల దేవేంద్ర, ఇందారపు శ్యామల, ఇందారపు సారయ్య, కామ బాపు, పర్వీన బేగం, తిర్రి అశోక్, వొన్న తిరుపతి రావు, కొత్తగొల్ల వనమ్మ , మేనం సంగీత రాకేష్, నిరంజన్ రావు, మహేందర్, ఇందారపు చంద్రయ్య, నారమల్ల రాజేశ్వరి, నాయకులు కేసారపు చంద్రయ్య, గంగయ్య, సది, సడవలి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దతూండ్ల లో శ్రీ మల్లికార్జున కూలింగ్ వాటర్ ప్లాంట్ ప్రారంభం




మల్హర్, ఏప్రిల్ 22 ప్రజాకలం ప్రతినిధి మండలంలోని పెద్దతూండ్ల గ్రామంలో బుధవారం శ్రీ మల్లికార్జున కూలింగ్ వాటర్ ప్లాంట్‌ను ఘనంగా ప్రారంభించారు. పురోహితులు అనసూరి రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలతో ఈ ప్లాంట్ అందుబాటులోకి వచ్చింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామస్తులకు స్వచ్ఛమైన, చల్లని తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షులు నార రమేష్, మలహార్ యూత్ ఉపాధ్యక్షులు బండ రాజ్‌కుమార్, సీనియర్ నాయకులు మందపల్లి శ్రీధర్, కోట సురేష్, పైడకుల చంద్రు, తిప్పర్తి ప్రసాద్, ఊరుగొండ శేఖర్, పూసల రవి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఎంపీపీ ఎస్ ఎస్ సి కాలనీపాఠశాలలో

## డిజిటల్ తరగతి గది ప్రారంభం

మల్హర్,ఏప్రిల్ 22 ప్రజాకలం ప్రతినిధి మండల కేంద్రమైన ఎంపీపీ ఎస్ ఎస్ సి కాలనీ తాడిచెర్ల పాఠశాలలో బుధవారం డిజిటల్ తరగతి గదిని ఘనంగా ప్రారంభించుకోవడం జరిగింది. విద్యలో సాంకేతికత విద్యార్థుల కు మరింత నాణ్యతను అందించేందుకు దోహదపడుతుందని ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఈఓ లక్ష్మణ్ బాబు అన్నారు. డిజిటల్ తరగతి గది తో పాటు లైబ్రరీ,ప్లే మెటీరియల్, ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్, వెల్ పర్నిష్డ్ తరగతి గదులు,నాణ్యమైన విద్య బోధన ,వినూత్న కార్యక్రమాలు,అన్నిటిలో ముందంజలో ఉన్న ఎంపీపీ ఎస్సీ కాలనీ రానున్న విద్యా సంవత్సరంలో మరింత ముందుకు దూసుకెళ్లేందుకు సహకరించవలసిందిగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గీత తల్లిదండ్రులను కోరడం జరిగింది. ఈకార్యక్రమంలో తాడిచర్లప్రధానోపాధ్యాయులు తిరుపతి రెడ్డి,ఎఎ పి సి చైర్మన్ సరిత,సిఆర్ పి సమత ఉపాధ్యాయులు అరుణ్ కుమార్,సురేష్,విద్యార్థులు పాల్గొన్నారు.



# యువ గుండెను కాపాడుకుందాం

నిన్న మొన్నటి వరకు వృద్ధులకే పరిమితమైన గుండెపోటు సమస్య నేడు యువతకు గండంలా దాపురించింది. దీనికి ప్రధాన కారణం మన జీవనశైలిలో వచ్చిన మార్పులే. గుండె పదిలంగా ఉండాలంటే.. యుక్త వయసు నుంచే తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.



ప్లాస్టిక్‌కు దూరంగా: మనం వాడే ప్లాస్టిక్ కేవలం పర్యావరణానికే కాదు మన గుండెకుకూడా శత్రువే. ప్లాస్టిక్ కణాలు విచ్ఛిన్నమై మైక్రో ప్లాస్టిక్స్, నానో ప్లాస్టిక్స్‌గా మారి మనం పీల్చే గాలిలో, తాగే నీటిలో చేరుతున్నాయి. ఇవి శరీరంలో చేరి దీర్ఘకాలిక వాపు కలిగిస్తాయి. దీనివల్ల ధమనుల్లో అడ్డంకులు ఏర్పడి గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంది. వీలైనంత వరకు ప్లాస్టిక్ బాటిళ్లు, డబ్బాల వాడకాన్ని తగ్గించాలి.

సీఫుడ్ తీసుకోండి: గుండె ఆరోగ్యానికి ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఎంతో అవసరం. ఇవి చేపల్లో పుష్కలంగా లభిస్తాయి. రక్తంలో ఒమేగా-3 స్థాయిలు ఎకువగా ఉన్నవారిలో గుండె సంబంధిత సమస్యలు తకువగా ఉంటాయని అధ్యయనాలు చెబుతున్నాయి. వారానికి కనీసం రెండుసార్లు చేపలను ఆహారంలో చేర్చుకోవడం వల్ల గుండె పనితీరు మెరుగుపడుతుంది.

ఎండలో గడపండి: మనలో చాలామంది ఏసీ గదులకే పరిమితమవుతున్నారు. కానీ, సూర్యరశ్మి సహజంగానే రక్తపోటును నియంత్రిస్తుంది. క్రమం తప్పకుండా ఎండలో గడపడం వల్ల ధమనుల్లో ఏర్పడే ప్లేక్ తగ్గుతుంది. తద్వారా పక్షవాతం, గుండెపోటు ముప్పు తప్పుతుంది.

నిద్రతోనే ఆరోగ్యం: చాలామంది నిద్రను విలాసంగా భావిస్తారు. కానీ, అది ప్రాథమిక అవసరం. శరీరం విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు గుండె కండరాలు తమను తాము మరమ్మతు చేసుకుంటాయి. సరైన నిద్ర లేకపోతే శరీరంలో జీవక్రియలు దెబ్బతిని గుండెపై అదనపు భారం పడుతుంది. అందుకే ప్రతిరోజూ 7-8 గంటల నిద్ర తప్పనిసరి.

శారీరక శ్రమ: ఒకే చోట కూర్చుని పనిచేసే అలవాటు గుండెకు శాపం. రోజూ కనీసం 30 నిమిషాలపాటు నడక, హైకింగ్, సైక్లింగ్ వంటి వ్యాయామాలు చేస్తుండాలి. శరీర కదలికలు రక్త ప్రసరణను మెరుగుపరిచి గుండెను దృఢంగా ఉంచుతాయి.

ఒత్తిడిని తగ్గించుకోండి: వందలాది గుండెపోటు కేసుల్లో ఒత్తిడి ప్రధాన కారణంగా తేలింది. మానసిక ఆందోళన రక్తనాళాలపై ఒత్తిడిని పెంచుతుంది. యోగా, ధ్యానం వంటి పద్ధతుల ద్వారా ఒత్తిడిని నియంత్రించుకోవాలి.

పరీక్షలు చేయించుకోండి: గుండె ఆరోగ్యంపై అంచనాలతో కాకుండా, డేటా ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలి. శరీరంలో ఇన్‌ఫ్లమేషన్ లెవల్స్, హోమోసిస్టీన్, విటమిన్లు, మినరల్స్ స్థాయిలను ఎప్పటికప్పుడు వైద్య పరీక్షల ద్వారా తెలుసుకోవాలి. దీనివల్ల ముప్పును ముందే పసిగట్టవచ్చు.

ఈఎంఎఫ్ తగ్గించండి: మొబైల్ ఫోన్లు, వై-ఫై నుంచి వచ్చే విద్యుదయసాంత కిరణాలు (EMF) గుండెలోని ఎలక్ట్రికల్ సిగ్నల్స్‌పై ప్రభావం చూపే అవకాశం ఉందని కొన్ని పరిశోధనలు హెచ్చరిస్తున్నాయి. అందుకే రాత్రిపూట వై-ఫై స్విచ్ ఆఫ్ చేయడం, నిద్రపోయేటప్పుడు ఫోన్‌ను దూరంగా ఉంచడం వంటి చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకోవడం మన గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

# గ్రీన్‌టీతో డయాబెటిస్ అదుపులో ఉంటుందా..?

## షుగర్ బాధితులంతా ఈ విషయాలు తెలుసుకోవాల్సిందే..!



డయాబెటిస్ అనేది తీవ్రమైన ఆరోగ్య సమస్యల్లో ఒకటి. ఇది అన్ని వయసుల వారిలో కనిపిస్తుంది. పిల్లల నుంచి వృద్ధుల వరకు అందరూ డయాబెటిస్‌కి బాధితులుగా మారుతారు. షుగర్ వ్యాధిని అదుపులో ఉంచుకునేందుకు జీవనశైలి, ఆహారం రెండింటినీ మెరుగుపరుచుకోవడం అవసరం. దీన్ని అదుపులో ఉంచుకునేందుకు గ్లైసెమిక్ ఇండెక్స్ 55 కంటే తక్కువ ఉన్న వాటినే తినాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. వీటినే తీసుకుంటే షుగర్ వేగంగా పెరిగే ప్రమాదం ఉండదని పేర్కొంటున్నారు. చక్కెర పెరగకుండా నిరోధించేందుకు క్రమం తప్పకుండా గ్రీన్ టీ తాగడం అలవాటు చేసుకోవడం ప్రయోజనకరంగా ఉంటుందని పలు అధ్యయనాలు పేర్కొంటున్నాయి. గ్రీన్ టీ అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాల దృష్ట్యా.. ప్రపంచవ్యాప్తంగా దాని డిమాండ్ పెరిగింది. ఇది అనేక రకాల దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించే ప్రభావవంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. గ్రీన్ టీ డయాబెటిస్‌కి ఆరోగ్యంపరంగా ప్రయోజనకరంగా ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు. గ్రీన్ టీ కేవలం రిఫ్రెషర్ పానీయం మాత్రమే కాదని.. వ్యాధుల నుంచి దూరంగా ఉంచడంలో ఇది సహాయపడుతుంది. రక్తంలో షుగర్ లెవల్స్‌ని నియంత్రించేందుకు మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి గ్రీన్ టీ గొప్ప పానీయమని పరిశోధకులు గుర్తించారు. గ్రీన్ టీలో కాటెచిన్ అనే మూలకం ఉంటుంది. ఇది ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచడానికి ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. గ్లూకోజ్‌ను గ్రహించే కణాల సామర్థ్యాన్ని మెరుగుపరచడం ద్వారా రక్తంలో చక్కెరను సమర్థవంతంగా నియంత్రించడంలో ప్రయోజనం పొందొచ్చు. మెడిటేరియన్ డైట్ ప్లాన్‌లో గ్రీన్ టీని చేరిస్తే టైప్-2 డయాబెటిస్‌ని నివారించడంలో సహాయపడుతుందని పరిశోధన చూపిస్తుంది. దీన్ని అలవాట్లు చేసుకున్న వ్యక్తులకు డయాబెటిస్ వచ్చే ప్రమాదం తక్కువగా ఉన్నది. పరిశోధనలో, గ్రీన్ టీ ఇన్సులిన్ కార్యకలాపాలను పెంచడంలో, ఇన్సులిన్ నిరోధకతను తగ్గించడంలో సహాయపడుతుందని నిపుణులు గుర్తించారు.

అధ్యయనాల్లో ఏం గుర్తించారంటే..?: కొన్ని అధ్యయనాల ప్రకారం.. ప్రతిరోజూ రెండు నుంచి మూడు కప్పుల గ్రీన్ టీ తాగేవారికి టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం 19శాతం తక్కువగా ఉండవచ్చు. ఈ పానీయాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం ఉపవాసం సమయంలో రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది. ఇది కంటి సమస్యలు, గుండె సమస్యలు, నరాల సమస్యలు వంటి మధుమేహం వల్ల కలిగే ఇతర సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. డయాబెటిస్ నిర్వహణలో బరువు నియంత్రణ కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. జీవక్రియను పెంచడం ద్వారా బరువు తగ్గడంలో గ్రీన్ టీ మీకు సహాయపడుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు గుండె జబ్బులు వచ్చే ప్రమాదం కూడా ఎక్కువగా ఉంటుంది. గ్రీన్ టీ తాగడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో, రక్తపోటును సమతుల్యం చేయడంలో కూడా సహాయపడుతుందని అధ్యయనాలు గుర్తించాయి. చెడు కొలెస్ట్రాల్ తగ్గించడంలో, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడంలో ఇది సహాయపడే పానీయమని స్టడీస్ చెబుతున్నాయి. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఓ అధ్యయనం ప్రకారం గ్రీన్ టీ తీసుకోవడం వల్ల గుండె జబ్బుల ప్రమాదాన్ని 31శాతం తగ్గించుకోవచ్చు. అయితే, గుండె ఆరోగ్యానికి గ్రీన్ టీ వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకోవడానికి మరిన్ని క్లినికల్ ట్రయల్స్ అవసరమని నిపుణులు పేర్కొంటున్నారు.

# కొబ్బరినీళ్లకు తోడుగా..

వేసవితాపాన్ని తీర్చడంలో కొబ్బరినీళ్లు ముందుంటాయి. పొటాషియం, మెగ్నీషియం, సోడియంలాంటి ఎలక్ట్రోలైట్లతోపాటు అనేక పోషకాలతో నిండిన ఈ నీళ్లు.. ఆరోగ్యానికి భరోసా ఇస్తాయి. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడంతోపాటు కండరాలు, నరాల పనితీరుకు మద్దతునిస్తాయి. అలాంటి కొబ్బరినీళ్లకు ఇతర పదార్థాలను జోడించడం ద్వారా మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలు సమకూరుతాయి.

పుదీనా : కొబ్బరి నీళ్లకు పుదీనాను జోడిస్తే.. అద్భుతమైన రిఫ్రెషింగ్ డ్రింక్ తయారవుతుంది. ఇది శరీరాన్ని చల్లబరచడంతోపాటు జీర్ణవ్యవస్థ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సమర్థంగా పనిచేస్తుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్ సమస్యను తగ్గిస్తుంది. పుదీనాలోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ లక్షణాలు.. రోగ నిరోధక శక్తిని పెంచుతాయి.

నిమ్మరసం : విటమిన్ సితోపాటు హైడ్రేషన్‌కు మద్దతునిచ్చే ఎంజైమ్‌లు నిమ్మరసంలో పుష్కలంగా ఉంటాయి. ఆమ్ల స్వభావం కలిగిన నిమ్మరసం, ఆల్కలీన్ కొబ్బరినీళ్లతో కలిసి.. శరీర పీహెచ్‌ను సమతుల్యం చేయడంలో సాయపడుతుంది.



తేనె : కొబ్బరినీళ్లకు తేనె కలిపి తీసుకోవడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ఆయుర్వేదం చెబుతున్నది. తేనెలో యాంటీ ఆక్సిడెంట్లు, ఎంజైములు, యాంటీ మైక్రోబియల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి కొబ్బరినీటిలోని ఖనిజాలతో కలిసి.. ఇన్ఫెక్షన్లతో పోరాడే శక్తిని శరీరానికి అందిస్తాయి. రోగ నిరోధక శక్తిని పెంచి ఆరోగ్యానికి అండగా నిలుస్తాయి.

చియా విత్తనాలు : ఫైబర్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా లభించే చియా విత్తనాలను కొబ్బరినీళ్లలో కలిపితే.. శరీరానికి కావాల్సిన శక్తినిచ్చే పానీయం సిద్ధమవుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. శరీరం ఎక్కువసేపు హైడ్రేటెడ్‌గా ఉండటంలో సహాయపడుతుంది. గుండె, మెదడు ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది.

నల్ల ఉప్పు : కొబ్బరినీళ్లలోని పొటాషియం, మెగ్నీషియం.. నల్ల ఉప్పులోని సోడియం, ఐరన్, సల్ఫర్ వంటి ఖనిజాలు కలిసి.. ఎలక్ట్రోలైట్ రిచ్ డ్రింక్‌గా తయారవుతుంది. నల్ల ఉప్పులోని కార్మినేటివ్ లక్షణాలు.. ఆకలిని నిరోధిస్తాయని ఆయుర్వేదం చెబుతున్నది. ఇవి కొబ్బరినీళ్లతో కలిసినప్పుడు జీర్ణవ్యవస్థ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.

# దురలవాట్లతో కాలేయ అనారోగ్యం



కాలేయం లేదా లివర్ అనేది శరీర అవయవాల్లో అతి పెద్దది మాత్రమే కాకుండా అత్యంత ప్రధానమైనదిగా వైద్య రంగం వర్గీక రించింది. సక్రమ జీవ వ్యవస్థ కొనసాగింపు, విష పదార్థాలను వడపోసి విసర్జించడం, అత్యవసర జీవ పదార్థాలను తయారు చేయడం, జీర్ణ వ్యవస్థ నుంచి పోషకాలతో నిండిన మంచి రక్తాన్ని తీసుకొని శరీర అవయవాలకు సరఫరా చేయటం లాంటి 500 పైగా విధులను నిర్వహిస్తూ మనకు నిత్య ఆరోగ్య సౌభాగ్యాన్ని కాలేయం అందిస్తున్నది. మన చెడు అలవాట్ల ప్రభావం ప్రత్యక్షంగా కాలేయం మీదనే పడుతుందనే కనీస పరిజ్ఞానర మనకు వుండాలి. లివర్ ఆరోగ్యమే మన ఆరోగ్యమని తలచి జీవనశైలిని మార్చుకోవాలి. ప్రపంచవ్యాప్తం గా దాదాపు 20 లక్షల మంది కాలేయ సంబంధ వ్యాధులతో చనిపోతున్నారని, మరణానికి కారణమైన వ్యాధుల్లో లివర్ వ్యాధులు కూడా ఉన్నాయని తెలుసుకోవాలి. అన్ని వయసుల వారిలో దాదాపు 30 శాతం మందిని కాలేయ సంబంధ రుగ్మతలు వేధిస్తున్నట్లు అంచనా వేస్తున్న వేళ మన కాలేయాన్ని మనమే రక్షించుకోవడం అత్యవసరం.

శరీరానికి శక్తినిచ్చే కేంద్రంగా విలక్షణ విధులను నిర్వహిస్తున్న కాలేయం పట్ల సంపూర్ణ అవగాహన కల్పించడానికి ప్రతి ఏట 19 ఏప్రిల్ రోజున "ప్రపంచ కాలేయ దినం" పాటిస్తున్నాం. ఈ ఏడాది ఇతివృత్తంగా "ఆహారమే ఔషధం" అనే అంశాన్ని తీసుకొని విస్తృత ప్రచారం చేస్తున్నారు. మన తీసుకునే ఆహారమే మన లివర్ ఆరోగ్యానికి లేదా అనారోగ్యానికి హేతువుగా మారుతుందని గమనించాలి.

ఆల్కహాల్ సేవనం, అనారోగ్యకర ఆహారపు అలవాట్లు, స్థూలకాయం, అనవసర ఔషధాల దుష్ప్రభావం, జన్యుపరమైన అంశాలు, దీర్ఘకాలిక అనారోగ్యాల కారక జీవనశైలి లాంటి అంశాలు కాలేయ అనారోగ్యానికి హేతువులు. దురలవాట్లు పెరిగి పెరిగి ఫ్యాటీ లివర్, హెపటైటిస్ (కామెర్లు), లివర్ ఫెయిల్యూర్, లివర్ క్యాన్సర్, లివర్ సిర్రోసిస్ లాంటి ప్రాణాంతక కాలేయ అనారోగ్యాలు కలుగుతాయి. చెడు అలవాట్లు మితిమీరి చర్మం/కళ్లు పసుపు పచ్చగా మారడం, కడుపు నొప్పి లేదా వాపు రావడం, అకారణంగా బరువు తగ్గడం, ఆకలి మందగించడం, మూత్రం ముదురు పసుపు రంగులోకి మారడం, చర్మ దురద లాంటి పలు రోగ లక్షణాలు కనిపిస్తాయి. మన జీవనశైలిలో పలు మార్పులు చేసుకొన్నపుడు మన కాలేయం ఉత్తేజితమౌతుంది. ఆరోగ్యం సమకూరుతుంది. నిత్యం శారీరక వ్యాయామం, శరీర బరువును అదుపులో ఉంచుకోవడం, ఆల్కహాల్ సేవన దురలవాటుకు దూరంగా ఉండడం, విష పదార్థాలకు ఎక్స్‌పోజ్ కాకుండా ఉండడం లాంటి అంశాలు మన కాలేయ ఆరోగ్యానికి పునాదులుగా మారతాయి. సమతుల పోషకాహారం తీసుకోవడంతో లివర్ సంబంధ అనారోగ్యాలైన కాలేయ వాపు, కాలేయ రుగ్మతలు పూర్తిగా పలుచబడి మానవ శ్రేయస్సుకు ఊతం ఇస్తాయి.

## రోజూ ఒక గ్లాస్ మజ్జిగను సేవిస్తే..

# ఇన్ని లాభాలు కలుగుతాయా..?



సాధారణంగా చాలా మంది పెరుగును ఇష్టంగా తింటుంటారు. కానీ మజ్జిగను మాత్రం తీసుకోరు. అందులో నీటి శాతం అధికంగా ఉంటుందని చెప్పి మజ్జిగను సేవించేందుకు అంతగా ఇష్టపడరు. అయితే పెరుగు కన్నా మజ్జిగనే ఎక్కువ ఆరోగ్యకరమైందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. మన శరీరంలోని వేడిని తగ్గించేందుకు రెండూ ఉపయోగకరమైనవే. కానీ మజ్జిగలో కొవ్వు శాతం చాలా తక్కువగా ఉంటుంది. కనుక ఇది మనకు ఇంకా ఎక్కువ మేలు చేస్తుందని అంటున్నారు. ఇక వేసవి కాలంలో రోజూ ఒక గ్లాస్ మజ్జిగను మధ్యాహ్నం సమయంలో తాగితే ఎంతో మేలు జరుగుతుం ది. మజ్జిగ మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది.

# ఆకలి సరిగ్గా అవడం లేదా.. ఆహారం తినాలనిపించడం లేదా.. అయితే ఈ చిట్కాలను పాటించండి..

**తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం కాకపోతే అజీర్తి ఏర్పడుతుంది. దీంతో ఆకలి వేయదు. ఆహారం తక్కువగా తింటారు. ఆకలి తగ్గేందుకు పలు ఇతర కారణాలు కూడా ఉంటాయి. జీర్ణాశయం లో ఎంజైమ్‌లు లేదా జీర్ణ రసాల ఉత్పత్తి తగ్గడం, లివర్ పనితీరు మందగించడం, మలబద్దకం, గ్యాస్ వంటి సమస్యలు ఉండడం వంటి కారణాల వల్ల కూడా ఆకలి ఉండదు. దీంతో ఆహారం సరిగ్గా తినలేకపోతుంటారు. అయితే పలు రకాల చిట్కాలను పాటిస్తే అజీర్తిని తగ్గించి ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేయవచ్చు. దీంతో ఆకలి కూడా పెరుగుతుంది. ఆకలి అసలు లేని వారు కొన్ని చిట్కాలను పాటిస్తే ఎంతో మేలు జరుగుతుంది. ఇక ఆ చిట్కాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.**



**మిరియాలు..:** ఆకలిని పెంచడంలో మిరియాలు అద్భుతంగా పనిచేస్తాయి. మిరియాలను పొడిగా చేసి చిటికెడు మోతాదులో తీసుకుని కాస్త తేనెతో కలిపి ఉదయం, సాయంత్రం భోజనానికి 30 నిమిషాల ముందు చప్పరించాలి. దీంతో అజీర్తి తగ్గుతుంది. గ్యాస్, కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. మిరియాల పొడిని మజ్జిగలో కలిపి తాగుతున్నా ఉపశమనం లభిస్తుంది. ఆకలి పెరుగుతుంది. మిరియాలలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థలో ఎంజైమ్‌ల ఉత్పత్తిని పెంచుతాయి. జీర్ణ రసాలు సక్రమంగా ఉత్పత్తి అయ్యేలా చేస్తాయి. దీంతో ఆకలి పెరుగుతుంది. మిరియాలను తేనెతో కలిపి తినడం వల్ల రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది. దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే మలబద్దకం తగ్గుతుంది. మిరియాలతో కషాయం తయారు చేసి కూడా తాగవచ్చు.

**అల్లం రసం..:** ఆకలిని పెంచేందుకు అల్లం రసం కూడా ఎంతో పనిచేస్తుంది. ఒక టీస్పూన్ అల్లం రసాన్ని ఉదయం, సాయంత్రం భోజనానికి ముందు సేవించాలి. అల్లంలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవన్నీ పైత్యాన్ని తగ్గిస్తాయి. వికారం, అజీర్తి సమస్యల నుంచి బయట పడేస్తాయి. ఆకలి పెరిగేలా చేస్తాయి. ఆకలి లేని వారు రోజూ అల్లం రసాన్ని తాగుతుంటే ఫలితం ఉంటుంది. అలాగే ఉసిరికాయ జ్యూస్‌ను రోజూ తాగుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది.

ఉసిరికాయల్లో విటమిన్ సి,యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థలో ఉండే ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. తిన్న ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తాయి. దీంతో అజీర్తి తగ్గి ఆకలి పెరుగుతుంది. రోజూ ఉదయం పరగడుపునే 30 ఎంఎల్ మోతాదులో ఉసిరికాయ జ్యూస్‌ను తాగుతుంటే మంచి ఫలితం ఉంటుంది.

**యాలకులు..:** యాలకులను కూడా ఆహారంలో భాగం చేసుకోవచ్చు. భోజనం చేసిన తరువాత రాత్రి పూట ఒక యాలక్కాయను నేరుగా అలాగే నమిలి తినాలి. ఇది అజీర్తిని తగ్గిస్తుంది. జీర్ణాశయంలో గ్యాస్ ఉత్పత్తిని అరికడుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. దీంతో ఆకలి పెరుగుతుంది. యాలకులను తినడం వల్ల రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది.

# వేసవిలో పిల్లలు ఎన్ని నీళ్లు తాగాలి?

ఈ వయసు పిల్లలు ఇన్ని నీళ్లు తాగాలని కచ్చితంగా చెప్పలేం. ఎందుకంటే శరీరానికి నీటి అవసరం వయసు, ఆటలు, వాతావరణం, చెమట, అనారోగ్య సమస్యలను బట్టి ఉంటుంది. అందరూ ఒకే విధమైన జీవన శైలి, అలవాట్లను కలిగి ఉండరు. కాబట్టి అందరూ ఇంత పరిమాణంలో నీళ్లు తాగాలని చెప్పలేం. సాధారణంగా ఒకటి నుంచి నాలుగేళ్ల లోపు పిల్లలు రోజుకు 1 లీటరు నీళ్లు తాగాలి. అయిదు నుంచి తొమ్మిదేళ్ల లోపు పిల్లలు రోజుకు 1.5 లీటర్ల నీళ్లు తాగాలి. తొమ్మిది నుంచి పద్నాలుగేళ్ల లోపు పిల్లలు 2 లీటర్ల నీళ్లు తాగాలి. వేడి వాతావరణం, ఆటలను బట్టి దప్పిక వేస్తే ఎక్కువ నీళ్లు తాగాల్సి ఉంటుంది.

కొంతమంది పిల్లలు నీళ్లు తాగరు. ఫ్రూట్ జ్యూస్ ఇస్తే శరీర నీటి అవసరం తీరుతుందని మార్కెట్లో ఉన్న బేవరేజ్ డ్రింక్స్ కొంటున్నారు. అవి వంద శాతం ఫ్రూట్ జ్యూస్ అంటారు. కానీ, అందులో నాన్ షుగర్ స్వీట్‌నెస్, యాడెడ్ షుగర్స్, రంగులు, నిల్వ రసాయనాలు కలుపుతారు. వీటితో ఆరోగ్య సమస్యలు వస్తాయి. షుగర్ వల్ల దంత సమస్యలు, ఒబెసిటీ వచ్చే ప్రమాదం ఉంది. వాటికి బదులుగా ఇంట్లోనే పండ్లతో జ్యూస్ తయారు చేసి ఇస్తే పిల్లలు ఇష్టంగా తాగుతారు. దీని నుంచి శరీరానికి కావాల్సిన నీటితోపాటు ఎనర్జీ, ఖనిజ లవణాలు కూడా అందుతాయి.



తొమ్మిది నుంచి పదమూడేళ్లలోపు పిల్లలకు 180 మిల్లీ లీటర్లు జ్యూస్ ఇవ్వొచ్చు. 13 ఏళ్లు పైబడిన వాళ్లు 250 మిల్లీ లీటర్ల జ్యూస్ తాగొచ్చు. అలాగే పుచ్చకాయ, ఖర్బూజ, స్ట్రాబెర్రీ, నారింజ పండ్లు తినమని ఇవ్వాలి. పండ్ల రసాలు బయట కొన్నా రంగులు, నిల్వ రసాయనాలు, షుగర్ లేనివి కొనివ్వాలి.

# శ్రీకాకుళంలో మహానాడు

శ్రీకాకుళం : టీడీపీకి అత్యంత కీలకమైన మహానాడును ఈ ఏడాది ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళంలో నిర్వహించాలని నిర్ణయించారు. అయితే.. దీనిపై అధికారికంగా ప్రకటన రావలసి ఉంది. ఇక, శ్రీకాకుళంలో ఇప్పటికే దీనిపై ఏర్పాట్లు కూడా ముమ్మరం చేస్తున్నారు. ఈ దఫా 3-5 లక్షల మంది వరకు కార్యకర్తలు వస్తారన్న అంచనాలువున్నాయి. దీంతో ఆ రేంజ్‌లోనే ఏర్పాట్లను కూడా ముమ్మరం చేస్తున్నారు. రీజనేంటి..? శ్రీకాకుళంలో మహానాడును నిర్వహించేందుకు మూడు కారణాలు కనిపిస్తున్నాయి.

1) ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరగడం: ఇతర జిల్లాలలతో పోల్చుకుంటే.. ఉత్తరాంధ్రలో ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ముఖ్యంగా మహిళా ఓటర్ల సంక్య ఎక్కువగా ఉంది. దీంతో ఇక్కడ మరింత బలపడేందుకు అవకాశం ఉంటుందని పార్టీ అంచనా వేసింది. 2) యువతకు ప్రాధాన్యం: ఉత్తరాంధ్రలో జనాభా లెక్కల ప్రకారం.. యువ త ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. వీరిని ఆకర్షించేందుకు టీడీపీ ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలోనే ఇక్కడ మహానాడుకు సిద్ధమైంది. అదేస మయంలో ఏటా ప్రాంతాలను కూడా మారుస్తున్న క్రమంలో గతంలో రాయల సీమలో నిర్వహించారు. ఈ దఫా ఉత్తరాంధ్రకు ప్రాధాన్యం ఇచ్చారు. 2027లో మళ్లీ గుంటూరులోను, 2028లో సీమలోనూ నిర్వహించేలా ప్లాన్ చేసినట్టు సమాచారం.

3) అభివృద్ధి: అభివృద్ధి పరంగా ఉత్తరాంధ్రకు ఇటీవల కాలంలో ఎక్కువగా ప్రాధాన్యం దక్కింది. భోగాపురం విమానాశ్రయంతోపాటు.. శ్రీకాకుళంలోని ఉద్దానంలో కిడ్నీ వైద్య శాలల ఏర్పాటు.. విశాఖలో ఐటీ సహా.. డేటా కేంద్రాలు.. వంటివి విరివిగా వస్తున్నాయి. ఈ అభివృద్ధిని చాటి చెప్పేందుకు కూడా మహానాడును వేదికగా చేసుకునేందుకు టీడీపీ ప్రయత్నిస్తోంది. ఈ మూడు కారణాలతోనే శ్రీకాకుళంలో మహానాడుకు ప్లాన్ చేసినట్టు తెలుస్తోంది.

మహానాడు కేంద్రంగా బాధ్యతలు...తెలుగుదేశం పార్టీకి భవిష్యత్తు ఆశా కిరణంగా నారా లోకేష్ ఉన్న సంగతి తెలిసిందే. ఆయన తండ్రి చాటు బిడ్డగా రాజకీయాల్లోకి ప్రవేశించి ఈ రోజున ఇంతింతై వటుడింతై అన్నట్లుగా టీడీపీలో సర్వం తానై అన్నట్లుగా ఎదిగారు. ఆయన గడచిన దశాబ్ద కాలంలో రాష్ట్రం మీద తనదైన ముద్రను బలంగా వేశారు. నారా లోకేష్ ని పప్పు అన్న వారే నిప్పు అనుకునేలా ఆయన తనను తాను సాన పట్టుకున్నారు. అందుకే నారా లోకేష్ కి టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని ఇచ్చినా ఏ ఒక్కరి నుంచి వ్యతిరేక స్వరం కానీ అసంతృప్తి గళం కానీ వినిపించలేదు. పైగా ఎక్కడా ఎలాంటి రిమార్క్స్ కూడా సోషల్ మీడియాలో కానీ మెయిన్ స్ట్రీమ్ మీడియాలో కానీ రాకపోవడం చూస్తూంటే ఒక విధంగా లోకేష్ సాధించిన విజయం ఏమిటో అర్ధం అవుతుంది.టీడీపీలో మూడవ తరం నాయకత్వం బాధ్యతలు స్వీకరించేందుకు లోకేష్ సిద్ధంగా ఉన్నారు. ఇక ఆ బాధ్యతల స్వీకరణ అన్నది కూడా చాలా సాఫీగా సాగిపోవడం విశేషం. ఒక్కసారి మూడు దశాబ్దాల వెనక్కి వెళ్తే ఎన్టీఆర్ నుంచి చంద్రబాబుకు పగ్గాలు దక్కడం వెనక ఒక పెద్ద రాజకీయ సమరమే సాగింది. కానీ ఇపుడు అలా కాదు చాలా స్మూత్ గా ఇదంతా సాగింది అంటే నారా లోకేష్ కి దక్కిన అదృష్టంగానే అంతా భావిస్తున్నారు. మరో వైపు చూస్తే లోకేష్ కూడా ఎప్పటికపుడు తనను తాను సమర్థుడిగా నిరూపించుకునే ప్రయత్నం చేస్తూ అందులో సక్సెస్ కావడం కూడా ఆయనకు ఆ పదవి వరించేందుకు ఆస్కారం ఇచ్చింది అని చెప్పాలి. టీడీపీ అధినాయకత్వం తాజాగా ప్రకటించిన జాతీయ రాష్ట్ర కార్యవర్గం ప్రమాణ స్వీకరణ ఘట్టం ఈ నెల 29న అట్టహాసంగా సాగుతుంది అని అంటున్నారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో అది జరుగుతుందా లేదా వేరే వేదికను చూస్తారా అన్నది పక్కన పెడితే ఆ రోజున మంచి ముహూర్తంగా భావించి పార్టీ పగ్గాలను లోకేష్ స్వీకరించనున్నారు అని అంటున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ అంటే అన్ని విషయాలు లోకేష్ చూస్తారు, అత్యంత ముఖ్యమైనవి తప్పితే చంద్రబాబు దాదాపుగా పార్టీ విషయాలు అన్నీ లోకేష్ కి అప్పగించినట్లే అని అంటున్నారు.ఈసారి మహానాడు రూపకల్పన బాధ్యత అంతా వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ఆధ్వర్యంలో జరుగుతుంది అని అంటున్నారు. లోకేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యాక చేసే అతి పెద్ద పార్టీ కార్యక్రమంగా ఇది ఉండబోతోంది. ఉత్తరాంధ్రాలోని నెల్లిమర్లలో ఈసారి మహానాడుని నిర్వహిస్తున్నారు. దాంతో నెల రోజులు మాత్రమే సమయం ఉన్నందున లోకేష్ పార్టీ మొత్తాన్ని సమాయత్తం చేస్తారు అని అంటున్నారు. అదే విధంగా ఈసారి మహానాడు లో ఏ తీర్మానాలు చేయాలి, ఏ అంశాలను ఫోకస్ చేయాలి అన్న విషయాలు కూడా చంద్రబాబుతో చర్చించి మరీ లోకేష్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తారు అని అంటున్నారు.

ఇక రానున్న రోజులలో పార్టీ పరంగా ఏమి చేయాలన్నా కూడా నారా లోకేష్ దే అతి ముఖ్య పాత్ర అని చెబుతున్నారు. మొత్తం మీద టీడీపీలో మూడు దశాబ్దాల తరువాత నాయకత్వం విషయంలో అతి పెద్ద మార్పు రాబోతోంది. ఈసారి దానిని భారీ ఎత్తున వేడుకగా జరుపుకోవడానికి పార్టీ మొత్తం సిద్ధంగా ఉండడమే అసలైన విశేషంగా చూడాల్సి ఉంది.

# దుమ్మురేపిన బంగారు నాణేలు

## - కోటిన్నర విలువైన డాలర్ల అమ్మకం

తిరుమల : అక్షయ తృతీయ పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుమల శ్రీవారి సన్నిధిలో బంగారు నాణేల విక్రయాలు రికార్డు స్థాయికి చేరాయి. ఆదివారం ఒక్కరోజే రూ. 70 లక్షలు, సోమవారం మరో రూ. 40 లక్షల మేర వ్యాపారం జరిగింది. తిరుమలలో మాత్రమే కాదు తెలుగు రాష్ట్రాల్లోని జ్యువెలరీ షాపులు, డిజిటల్ గోల్డ్ ప్లాట్‌ఫామ్స్ కూడా కొనుగోలుదారులతో కిక్కిరిసిపోయాయి.అక్షయ తృతీయ పర్వదినం సందర్భంగా తిరుమలలో రికార్డు స్థాయిలో బంగారు నాణేలు విక్రయాలు జరిగాయి. తిరుమలలో శ్రీవారి ఆలయం ఎదురుగా ఉన్న టీటీడీ బంగారు, వెండి, రాగి డాలర్ల విక్రయ కౌంటర్‌లో భక్తులు భారీగా కొనుగోళ్లు జరిపారు. ఆదివారం రోజు ఏకంగా రూ.70 లక్షలు, సోమవారం రూ.40 లక్షల విలువైన డాలర్లను భక్తులు కొనుగోలు చేశారు. గతేడాది అక్షయ తృతీయ సందర్భంగా దాదాపు రూ.90 లక్షల విలువైన డాలర్లను కొనుగోలు చేయగా.. ఈ ఏడాది అంతకుమించి కొనుగోళ్లు జరిగాయి. అది కూడా బంగారం ధరలు భారీగా పెరిగినా సరే భక్తులు బంగారు నాణేలను కొనుగోలు చేశారు. అక్షయ తృతీయ గడియలు ఆదివారం మధ్యాహ్నం నుంచి మధ్యాహ్నం వరకు ఉండటంతో భక్తులు నాణేలను కొనుగోలు చేశారు. శ్రీవారి ముద్ర ఉన్న నాణేలను కొనుగోలు చేయడం శుభప్రదమని భావించిన భక్తులు టీటీడీ విక్రయశాలలకు క్యూ కట్టారు.టీటీడీ తిరుమలలో శ్రీవారి చిత్రంతో బంగారు డాలర్లను విక్రయిస్తోంది. అలాగే వెండి, రాగి డాలర్లు కూడా అందుబాటులో ఉన్నాయి. అయితే ఇటీవల బంగారం ధరల్లో మార్పులు చేయడంతో టీటీడీ కూడా నిబంధనల్ని మార్చాల్సి వచ్చింది. తిరుమలలో విక్రయించే బంగారు డాలర్ల ధరలు వారానికి ఒకసారి మార్చేవారు. ప్రస్తుతం బంగారం ధరలు రోజూవారీ మారుతున్నాయి. ఈ క్రమంలో టీటీడీకి నష్టం వస్తోంది.. అందుకే టీటీడీ అందుకు తగిన విధంగా మార్పులు చేశారు.మరోవైప తిరుమల శ్రీవారికి మరో భారీ విరాళం అందింది. హైదరాబాద్‌కు చెందిన వైకెడి మల్లికార్జునరావు అనే భక్తుడు తన కుటుంబ సభ్యుల పేరుతో రూ.కోటి విరాళం అందజేశారు. అందులో టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.25 లక్షలు, శ్రీ వేంకటేశ్వర గో సంరక్షణ ట్రస్టుకు రూ.20 లక్షలు, శ్రీ వేంకటేశ్వర వేద పరిరక్షణ ట్రస్టుకు రూ.10 లక్షలు, శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.25 లక్షలు, బర్డ్ ట్రస్టుకు రూ.10 లక్షలు, శ్రీ వేంకటేశ్వర విద్యాదాన ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళం అందజేశారు. ఈ మేరకు దాత శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో పేష్కార్ రామకృష్ణకు విరాళం డీడీలను అందజేశారు.

# 46 మండలాల్లో తీవ్ర ఎండలు

విజయవాడ : ఆంధ్రప్రదేశ్‌లో ఓవైపు ఎండలు, మరోవైపు వేడిగాలులు, ఉక్కపోత వాతావరణం కనిపిస్తోంది. దీనికి తోడు కొన్ని జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. ఈ విభిన్నమైన వాతావరణ పరిస్థితుల్ని గమనించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. ఇవాళ రాష్ట్రవ్యాప్తంగా 46 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 29 మండలాల్లో సాధారణ వేడగాలులు వీచే అవకాశం ఉందని.. పలు జిల్లాల్లో వర్షాలు పడే ఛాన్స్ ఉందంటున్నారు.ఆంధ్రప్రదేశ్ నిప్పులకొలిమిలా మారింది.. ఓ ఎండ, వేడిగాలులు, ఉక్కపోతతో జనాలు అల్లాడిపోతున్నారు. కోస్తాతో పాటుగా రాయలసీమల్లోని పలు ప్రాంతాల్లో వేడి గాలులు వీస్తున్నాయి. రాష్ట్రంలో ఎండ, వేడిగాలులు, ఉక్కపోత తీవ్ర ప్రభావం చూపుతున్నాయని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఇవాళ 46 మండలాల్లో వేడిగాలులు తీవ్రంగా వీస్తాయని.. 29 మండలాల్లో వేడిగాలులు వీస్తాయని అంచనా వేశారు. గురువారం 54 మండలాల్లో తీవ్రమైన వేడిగాలులు, 15 మండలాల్లో వేడిగాలులు వీచే అవకాశం ఉంది అన్నారు. రాష్ట్రంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని.. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఇదిలా ఉంటే తెలంగాణ నుంచి రాయలసీమ, తమిళనాడు మీదుగా కొరిమన్ ప్రాంతం వరకు ద్రోణి విస్తరించి కొనసాగుతుంది. ద్రోణి ప్రభావంతో ఇవాళ అల్లూరి సీతారామరాజు, పోలవరం జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపడతాయని అంచనా వేస్తున్నారు. అలాగే శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. సోమవారం రోజు పార్వతీపురం మన్యం జిల్లా మక్కువలో 44.2 డిగ్రీలు, కర్నూలు జిల్లా చిప్పగిరిలో 43.9 డిగ్రీల చొప్పున గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సోమవారం రోజు ఏకంగా 289 మండలాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయిఏపీలోని పలు జిల్లాల్లో వర్షంతో పాటు పిడుగులు పడే అవకాశం ఉంది కాబట్టి.. రైతులు, పశుకాపరులు చెట్ల కింద ఉండకూడదు. అలాగే ఎండ తీవ్రతను గమనించి ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

వృద్ధులు, చిన్న పిల్లలు, గర్భిణిలు జాగ్రత్తగా ఉండాలని.. గుండె సంబంధిత వ్యాధులు, షుగర్, బీపీ ఉన్నవారు ఎండలో ప్రయాణాలు చేయకపోవడమే మంచిది అంటున్నారు. బయటకు వెళ్లేటప్పుడు చెవుల్లోకి వేడిగాలి వెళ్లకుండా టోపీ, రుమాలు ధరించాలని తెలిపారు. ప్రజలు తాగునీరు, మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరి నీళ్లు ఎక్కువగా తీసుకోవాలన్నారు. ముఖ్యంగా పొలాలు, ఆరు బయట పనిచేసే వారు వాతావరణ మార్పులను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు.

# ఉపాధి కూలీలకు ముఖ హాజరు రద్దు చేయాలి

అరకులోయ : కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇటీవల కాలంలో ఉపాధి హామీ చట్టాన్ని సవరణచేసి ఆదివాసీల,ఇతరపేద కూలీల పొట్టలు కొట్టే విధంగా మార్పులు చేసిందని ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో అరకలోయ సరభగుడ ఉపాధి కూలీలతో కలిసి పని ప్రదేశంలో నిరసన తెలిపారు.ఆదివాసీ గిరిజన సంఘం మండల ఉపాధ్యక్షులు కె జగనాథం ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ చట్టం సవరణతో ఆదివాసీ ప్రాంతాల్లో కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నరని ముఖహాజరు సక్రమంగా నమోదు కావడంలేదని ఆదివాసీ అన్ని ప్రాంతంల్లో సిగ్నల్ సక్రమంగా లేకపోవడంతో కూలీలు చేసిన పనులకు కూలీ డబ్బులు సక్రమంగా అందదని తక్షణమే ముఖ హాజరు రద్దు చేయాలని వీబీజీ రామ్ జి పథకం పేరు మారుమార్పుతో గతంలో కేంద్రం ఇచ్చే వాటా 90 శాతం నుండి 60 శాతానికి తగ్గించడం వలన రాష్ట్రాలపై భారం పడుతుందని దీంతో రాష్ట్రాలు ఉపాధి కూలీలు పనులు కల్పించడంలో బకాయి కూలీలు చెల్లించడంలో తీవ్ర జాప్యం జరగనుందని దీంతో ఉపాధి కూలీలు పనికి దూరమయ్యే అవకాశం ఉందని తెలిపారు ఉపాధి చట్టాన్ని ఎత్తివేసేందుకే కేంద్రంలో ఉన్న బిజెపి ఈ కుట్ర చేసిందని తెలిపారు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పాత పద్ధతిలో కొనసాగించాలని ఉపాధి కూలీలకు రోజుకూలీ 600 పెంచాలని పని ప్రదేశాల్లో సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు లేకుంటే ఆదివాసీ గిరిజన సంఘంఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసనలు కార్యక్రమాలు చేపడతామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరిక చేశారు.

# లోకేష్ టీం రెడీ



విజయవాడ : ఏ రాజకీయ పార్టీ అయినా రాణించాలి అంటే కచ్చితంగా టీం వర్క్ ఉండాలి. అధినేత ఆదేశాలను పాటించే వారు కచ్చితంగా ఉండాలి. అప్పుడే ఆ అధినేత పార్టీపై పట్టు సాధించగలరు. అయితే నందమూరి తారక రామారావు టిడిపి ఏర్పాటు చేసిన సమయంలో నమ్మకస్తులు దొరికారు. తరువాత చంద్రబాబు టీం లో కూడా కొంతమంది సీనియర్లు చేరారు. అయితే ఎన్టీఆర్ కు ఒక ప్రత్యేకత ఉంది. చంద్రబాబుకు ప్రత్యేకత మరోలా ఉంది. ఎన్టీఆర్ పార్టీ నేతలను గౌరవించేవారు. ఒక నిర్ణయం తీసుకుని పార్టీ నేతల అభిప్రాయం అడిగేవారు. చంద్రబాబు ఒక నిర్ణయం తీసుకునే ముందు పార్టీ నేతలతో చర్చించి వారి అభిప్రాయాన్ని తీసుకునేవారు. అంతిమంగా ఒక నిర్ణయానికి వచ్చేవారు. అయితే లోకేష్ మాత్రం ఇప్పుడు టీం వర్క్ ను నమ్ముకున్నారు. తనకంటూ రాష్ట్ర వ్యాప్తంగా ఒక బృందాన్ని ఏర్పాటు చేసుకొని.. వారి నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకొని ఒక నిర్ణయానికి వస్తున్నారు.నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ విషయంలో ఆయన అంచనాలు తప్పాయి. దాని పర్యవసానాలే 1995లో టిడిపి సంక్షోభం. తెలుగుదేశం పార్టీని వదులుకోవాల్సి వచ్చింది. ప్రభుత్వాన్ని వదులుకోవాల్సి వచ్చింది. ఎన్టీఆర్ ఒక పట్టుదల మనిషి. ఏదైనా ఆలోచించి నిర్ణయం తీసుకుంటారు. నిర్ణయం తీసుకున్నాక ఆలోచించరు. ఈ క్రమంలోనే చాలామంది సీనియర్లు ఆయనకు దూరం అయ్యారు. చంద్రబాబుపై వెన్నుపోటు అపవాదు వచ్చింది నిజమే. కానీ టిడిపిలో చాలామంది సీనియర్లు ఎన్టీఆర్ తో విభేదించి చంద్రబాబు వద్దకు చేరారు తప్పించి.. చంద్రబాబు వారిని ఆకర్షించారు అనలేం. అయితే ఆ ఎపిసోడ్ నుంచి గుణపాఠాలు నేర్చుకున్నారు చంద్రబాబు. అందుకే పార్టీలో సీనియర్లను గౌరవిస్తూ వచ్చారు. ముఖ్యంగా విధేయుల బృందాన్ని తన చుట్టూ ఉంచుకున్నారు. అప్పట్లో నందమూరి తారక రామారావు లో ఈ ఆలోచన లేదు. ఆయన ఎంతవరకు కాంగ్రెస్ లాంటి పార్టీ నే ఓడించాను.. తన మాట, తన గీత పార్టీ నేతలు దాటరు అని భావించారు. ఈ క్రమంలో జరిగిన తప్పిదాలతో చాలామంది నేతలు మనస్థాపానికి గురయ్యారు. ఎన్టీఆర్ కు దూరమయ్యారు.అయితే చంద్రబాబు అపర చాణుక్యుడు. రాజకీయ ప్రత్యర్థులు సైతం ఇదే మాట చెబుతారు. ఎన్టీఆర్ ఎపిసోడ్లో చాలా రకాల గుణపాఠాలు నేర్చుకున్నారు. పార్టీలో పరిస్థితిని ఆకలింపు చేసుకున్నారు. అందుకే పార్టీలో సీనియర్లను తన చెప్పు చేతల్లో ఉంచుకున్నారు. వారిని గౌరవించి ఒక రక్షణ కవచంలా మార్చుకున్నారు. అందుకే మధ్యలో వైయస్ రాజశేఖర్ రెడ్డి రూపంలో ప్రలోభాలు ఎదురయ్యాయి.

ప్రజారాజ్యం పార్టీ రూపంలో ప్రత్యామ్నాయం వచ్చింది. తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రూపంలో ఒక ఆకర్షణ శక్తి ఉద్భవించింది. కానీ వాటన్నింటినీ పట్టుకొని నిలబడింది అంటే చంద్రబాబు చాణుక్యం. అదే టిడిపిని నిలబెట్టింది. అయితే ఇప్పుడు టిడిపిలో మూడో తరం వచ్చింది. లోకేష్ టీం రెడీ అయింది. కిలారు రాజేష్ లాంటి నేతలను ఏకంగా జాతీయ ప్రధాన కార్యదర్శి పోస్టులో పెట్టారు అంటే.. లోకేష్ ఆలోచన ఏ స్థాయికి వెళ్ళిందో అర్థం చేసుకోవచ్చు. అయితే లోకేష్ టీం కూర్పు ఇప్పటిది కాదు. గత రెండు సంవత్సరాలుగా ఇది కొనసాగుతూ వస్తోంది. చంద్రబాబు టీంకు మించి.. భవిష్యత్తు ఆలోచించి దీనిని రూపొందించినట్లు అర్థమవుతోంది.

# షర్మిల సైతం పాదయాత్ర.. పునరాలోచనలో జగన్

కడప : రాజకీయాల్లో పాదయాత్రలు కొత్త కాదు. కానీ పాదయాత్ర మొదలు పెట్టింది వైయస్ రాజశేఖర్ రెడ్డి. వరుసగా రెండుసార్లు ఓటమితో ఏపీలో పూర్తి నిర్వేదంతో ఉండేది కాంగ్రెస్ పార్టీ. దేశంలో అయితే దాదాపు పది సంవత్సరాలకు పైగా అధికారానికి దూరంగా ఉండేది. అటువంటి సమయంలో పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రాగలిగారు మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి. అయితే ఆయన తరువాత ఎంతోమంది పాదయాత్రలు చేసి అధికారంలోకి వచ్చారు. చంద్రబాబుతో పాటు జగన్ మోహన్ రెడ్డి ఈకోవలోకి చేరుతారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి సైతం పాదయాత్ర చేసి అక్కడ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చారు. అయితే ప్రతిపక్షంలో ఉన్న పార్టీలకు పాదయాత్ర అనేది అధికారం తెచ్చిపెట్టి ఒక జడ పదార్థంగా మారింది. అందుకే ఇప్పుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేసి మరోసారి వైసీపీని అధికారంలోకి తెచ్చేందుకు వ్యూహరచన చేస్తున్నారు. సరిగ్గా ఇటువంటి సమయంలోనే ఆయనకు తన సోదరి షర్మిల నుంచి పిడుగు లాంటి వార్త వచ్చింది.గతంలో షర్మిల పాదయాత్ర చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన తర్వాత ఆయన అక్రమాస్తుల కేసుల్లో జైలుకు వెళ్లిపోయారు. అయితే కొంతవరకు పాదయాత్ర చేసిన తర్వాత జగన్మోహన్ రెడ్డి అరెస్ట్ జరిగింది. అటు తరువాత షర్మిల ఆ పాదయాత్ర బాధ్యతలు తీసుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో సుదీర్ఘకాలం పాదయాత్ర చేశారు. జగన్మోహన్ రెడ్డి లేని లోటును తీర్చారు. ఒక విధంగా 2014లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 67 సీట్లు తెచ్చుకోవడానికి షర్మిల పాదయాత్ర కూడా ఒక కారణం. అయితే షర్మిల పాదయాత్రను స్ఫూర్తిగా తీసుకొని 2017లో జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేశారు. 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చారు. అలా వచ్చిన తర్వాత షర్మిలను పట్టించుకోవడం మానేశారు. దీంతో షర్మిల జగన్మోహన్ రెడ్డిని కేవలం కుటుంబ పరంగా కాదు రాజకీయంగాను విభేదిస్తూ వచ్చారు. ఇప్పటికీ విభేదిస్తూ వస్తున్నారు.

వచ్చే ఎన్నికలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి జీవన్మరణ సమస్యలాంటివి. ఎట్టి పరిస్థితుల్లో ఆ పార్టీ అధికారంలోకి రావాలి. రాకపోతే చాలా ఇబ్బంది కరం కూడా. అందుకే జగన్మోహన్ రెడ్డి సుదీర్ఘకాలం పాదయాత్రకు ప్లాన్ చేశారు. వచ్చే ఏడాది వైయస్సార్ జయంతి రోజున పాదయాత్రను ప్రారంభించి 2029 ఎన్నికల ముంగిట ముగించాలని ప్రణాళిక వేశారు. కానీ ఇప్పుడు షర్మిల సైతం పాదయాత్ర చేసేందుకు సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. సరిగ్గా జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేసే సమయానికి తాను మొదలు పెట్టాలని షర్మిల భావిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే షర్మిల ద్వారా జగన్మోహన్ రెడ్డికి ఎంతలా పొలిటికల్ డ్యామేజ్ జరిగిందో తెలియంది కాదు. అందుకే షర్మిల పాదయాత్ర అంటేనే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి బెంబేలెత్తిపోతున్నారు. అయితే త్వరలో షర్మిల తన పాదయాత్ర షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉంది. ఒకవేళ షర్మిల పాదయాత్ర ప్రారంభిస్తే మాత్రం జగన్మోహన్ రెడ్డికి కష్టమని వైసిపి శ్రేణులే వ్యాఖ్యానిస్తున్నాయి.

# ఎలెక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియ 100 శాతం పూర్తి చేయాలి

సిద్దిపేట : జిల్లాలో ఎలెక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియ 100 శాతం పూర్తి చెయ్యాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె. హైమావతి ఈఆర్ఓ లను ఆదేశించారు సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని కాన్ఫరెన్స్ హల్ లో ఎలక్ట్రోరల్ మ్యాపింగ్ ప్రక్రియ గూర్చి ఈఆర్ఓ లతో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.జిల్లాలో నియోజకవర్గాల వారీగా దాదాపు సిద్దిపేట 53 వేలు, గజ్వేల్ 33 వేలు, దుబ్బాక 21 వేలు, హుస్నాబాద్ 18 వేలు ఎలక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియ పెండింగ్ ఉన్నందున వాటిని పూర్తి పారదర్శకంగా మ్యాపింగ్ చెయ్యాలని ఆదేశించారు. మ్యాపింగ్ కానీ ఓటరు వద్దకు వెళ్ళి ఆయా మండలం వారిగా

# 26 జిల్లాల ప్రాతిపదికన కొత్త జోనల్ వ్యవస్థ

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల నియామకాలు, బదిలీలకు సంబంధించి జోన్ల వ్యవస్థలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన 'ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎంప్లాయిమెంట్ ఆర్డర్-2005'ను రాష్ట్ర ప్రభుత్వం గెజిట్‌లో నోటిఫై చేసింది. దీంతో 1975 నాటి పాత రూల్స్ రద్దయి, కొత్త జోనల్ విధానం అమల్లోకి వచ్చింది. ప్రస్తుతం ఉన్న 26 జిల్లాల ప్రాతిపదికన ఈ కొత్త జోనల్ వ్యవస్థను రూపొందించారు. ఇటీవల మరో రెండు కొత్త జిల్లాలు ఏర్పడటంతో, మొత్తం 28 జిల్లాలకు అనుగుణంగా గెజిట్ సవరణ కోసం కేంద్రానికి ప్రభుత్వం తిరిగి ప్రతిపాదనలు పంపనుంది.

జిల్లా పరిధి, జోన్, మల్టీ జోన్ పరిధిలో ఏ పోస్టులు..

కొత్త నిబంధనల ప్రకారం రాష్ట్రంలో 26 జిల్లాలు, 6 జోన్లు, 2 మల్టీజోన్ల స్థాయిలో లోకల్ కేడర్ వ్యవస్థ పనిచేస్తుంది. రాబోయే 27 నెలల్లోగా అన్ని పోస్టులను ఈ కొత్త కేడర్లలోకి సర్దుబాటు చేయాలని కేంద్రం నిర్దేశించింది. విద్యా అర్హతలు, హోదాను బట్టి యూనిట్లను విభజించారు. జూనియర్ అసిస్టెంట్, అంతకంటే తక్కువ స్థాయి నాన్-గెజిటెడ్ పోస్టులు, టీచర్ పోస్టులకు జిల్లా యూనిట్‌గా ఉంటుంది. సూపర్‌వైజర్ నుంచి మొదటి స్థాయి గెజిటెడ్ పోస్టుల వరకు జోన్ యూనిట్‌గా, డిప్యూటీ కలెక్టర్ స్థాయి పోస్టులకు మల్టీ జోన్ యూనిట్‌గా పరిగణిస్తారు. గతంలో రాష్ట్రస్థాయి పోస్టులుగా ఉన్నవి ఇకపై మల్టీజోన్ పోస్టులుగా మారతాయి. అయితే సెక్రటేరియట్, హెచ్‌ఓడి కార్యాలయాలు, రాజధాని ప్రాంత పోలీసు ఉద్యోగాలకు ఈ లోకల్ నిబంధనలు వర్తించవు.

ఉద్యోగ నియామకాల్లో స్థానిక రిజర్వేషన్ల విషయంలో ఏపీ ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు చేపట్టింది. గతంలో జిల్లా స్థాయిలో 80 శాతం, జోనల్ స్థాయిలో 70 శాతం ఉన్న స్థానిక కోటాను ఇప్పుడు అన్ని స్థాయిల నేరుగా చేసే నియామకాల్లో 95 శాతానికి పెంచారు. మిగిలిన 5 శాతం మాత్రమే స్థానికేతరులకు అవకాశం ఇచ్చారు. ఒకవేళ అర్హులైన స్థానిక అభ్యర్థులు లభించకపోతే, ఆ పోస్టులను 3 సంవత్సరాల వరకు 'క్యారీ ఫార్వర్డ్' చేస్తారు. కనీసం ఒక పోస్టునైనా ఓపెన్ కేటగిరీ కింద ఉంచాలనే నిబంధనను ఇందులో చేర్చారు.

జిల్లాలవారీగా కొత్త జోనల్ వ్యవస్థ ఇలా..

మల్టీ జోన్-1.. ఇందులో జోన్ 1, 2, 3 ఉంటాయి

జోన్ 1: శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, పార్వతీపురం మన్యం, అనకాపల్లి జిల్లాలు

జోన్ 2: అల్లూరి సీతారామరాజు, కాకినాడ, తూర్పు గోదావరి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలు

జోన్ 3: ఏలూరు, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలు

మల్టీ జోన్-2.. ఇందులో జోన్ 4, 5, 6 ఉంటాయి జోన్ 6: కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలు

# జాతీయ పార్టీగా జనసేన

అనంతపురం : జనసేన నాయకత్వం ఒక పద్ధతి ప్రకారం ముందుకు వెళ్తోంది. ఏపీలో కూటమిపరంగా అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ.. ఇప్పుడు దక్షిణాది రాష్ట్రాలపై దృష్టి పెట్టినట్లు ప్రచారం నడుస్తోంది. పార్టీ విస్తరణ పై సరవేగంగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో కేరళలో ఆ పార్టీ విస్తరణ జరిగింది. ఆ రాష్ట్రంలో వివిధ పార్టీల్లోని 200 మంది నేతలు జనసేనలో చేరడం విశేషం. జనసేన అగ్ర నేతలు నాగబాబు, రామ్ తాళ్లూరిల సమక్షంలో కేరళలో జనసేనలో చేరికలు పెరిగాయి. కేరళ నుంచి వచ్చిన వినతులు మేరకు పవన్ కళ్యాణ్ స్పందించారు. నాగబాబు తో పాటు రామ్ తాల్లూరిలను అక్కడకు పంపించారు. అయితే కేరళలో పెద్ద ఎత్తున నేతలు జనసేనలో చేరడం ఇప్పుడు కొత్త ప్రచారానికి తెరతీసింది. మున్ముందు జనసేన రాజకీయ ప్రయాణం దక్షిణాది రాష్ట్రాల్లో విస్తరించనుందని అర్థమవుతోంది.పవన్ కళ్యాణ్ఎప్పుడు దూకుడు రాజకీయాలు చేయలేదు. జనసేన పరంగా దూకుడుగా అడుగులు వేయలేదు. ముందుగా ఏపీలో సిద్ధాంత పరంగా ముందుకు వెళ్లారు. సంప్రదాయ రాజకీయ పార్టీ మాదిరిగా అస్సలు వ్యవహరించలేదు. తమ పార్టీ సిద్ధాంతాలు నచ్చితేనే కొనసాగాలని కుండబద్దలు కొట్టారు నాయకులకు. భారతీయ జనతా పార్టీ మాదిరిగా సిద్ధాంత పరంగా జనసేనను నిలబెట్టాలని చూశారు. ఈ క్రమంలో హిందుత్వ వాదాన్ని, సనాతన ధర్మ పరిరక్షణ నినాదాన్ని అందుకున్నారు. దీని వెనుక లోతైన వ్యూహం ఉంది. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్నాయి. కానీ బలమైన సిద్ధాంతాల నడుమ అవి కొనసాగుతున్నాయి. తమిళనాడులో ద్రవిడ సిద్ధాంతం పూర్తిగా రాజకీయ పార్టీలను కబలించింది. అటువంటి చోట సనాతన ధర్మం అంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేసి.. ఒక వర్గం ప్రజలను ఆకర్షించగలిగారు పవన్ కళ్యాణ్. ఇప్పుడు అదే వ్యూహంతో దక్షిణాది రాష్ట్రాలపై ఫుల్ ఫోకస్ పెట్టారు. ఇప్పుడు కేరళలో అది వర్క్ అవుట్ అయ్యేలా కనిపిస్తోంది. పెద్ద ఎత్తున నేతల చేరిక.. తిరువనంతపురంలోజరిగిన జనసేన సమావేశంలో చాలామంది నేతలు ఆ పార్టీలో చేరారు.

# కాళేశ్వరంపై పిసిఘోష్ ఇచ్చిన కమిషన్

# ట్రాష్ కమిషన్, తప్పుల తడాఖా కమిషన్.

## పిసి గోష్ కమిషన్ను చెత్తబుట్టలో వేయాల్సిందే

## గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి



గజ్వేల్ :22 ఏప్రిల్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ లో బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ అబద్దాల పునాదుల మీద ఏర్పడిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి చెప్పుడు మాటలను విని, కాంగ్రెస్ ప్రభుత్వానికి బానిసై చట్టాలను గౌరవించకుండా కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందంటూ బీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన అబద్ధపు అసత్యపు నివేదికలను తెలంగాణ అత్యున్నతమైన న్యాయస్థానం హైకోర్టు గోష్ కమిషన్ నివేదికను నిలిపివేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డికి చెంపపెట్టు లాంటిదని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందని అసత్యాలు ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వనికి తెలంగాణ హైకోర్టు నియమించిన ఘోష్ కమిషన్ ఫేక్ కమిషన్ అని,డొల్ల కమిషన్ అని, తీర్పునివ్వడం యావత్ తెలంగాణ ప్రజలు సాధించిన విజయమని రైతుల విజయమని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎడారిగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కోటి ఎకరాల మాగాన్ని చేయడానికి రైతులను రాజును చేయడానికి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా కాళేశ్వరం, మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ రంగనాయక సాగర్ లాంటి ప్రాజెక్టుల నిర్మాణం చేసి ఎడారిగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని పచ్చని పాడి పంటలతో సస్యశ్యామలం చేసి, రైతులకు రైతుబంధు రైతు బీమా 24 గంటల కరెంటు నాణ్యమైన ఎరువులు విత్తనాలు సరఫరా చేసి రైతులు పండించిన పంటలను గిట్టుబాటు ధరలను కల్పిస్తూ కొనుగోలు చేసి రైతును ఆర్థికంగా బలోపేతం చేసి భారతదేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమంలో నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన నాయకుడు కేసీఆర్ అన్నారు.అలాంటి నాయకునిపై బురద గెలవడానికి కేసీఆర్ కుటుంబాన్ని కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా బద్నాం చేయడానికి రేవంత్ రెడ్డి అబద్ధాలు అసత్యాలు ప్రచారం చేస్తూ కాళేశ్వరం కూలిపోయిందని ప్రజలను మభ్యపెట్టి ప్రజలను మోసం చేసి అధికారాన్ని చేపట్టి చట్టాలను అడ్డం పెట్టుకొని చట్టాల నిర్వీర్యం చేస్తూ కమిషన్ల పేరిట కాలయాపన చేస్తూ అత్యున్నత న్యాయస్థానాలు మొట్టికాయలు పెట్టిన చట్టాల పట్ల గౌరవం లేకుండా వ్యవహరిస్తూ రేవంత్ రెడ్డి అభివృద్ధి ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి అవినీతి అక్రమాలు భూకబ్జాలు బ్లాక్మెయిల్ రాజకీయాలు చేస్తూ తెలంగాణ పరువు ప్రతిష్టను మంట కలుపుతూ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యమేలుతుందని మండిపడ్డారు.కెసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో గడిచిన 10 సంవత్సరాల కాలంలో అనేక ప్రాజెక్టుల నిర్మాణం చేసి తెలంగాణ రైతాంగానికి మండుటెండల్లో సైతం సాగునీరు అందించారన్నారు. అబద్దాల పునాదుల మీద ఏర్పడిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల కాలంలో రెండు ఎకరాలకు కూడా సాగునీరు అందించలేని అసమర్ధ దద్దమ్మ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వమని మండిపడ్డారు.ఇప్పటికైనా రేవంత్ రెడ్డి కళ్ళు తెరిచి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కమిషన్ల పేరిట, దర్యాప్తుల పేరిట కాలయాపన చేయడం మానుకోవాలని హితవ్ పలికారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, వైస్ చైర్మన్ పద్మాబాయి నర్సింగరావు, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మేరా, కౌన్సిలర్లు బొగ్గుల స్వప్న సురేష్,గోలీ మమతా సంతోష్,మామిడి శ్రీధర్, మన్నె రూపా వెంకటేష్, కనకసేన, కోట బాబు, కప్ప మమత సంతోష్ మరికంటి కనకయ్య మాజీ కో ఆప్షన్ ఉమర్, నాయకులు అహ్మద్ హనుమంత్ రెడ్డి స్వామి చారి శివ తదితరులున్నారు

## కాళేశ్వరం విషయంలో కేసీఆర్, హరీష్ రావులకు హైకోర్టులో ఊరట

### -ఇది తెలంగాణ ప్రజల విజయం

### -గజ్వేల్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎన్.సి. సంతోష్

గజ్వేల్:22 ఏప్రిల్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)

కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్,మాజీ మంత్రి హరీష్ రావులకు గౌరవ హైకోర్టులో ఊరట లభించడం పట్ల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్.సి. సంతోష్



హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ విజయం కేవలం పార్టీది మాత్రమే కాదని, మొత్తం తెలంగాణ ప్రజల విజయమని అభివర్ణించారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై స్పందించిన హైకోర్టు,ఈ నివేదిక ఆధారంగా ఎలాంటి తదుపరి చర్యలు తీసుకోవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని గుర్తు చేశారు.పీసీ ఘోష్ కమిషన్ తన విచారణలో ఎలాంటి కనీస నిబంధనలు పాటించలేదని ఆయన విమర్శించారు.2025 జూలైలో ప్రభుత్వం సమర్పించిన ఈ రిపోర్ట్ కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమేనని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, బీఆర్ఎస్ పార్టీపై బురదజల్లేందుకే కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు.రాజకీయ కక్షతో ప్రాజెక్టు ప్రతిష్టను దెబ్బతీయాలని చూస్తే, రాబోయే రోజుల్లో ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారన్నారు. సత్యం ఎప్పుడూ జయిస్తుందని, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తెలంగాణ సాధించిన ప్రగతిని ఎవరూ చెరిపివేయలేరన్నారు.




## ఎర్త్ డే సందర్భంగా బేగంపేట పాఠశాలలో నీటి సంరక్షణపై అవగాహన.

సిద్దిపేట ప్రజాకలం ఏప్రిల్ 22.

బేగంపేట పాఠశాలలో ఎర్త్ డే సందర్భంగా నీటి వినియోగం, ప్లాస్టిక్ నిర్మూలనపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సైన్స్ ఉపాధ్యాయులు దివాకర్, వసంత ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నీటి వృథాను అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలు, ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించేందుకు పాటించాల్సిన మార్గాలపై ఉపన్యాసాలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నీటిని సద్వినియోగం చేసుకొని వృథా చేయకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఇంట్లో అవసరం పూర్తయ్యాక ట్యాప్‌లను వెంటనే మూసివేయాలని, వర్షపు నీటిని ఇంకుడు గుంతల్లోకి మళ్లించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నీరు లేకుంటే జీవజాతి మనుగడకే ముప్పు వాటిల్లుతుందని, భవిష్యత్ తరాల అవసరాల కోసం ఇప్పటి నుంచే నీటి సంరక్షణకు అలవాటు పడాలని పేర్కొన్నారు. అలాగే కరువు కాటకాలను నివారించాలంటే ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంజీవ్, నవీన్, రాములు, నర్సింలు గౌడ్, ప్రభాకర్, కమలాకర్, అమరేందర్, వసంత, సీఆర్పీ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## బైరుని చెరువులో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బైరుని చెరువులో ఒక (పురుషుడి) గుర్తుతెలియని మృతదేహం తేలుతూ లభ్యమైంది. మంగళవారం ఉదయం 09:39 గంటలకు మృతదేహం



గురించి పెట్రోలింగ్ మొబైల్‌కు కాల్ వచ్చింది. వెంటనే పోలీసు సిబ్బంది, మున్సిపల్ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని నీటి నుండి వెలికితీశారు. మృతుడి వయస్సు 30 నుండి 35 సంవత్సరాల మధ్య ఉంటుందని, అతని చర్మం గోధుమ రంగులో ఉంటుందని భావిస్తున్నారు. మృతదేహం వద్ద ఎలాంటి గుర్తింపు పత్రాలు లభించలేదు, స్థానికులు మృతుడిని గుర్తించలేకపోయారు. బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి, తదుపరి చర్యల కోసం మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతుడి గుర్తింపు గురించి సమాచారం తెలిసిన వారు వెంటనే బాచుపల్లి పోలీస్ స్టేషన్‌ను సంప్రదించవలసిందిగా కోరడమైనది. ఫోన్ నెం. 1.8712663169 (బాచుపల్లి పోలీస్ స్టేషన్) 2) 8712568307 (హరీష్, ఎస్ఐ) 3) 08712663160 (ఎస్‌హెచ్ఓ, బాచుపల్లి పోలీస్ స్టేషన్)

## ఆర్టీసీ కార్మికుల సమస్యలు, పరిష్కరించాలని ప్రభుత్వ లివిధానాలపై రౌండ్ టేబుల్ సమావేశం



ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) స్టాఫ్ & వర్కర్స్ ఫెడరేషన్. సీఐటీయూ జీడిమెట్ల డిపో కమిటీ, సిఐటియూ కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం ఈకార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కె గీత జీడిమెట్ల డిపో జేఏసీ కన్వీనర్ రాజు వాజెఖీ సికింద్రాబాద్ రీజియన్ అధ్యక్షులు జి. రవీందర్ రెడ్డి, ఎన్ఎంయు నాయకులు బాబు, సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం నుంచి ఎలాంటి కార్యాచరణ లేకపోవడంతో సమ్మె తథ్యమని స్పష్టమవుతున్నది. ఇదే జరిగితే మంగళవారం అర్ధరాత్రి నుంచే మొదటి డ్యూటీ బస్సులు డిపోలకే పరిమితం కానున్నాయి. ఈలోగా సమ్మెను నిరోధించేందుకు ప్రభుత్వం ఏవైనా చర్యలు చేపడితే తప్ప ఈ నెల 22 నుంచి సమ్మె యధాతథంగా కొనసాగుతుందని సమ్మె గడువు దగ్గరపడుతున్నా ప్రభుత్వం నుంచి చర్చల ఊసే లేకపోవడంపై ఆర్టీసీ కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ తీసుకోకపోతే కచ్చితంగా సమ్మె జరుగుతుందని తేల్చిచెప్తున్నారు. 2025 మే 6న సమ్మెకు దిగనున్నట్టు ప్రకటించిన ఆర్టీసీ కార్మిక సంఘాలతో ప్రభుత్వం చర్చలు జరిపి, సమ్మెకు వెళ్లకుండా నివారించింది. ఇప్పుడు ప్రభుత్వం. సమ్మె నివారణకు ఆర్టీసీ కార్మికుల డిమాండ్లపై ఎలాంటి చర్చలు జరపకపోవడం వలన ప్రభుత్వమే ఆర్టీసీ కార్మికులను సమ్మెకు వెళ్లే దిశగా ప్రోత్సహిస్తుందని ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ భావిస్తున్నదనీ సమ్మెకు వెళ్తున్న కార్మికులపై ఇప్పటికే డిపోల్లో అధికారులు ఆంక్షలు విధించి డిపో పరిసరాల్లో ఉన్న కార్మికులను ఫోటోలు తీయించి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని. డిపో డిఎంల ఆంక్షలకు భయపడకుండా ఆర్టీసీ కార్మికులు సమ్మెకు తరలి రావాలన్నారు. కార్మికులు ఐక్యతతో పోడాడితే ఆర్టీసీలో ఇదే చివరి సమ్మె అవుతుందన్నారు

సమ్మెకు కలిసి వస్తామన్న ఇతర సంఘాలు

దీర్ఘకాలం నుంచి అపరిష్కృతంగా ఉన్న ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి ఎన్నో వినతులు సమర్పించినా స్పందన లేకపోవడంతో తాము సైతం సమ్మెకు కలిసి వస్తామని జేఏసీలో లేని కార్మిక సంఘాల నేతలు ప్రకటించారు. ఈ మేరకు సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. తమ కార్యాచరణ ప్రకటించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతోపాటు యూనియన్ల పునరుద్ధరించాలని, 2021, 2025 వేతన సవరణ, 2017 పీఆర్సీ బకాయిలు, రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు సహా అన్ని సమస్యలను మంగళవారం మధ్యాహ్నంలోగా పరిష్కరించాలని ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు. లేనిపక్షంలో 22 నుంచి జరిగే సమ్మెకు తాము కూడా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారనీ అన్నారు. ఈకార్యక్రమంలో జీడిమెట్ల డిపో జేఏసీ నాయకులు గోవర్ధన్, కనకయ్య, IFTU నాయకురాలు పద్మ, కే.శీను, భాష, తిమ్మప్ప, కరుణాకర్, దుర్గానాయక్ రావుల స్వాతి




## రోడ్లను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

### :ఉపకమిషనర్ రామేశ్వరరావు

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) ఫుట్పాట్లను రోడ్లను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని గాజులరామారం ఉప కమిషనర్ శ్రీపాద రామేశ్వరరావు హెచ్చరించారు. మంగళవారం గాజులరామారం సర్కిల్ పరిధిలోని బాచుపల్లి రహదారి ఫుట్ పాత్ పైన ఉన్న ఆక్రమణలను సిఎంసి కమిషనర్ ఆదేశాల మేరకు అధికారులు కూల్చివేతలు చేపట్టారు. అట్టి నిర్మాణాలను తొలగిచాలని ఎన్ని సార్లు చెప్పిన వినకపోవడంతో అధికారులు కూల్చివేతలు నిర్వహించారు. సర్కిల్ పరిధిలో రహదారులపై అక్రమ ఆక్రమణలు చేసినచో చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది, ఫ్లూా మచెందర్, సిబ్బంది పాల్గొన్నారు.

# నిబంధనల మేరకే కో ఆప్షన్ ఎన్నిక

### - మిడిమిడి జ్ఞానంతో నాయకులు అపహాస్యం కావద్దు
### - మెట్ పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఏప్రిల్ 22(ప్రజా కలం) నిబంధనల మేరకే కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక ప్రక్రియకు నోటిఫికేషన్ జారీ చేయడం అయినదని మెట్పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ వెల్లడించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కో ఆప్షన్ ఎన్నిక కోసం ప్రత్యేక సమావేశం ఎజెండా పై వచ్చిన ఆరోపణలు నిరాధారణమైనవన్నారు. వ్యక్తిగత కక్ష, రాజకీయ దురుద్దేశంతో చేస్తున్నట్లు మండిపడ్డారు.తెలంగాణ మున్సిపల్ యాక్ట్ ప్రకారం 2019 చాప్టర్ 2 సెక్షన్ 23 (1)(బి) ప్రకారం మున్సిపల్ ఎజెండా తయారు చేసే పూర్తి అధికారాలు చైర్పర్సన్ కు ఉందన్నారు.తెలంగాణ ప్రభుత్వం ఎన్నిక కోసం ప్రత్యేకంగా జారీ చేసిన సర్క్యులర్ కాలం నెంబర్ 4 లో సంపూర్ణంగా సమావేశాలు నిర్వహించే అధికారం చైర్పర్సన్ కున్నట్టు స్పష్టంగా ఉందన్నారు.

అవగాహన లేక మిడిమిడి జ్ఞానంతో కొందరు ఆరోపణలు చేయడం సరి కాదని అన్నారు. సోషల్ మీడియాలో ఆరోపణలు నిరాధారమైనవని, చౌకబారు విమర్శలతో ప్రజల్లో అపహాస్యం కావద్దని నాయకులకు హితవు పలికారు. పట్టణ అభివృద్ధి విషయంలో



పార్టీలకు అతీతంగా కౌన్సిలర్లు అభివృద్ధిపై చర్చించుకుంటూ పట్టణ అభివృద్ధి పై దృష్టి సాధిస్తే చైర్మన్ పై ఆరోపణ చేయడం తగదన్నారు. కో ఆప్షన్ ఎన్నిక వాయిదా పడుతుందని ఆరోపణలు చేయడం తప్పని, యధావిధిగా కో ఆప్షన్ ఎన్నికల చట్ట ప్రకారమే జరుగుతాయన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు బత్తుల నరేష్, పందిరి రమేష్, రెబ్బాస్ మహేష్, గుడికందుల అజయ్, మాసుల ప్రవీణ్, నునుగొండ నరేష్, నాయకులు ముఖిమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుడి వినూత్న నిరసన

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 22:

నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మున్సిపాలిటీ పరిధిలో ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారం కాకపోవడంపై నిరసనలు మరింత



ఉధృతమవుతున్నాయి. ఆర్మూర్ ఆర్టీసీ డిపోకు చెందిన ఒక కార్మికుడు వినూత్నంగా నిరసన చేపట్టి అందరి దృష్టిని ఆకర్షించారు. ప్రజలకు,ప్రైవేట్ వాహన యజమానులకు దండం పెడుతూ,తమ సమస్యలను పరిష్కరించాలంటూ ఆయన వేడుకున్నారు. చాలా సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. "మాకు న్యాయం చేయండి,మా కష్టాలను గుర్తించండి" అంటూ భావోద్వేగానికి లోనైన ఆ కార్మికుడు,ధర్నా ద్వారా తమ గొంతును వినిపించడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారగా,ఆర్టీసీ కార్మికుల ఆవేదనపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఉపాధి హామీ పనుల పరిశీలన

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 22:

నిజామాబాద్ జిల్లా కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని




నాగపూర్ గ్రామంలో మంజీర చెరువు పరిసరాల్లో జరుగుతున్న ఈజీఎస్ (ఉపాధి హామీ) పనులను ఎంపీడీవో రాజా శ్రీనివాస్ పరిశీలించారు. పనుల పురోగతి, నాణ్యతపై ఆయన సిబ్బందికి సూచనలు ఇచ్చారు. కార్మికులకు అందుతున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకుని, పనులను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కప్పదండి అశోక్ ఉన్నారు.

## సంగారెడ్డి జిల్లా నూతన అదనపు ఎస్పీ గా భాధ్యతలు స్వీకరించిన చైతన్య రెడ్డి

**-మర్యాదపూర్వకంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ను కలిపి పుష్పగుచ్ఛం అందజేశారు.**

సంగారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 22.(ప్రజా కలం): సంగారెడ్డి జిల్లా నూతన అదనపు ఎస్పీ (అడ్మిన్)గా చైతన్య రెడ్డి, బుధవారం నాడు బాధ్యతలు



స్వీకరించారు. అనంతరం మర్యాదపూర్వకంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. చైతన్య రెడ్డి, ఐపిఎస్., 2022 బ్యాచ్‌కు చెందిన అధికారి. గతంలో కామారెడ్డి జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్)గా విధులు నిర్వహించారు. ప్రస్తుతం సంగారెడ్డి జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్)గా బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. సంగారెడ్డి జిల్లా ప్రజల శాంతి భద్రతల పరిరక్షణలో ఏళ్ల వేళల అందుబాటులో ఉంటానని తెలిపారు.

## అమీన్‌పూర్, బీరంగూడ డివిజన్లలో ప్రజల ఇబ్బందులను వివరించి సిఎంసి కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించిన కాట శ్రీనివాస్ గౌడ్

పటాన్ చేరు ఏప్రిల్ 22 (ప్రజా కలం) ప్రతినిధి

పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్



కమిషనర్ ని కలిసి 271–అమీన్‌పూర్ మరియు 270–బీరంగూడ డివిజన్ల పరిధిలోని పలు కాలనీలలో నెలకొన్న ప్రధాన సమస్యలను వివరించారు కాలనీలలో ముఖ్యంగా స్ట్రీట్ లైట్లు సక్రమంగా లేకపోవడం, డ్రైనేజ్ వ్యవస్థ దెబ్బతినడం, రహదారులు అధ్వానంగా మారడం వంటి సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు ఈ ప్రధాన సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాల్సిందిగా కోరుతూ కమిషనర్ కి వినతిపత్రం అందజేశారు.

# సంగారెడ్డి జిల్లాలో ఆర్టీసీ కార్మికులు సమ్మెను శాంతియుతంగా నిర్వహించుకోవాలి.

**-బస్సులు, ప్రభుత్వ ఆస్తులపై దాడులు చేస్తే సహించేది లేదు.**

**అట్టి వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవు..**

**-చట్టానికి లోబడి నడుచుకోవాలి.... జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్..**

సంగారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 22 ( ప్రజా కలం): రాష్ట్రంలో జరుగుతున్న ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట భద్రత చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. సమ్మె పూర్తిగా శాంతియుత వాతావరణంలోనే నిర్వహించుకోవాలని, కార్మికులు తమ వినతులను సంబంధిత ఉన్నతాధికారులకు తెలియజేయాలే కానీ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదు అన్నారు.

సమ్మె కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు మరియు అత్యవసర సేవలు వినియోగించే ప్రజలు ఇబ్బంది పడకుండా ట్రాఫిక్ మరియు రవాణా వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎస్పీ పేర్కొన్నారు.

ప్రైవేట్ డ్రైవర్లు తాత్కాలికంగా విధుల్లోకి వచ్చినా, ఆర్టీసీ డ్రైవర్లు తిరిగి విధుల్లో చేరినా, వారికి ఎటువంటి బెదిరింపులు లేకుండా పూర్తి భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఆర్టీసీ బస్సులు నడపడానికి అర్హత కలిగిన డ్రైవర్లు ముందుకు రావాలని సూచించారు. ఆసక్తి ఉన్న డ్రైవర్లు జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్ 8712656739కు సమాచారం ఇవ్వాలని కోరారు.

ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆస్తులకు నష్టం కలిగించినా, అధికారులపై దాడులకు పాల్పడినా, అలాంటి వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బస్సులు మరియు ఇతర ప్రభుత్వ ఆస్తులపై దాడులు చేసి సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అందరూ చట్టానికి లోబడి వ్యవహరించాలని సూచించారు.




సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం, వదంతులు వ్యాప్తి చేసే వారిపై కూడా జిల్లా పోలీసు కార్యాలయం నుండి పర్యవేక్షణ కొనసాగుతోందని, అట్టి వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమ్మెలో పాల్గొనే కార్మికులు మరియు ప్రజలు పరస్పర గౌరవంతో వ్యవహరించి, ఎలాంటి ఉద్రిక్తతలకు తావు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజల శాంతి భద్రతలను కాపాడటంలో పోలీస్ శాఖకు సహకరించాలని, ఎక్కడైనా అనుమానాస్పద పరిస్థితులు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు.

# నిద్రపోతున్న హిందువులారా మేల్కోండి

- ప్రతి ఒక్కరికి హిందువులంటే చులకనగా మారింది
- సమయం వచ్చినప్పుడు హిందువుల సత్తా ఏమిటో చూపించాలి
- భారతదేశం హిందూదేశం ఈ దేశం హిందూ గడ్డ
- మన సనాతన ధర్మ కోసం మన ప్రాణం పోయినా ముందుకు సాగాలి
- రావిరాల గ్రామంలో హిందూ సమ్మేళన కార్యక్రమాం విజయవంతం
- ముఖ్యఅతిథిగా ఆదిత్య పరాశ్రీ స్వామీజీ
- మహిళా వక్త సేవిక స్వామికి సికింద్రాబాద్ విభాగ కార్యవాహిక విజయలక్ష్మి
- రావిరాల గ్రామంలో ఒక్కటైన హిందూ బంధువులు



మహేశ్వరం, ఏప్రిల్ 22,(ప్రజా కలం)

నిద్రపోతున్న హిందువులారా మేల్కోండి ఇందు సనాతన ధర్మం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శ్రీ శ్రీ శ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామీజీ అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ జిహెచ్ఎంసి రావిరాల గ్రామంలో మంగళవారం సాయంత్రం హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించరు. ఈ సందర్భంగా ఆదిత్య పరాశ్రీ స్వామీజీ మాట్లాడుతూ భారతదేశంలోని హిందువులకు హిందూ ధర్మం ఆత్మ అని దానిపై ప్రజలందరికీ అవగాహన కల్పించడంతోపాటు ఐక్యతను పెంపొందించడం కోసం హిందూ సమ్మేళనాన్ని నిర్వహించం అని నిర్వాహకులు తెలిపారు. పార్టీలకు,కులాలకు అతితంగా హిందువులు అందరు కలిసి సభలో పాల్గొన్నారు. గడప లోపల కులం గడప దాటితే హిందువలం అనే నినాదం తొ ముందుకు తీసుకెళ్లారు. కార్యక్రమనికి చిన్నలు,పెద్దలు,మహిళలు గ్రామం నలుమూలల ఉన్న జన్నాయిగూడ,దేవేంద్రనగర్ కాలనీ, సర్దారనగర్, ఇతర గ్రామల నుండి హిందులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలోని 25 యువజన సంఘాలు వారి వారి ప్రత్యేక నృత్యాలతో, ఆట పాటల తొ ప్రాంగనానికి తరలి వచ్చారు. మహిళలు బోనాలు, బతుకమ్మలతో విచ్చేసారు.

ఈ సభలో స్వామిజి మాట్లాడుతూ హిందువలం ఐకమత్యంతొ ఉండాలి కులం, జాతి,రాజకీయం అనే బేదాలతో విడిపోకుండా ఒక తల్లి బిడ్డల్ల ఉండాలి అని అన్నారు. భారతదేశం లో ఎక్కువ శాతం హిందువలం ఉన్నాము హిందు చరిత్రను అందరికి చెప్పవలసిన బాధ్యత మన అందరిది హిందు ధర్మాన్ని రక్షించాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో రావిరాల గ్రామం లోని అన్ని యువజన సంఘాలు గ్రామం నలుమూలల ఉన్న గ్రామాలు అన్ని రాజకీయ నాయకులు యువకులు చిన్నలు పెద్దలు పాల్గొని సభను విజయవంతం చేసారు. రావిరాల గ్రామంలో నిర్వహించిన హిందూ సమ్మేళన కార్యక్రమానికి హిందూ బంధువులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయడం జరిగింది.

# వడ్డేపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

**సర్పంచ్ రేణుక రాజా గౌడ్ ఆధ్వర్యంలో విజన్ తెలంగాణ ఫౌండేషన్ సేవలు.**

సిద్దిపేట ప్రజాకలం ఏప్రిల్ 22.

వడ్డేపల్లి గ్రామంలో సర్పంచ్ రేణుక రాజా గౌడ్ ఆధ్వర్యంలో మేడ్చల్ విజన్ తెలంగాణ ఫౌండేషన్ వారు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్య సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మర్యాల స్వామి, వార్డ్ సభ్యుడు కరుణాకర్, గ్రామ సెక్రెటరీ యాదగిరి, వైద్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై శిబిరాన్ని వినియోగించుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని గ్రామ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు.





## దుకాణాల్లో ఆ రెండు చెత్తబుట్టలు తప్పనిసరి!

**- వ్యాపారులూ.. పారిశుద్ధ్య నిబంధనలు పాటించండి!**

నిజాంపేట్, ఏప్రిల్ 22 (ప్రజా కలం): నిజాంపేట్ మున్సిపల్ సర్కిల్ పరిధిలోని ప్రతి దుకాణంలోనూ పరిశుభ్రత నిబంధనలు విధిగా పాటించాలని అధికారులు స్పష్టం చేశారు. డిప్యూటీ కమిషనర్ సబీర్ అలీ ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది స్థానిక వ్యాపార, దుకాణాల సముదాయాల వద్ద విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రతలో భాగంగా తడి, పొడి చెత్తను వేరుచేసేందుకు వీలుగా ప్రతి వ్యాపారి తమ దుకాణాల్లో తప్పనిసరిగా నీలం, ఆకుపచ్చ రంగు చెత్తబుట్టలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే, నిబంధనల ప్రకారం ప్రతి దుకాణంలోనూ వ్యాపార లైసెన్స్ (ట్రేడ్ లైసెన్స్) సర్టిఫికేట్‌ను అందరికీ స్పష్టంగా కనిపించేలా గోడకు అతికించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ నిబంధనలు పాటిస్తూ అధికారులకు సహకరించాలని వారు కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఏఎంసీ జయరాజ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి - సిఐటియు మద్దతు

గజ్వేల్:22 ఏప్రిల్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

ఆర్టీసీ ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్లకు పరిష్కారం కోసం చేస్తున్న సమ్మె కు సిఐటియు మద్దతు పలికింది గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో ముందు సమ్మె చేస్తున్న శిబిరానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బండ స్వామి,జిల్లా కమిటీ



సభ్యులు రంగారెడ్డి కూడిన నాయకత్వ బృందం మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఆర్టీసీ ఉద్యోగుల సమ్మె చేస్తున్న సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగుల న్యాయపరమైన సమస్యలు పరిష్కారిస్తామని,పెండింగ్ పిఆర్సి డిఏలు ఇస్తామని,కార్మిక సంఘాలను గుర్తిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో కూడా పెట్టి రెండున్నర సంవత్సరాలు దాటిన కనీసం పట్టనట్లు ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అంటూనే కనీస పరమైన సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తూ ఉద్యోగులపై పని ఒత్తిడి పెంచి 12 నుండి 14 గంటల పని భారం పెంచి మానసిక వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు,కారణాలు లేకుండానే, సమగ్రంగా విచారణ జరిపించకుండా అనేక మంది ఉద్యోగులను సస్పెండ్ చేస్తూ కుటుంబాలను ఇబ్బందులకు గురిచేసిందని అన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేనిచో సిఐటియూ ఆధ్వర్యంలో ప్రత్యక్ష కార్యచరణ చేపడతామని హెచ్చరించారు.

## రింగ్ రొడ్డు బాధితుడు రైతు రామచంద్రం కి భూమికి భూమివ్వాలి-బిడిబిఎఫ్ డిమాండ్

**-డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి.**

గజ్వేల్:22 ఏప్రిల్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ చుట్టూ రింగ్ రొడ్డు అనుసందానానికి కాసమైన రామచంద్రం భూమికొల్పోతుండటం వలన అయనను బుధవారం బాధిత రైతును డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి కలిసి ధైర్యంగా ఉండాలని 2013 భూసేకరణ చట్టం ప్రకారం భూమికి భూమి ఉవ్వడం కొసం ఉద్యమించే పక్రియలో డిబిఎఫ్ అండగా ఉంటందని తెలిపారు. కాసమైన రామచంద్రం గతంలో కస్తూర్బా పాఠశాల కోసం భూమినిచ్చాడు. ఇప్పుడు ఉన్న భూమి రింగ్ రొడ్డుకు పొతే బతికే పరిస్థితిలేదని రామచంద్రం ఆవేదన వ్యక్తం చేశారన్నారు. భూమికి భూమి అది కుడా ఇక్కడ ఎంత వాల్యూవుందో అంతే వాల్యూవున్న భూమి ఇస్తేనే రైతుకు న్యాయం జరిగే పరిస్థితున్నదన్నారు. తన భూమిలో కూరగాయల పంటలు పండించుకుంటూ బతుకుతున్న కుటుంబం ఉన్న భూమి రింగ్ రొడ్డు రూపంలో కొల్పొతే బతికేపరిస్థిలేదన్నారు. విరికి జీవన అధారం భూమే గనుక ప్రభుత్వం స్పందించి భూ సేకరణ చట్టం 2013 ప్రకారం రైతుకు భూమికి,భూమివ్వాలని దళిత బహుజన ఫ్రంట్ తరుపున ప్రభుత్వాన్ని డిమండ్ చేశారు.



# భానుడి భగభగలు

- మనుషుల విలవిలలు...
- అధిక ఉష్ణోగ్రతలతో ప్రతాపం చూపిస్తున్న సూర్యుడు
- ప్రతిరోజు 42 డిగ్రీలపైనే ఉష్ణోగ్రతల నమోదు
- వడదెబ్బకు పిట్టల్లా రాలుతున్న ప్రజలు
- వడదెబ్బకు గురై కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలో రైతు మృతి
- ఉదయం 10 దాటితే బయటకు రావద్దు అంటున్న వైద్యులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 ప్రజా కలం :**
ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతుంది. వాతావరణ శాఖ హెచ్చరికలు కూడా భయపెడుతున్నాయి. రెండు రోజులు పాటు తెలంగాణ లో చిరుజల్లులు పడతాయని వాతావరణ శాఖ వెల్లడించడంతో మరింత ఆందోళన పెరిగింది. ఎందుకంటే వర్షం కురిసిందన్న ఆనందం కన్నా ఆ తర్వాత ఎండల తీవ్రత ఎంత తీవ్రంగా ఉంటుందన్న భయమే నిద్రపోనివ్వడం లేదు. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో 44 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు దాటుతున్నాయి. హైదరాబాద్ వంటి నగరంలోనూ గతంలో ఎప్పుడూ లేని విధంగా ఉక్కపోతతో పాటు గరిష్టంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో గత కొన్ని రోజులుగా 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

ఉదయం ఎనిమిది గంటలు దాటిందంటే రోడ్డు మీదకు రావాలంటే జనాలు భయపడుతున్నారు. దీంతో ఆలయాలు, షాపింగ్ మాల్స్, వస్త్ర దుకాణాలు, జ్యుయలరీ షాపులు ఇలా ఒకటేమిటి అన్నీ బోసి పోయి కనిపిస్తున్నాయి. అంత అవసరమైతే రాత్రి వేళ షాపింగ్ కు, దైవ దర్శనానికి వెళ్లాలని భావిస్తున్నారు. మరొక వైపు కరెంట్ కోతలు కూడా తీవ్ర ఇబ్బంది పెడుతున్నాయి. ఇంట్లో ఉండి సేదతీరుదాం అనుకున్న వాళ్లు కూడా చెమటతో ఇబ్బంది పడుతున్నారు. ఉక్కపోతతో ఇంట్లో ఉండలేక, ఎండ వేడిమికి బయటకు వెళ్లలేక సతమతమవతున్నారు. మరో వైపు ఇప్పటికే అగ్ని ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు తోడు నిప్పు రవ్వ పడితే చాలు మాడి మసైపోతున్నాయి. దీంతో అగ్నిమాపక సిబ్బంది కూడా ఏ సమయంలోనైనా కాల్ వస్తుందని భావించి అప్రమత్తతో ఉంటున్నారు. హైదరాబాద్ లోనే వరసగా జరుగుతున్న అగ్ని ప్రమాదాలు ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఎండాకాలంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అగ్నిమాపక సిబ్బంది సూచిస్తున్నారు. ఏసీలు సర్వీసింగ్ చేయించు కోకుండా వినియోగించవద్దని చెబుతున్నారు. గ్యాస్ సిలిండర్ తో నూ జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. రిఫ్రిజిరేటర్, ఏసీ వంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు ఖచ్చితంగా ఇన్వెర్టర్లను వినియోగించాలని చెబుతున్నారు. ఇలా అనేక రకాలుగా ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలోని అడవి లింగాల గ్రామానికి చెందిన రాములు అనే రైతు శుక్రవారం వడదెబ్బకు గురై మృతి చెందాడు.



నిర్మానుషంగా ఎల్లారెడ్డి పట్టణంలోని ప్రధాన రహదారి.

వడదెబ్బతో కలిగే ఇబ్బందులు ..
ప్రస్తుత వేసవిలో కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు తగ్గడం లేదు. దీంతో ప్రజలు వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉంది. వడదెబ్బకు గురవడం వల్ల మనిషిలో ఏర్పడే లక్షణాలు ఏంటో తెలుసుకుందాం...

1.గొంతు తడారిపోవడం, కళ్ళు తిరగడం, కళ్ళు ఎర్రబడటం, మూత్రం పసుపురంగులో రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

2.ఉక్కపోతతో పాటు తరచూ చెమట పట్టడం వల్ల శరీరంలోని నీటి పరిమాణం, ఉప్పు శాతం తగ్గిపోతాయి.

3.శరీరంలో నీటి శాతం, ఎలక్ట్రోలైట్స్ తగ్గిపోవడం తీవ్ర పరిణామాలకు దారితీస్తుంది. దీన్నే డీహైడ్రేషన్ అంటారు.

4.డీహైడ్రేషన్ తీవ్రత పెరిగితే, అది మరణానికి కూడా దారి తీయవచ్చని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

5. తేలికపాటి దుస్తులు ధరించడంతో పాటు బిర్యానీ వంటి మసాలా కలిసే ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి.

**వేసవి కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు...**
సహజంగా మనిషి రోజుకు 7-8 లీటర్ల నీరు తాగాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. నీరసంగా అనిపిస్తే.. కొబ్బరి నీరు, నిమ్మకాయ నీళ్లు, పంచదార, ఉప్పు కలిపిన నీళ్లు తాగితే వెంటనే ఉపసమనం లభిస్తుందని వైద్యులు చెబుతున్నారు. ఎండలో బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు, మంచినీళ్ల బాటిల్, తలకు క్యాప్ ధరించాలి. రోజు పండ్ల రసాలు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, రాగిజావా తదితర తీసుకోవడం మంచిది. సాధ్యమైనంత వరకు ఉదయం 10 గంటలలోపు, సాయంత్రం 5 గంటల తర్వాతే బయట పనులు చక్కబెట్టుకోవడం ఉత్తమం. బయటకు వెళ్లినప్పుడు సాధ్యమైనంత వరకు ఎక్కువ నీరు తాగాలి. తేలికగా జీర్ణమయ్యే ఆహారంతో పాటు పండ్ల రసాలు ఎక్కువగా తీసుకోవాలి. ఉక్కపోతకు శరీరంపై చెమటపొక్కులు వచ్చే అవకాశం ఉంది. వీటిని గిల్లడం వల్ల ఇన్ఫెక్షన్‌కు గురయ్యే ప్రమాదం ఉంది. జీన్స్ లాంటి దుస్తులు కాకుండా తెల్లని కాటన్ వస్త్రాలు ధరించడం ద్వారా శరీరానికి గాలి సోకుతుంది. చెమట పొక్కుల సమస్య ఉండదు. రోజు రెండుసార్లు స్నానం చేయాలి. తోలుతో చేసిన చెప్పులు వేసుకోవాలి. బిర్యానీలు, మాంసాహారం, శరీరానికి వేడి చేసే మసాల దినుసులు, కారం ఎక్కువగా ఉండే పచ్చళ్ళు, వేపుడు పదార్థాలు తినకూడదు. నూనే తక్కువగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవడం మంచిది. అన్నం తిన్నాక చివరలో తప్పక మజ్జిగ అన్నం తినాలి. ఎక్కువ వేడి చేసిన వారు రోజు మూడు టీ స్పూన్‌ల సబ్జా గింజలను నానబెట్టుకుని తినాలి. గాజు గ్లాసులో మూడు వంతుల నీళ్ళను పోసి అందులో ఒక టీ స్పూన్ జీలకర్ర, కొంచం ఖండ శక్కర (మిశ్రి ) వేసి ఉదయం నానబెట్టి మధ్యాహ్నం మూడు గంటల తర్వాత ఆ నీటిని క్రమం తప్పకుండా త్రాగితే మంచి ఫలితాలు వస్తాయి. శరీరంలో ఉన్న అధిక వేడిని ఇది నివారిస్తుంది. ఉదయాన్నే కలబంద గుజ్జును సన్నగా తరుగుకుని తినడం వల్ల ఒంట్లో వేడి తగ్గుతుంది. నేరుగా తినలేని వారు రుచి కోసం కొంచెం చక్కర కలుపుకుని తినవచ్చు.



డాక్టర్ రవీంద్ర మోహన్, ఎంబిబిఎస్



వడదెబ్బకు గురై మృతి చెందిన రైతు రాములు.

## ఆర్టీసీ సమ్మెతో ప్రయివేట్ వాహనాలకు పండగ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 ప్రజా కలం : కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఆర్టీసీ బస్టాండ్ ల వద్ద సమ్మె కారణంగా బస్సులు నడవకపోవడంతో ప్రైవేట్ వాహనాలు అక్కడ తిష్ట వేసాయి. సమ్మె ప్రభావంతో బస్సులు నిలిచిపోవడం వల్ల వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన



ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లా కేంద్రం నుండి మండలాలకు, ఎల్లారెడ్డి, హైదరాబాద్, కామారెడ్డి, మెదక్, బాన్సువాడ, పిట్లం, నిజాంసాగర్ వంటి ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాలకు ప్రజలు వారి వారి పనుల నిమిత్తం నిత్యం ప్రయాణాలు కొనసాగిస్తుంటారు. అయితే ఆర్టీసీ సమ్మె కారణంగా బస్సులు నడవకపోవడంతో ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన వారు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ఆటోలు, జీపులు, తుఫాన్లు, కార్లు వంటి ఇతర వాహనాల్లో ప్రయాణిస్తున్నారు. కాగా ప్రయాణికుల అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రైవేట్ వాహనాల యజమానులు కిక్కిరిసి కూర్చోబెడుతు న్నారని, రేట్లు కూడా పెంచేశారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఏదేమైనా ఆర్టీసీ సమ్మె ప్రయివేట్ వాహనాల యజమానులకు పండగ లా మారింది.

## తిమ్మాపూర్ లో పిపిసిని పరిశీలించిన ఏడిఆర్డిఓ విజయలక్ష్మి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 ప్రజా కలం : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని బుధవారం అడిషనల్ డిఆర్డిఓ విజయలక్ష్మి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన





కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని సూచించారు. రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని సెంటర్ ఇన్చార్జికి ఆమె ఆదేశాలు జారీ చేశారు. అలాగే కాంటా అయిన తర్వాత రైతులకు త్వరితగతిన వారి ఖాతాలో డబ్బులు పడేలా చూడాలన్నారు. ఆమె వెంట డిపిఎం మార్కెటింగ్ సాయిలు, డిపిఎమ్ ఐబి శ్రీనివాస్, ఐకేపి ఎపిఎం రామ్ నారాయణ గౌడ్, స్థానిక సెంటర్ ఇన్చార్జ్, తదితరులు ఉన్నారు.

స్కూల్ యూనిఫామ్ కుట్టు శిక్షణ శిబిరం ప్రారంభం....
ఎల్లారెడ్డి పట్టణంలో బుధవారం విద్యార్థులకు నాణ్యమైన స్కూల్ యూనిఫాంలో కుట్టేందుకు డ్వాక్రా మహిళలకు నిర్వహించే శిక్షణ శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ శిక్షణ శిబిరంలో ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట, లింగంపేట్, నిజాంసాగర్ మండలాలకు సంబంధించి ఒక్కో మండలానికి 40 మంది చొప్పున, ఒక బ్యాచ్కు నాలుగు రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిపిఎం నాన్ ఫామ్ సాయిలు, డిపిఎం ఐబి శ్రీనివాస్, ఏపిఎం రామ్ నారాయణ గౌడ్, మండల సమాఖ్య అధ్యక్షురాలు పావని, టీజీ ఏపీ ప్రోడక్టివిటీ కౌన్సిల్ కోఆర్డినేటర్ సాయిలు, ఇన్స్ట్రక్టర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

## లక్ష్మాపూర్ పిపిసిలో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం...

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 ప్రజా కలం : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో బుధవారం నుండి ధాన్యం కొనుగోలు ప్రారంభమైనట్లు సొసైటీ సీఈఓ విశ్వనాథం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన దాన్యము తేమ శాతాన్ని పరిశీలించి, రైతులకు పలు సూచనలు, సెంటర్ ఇన్చార్జిలకు ఆదేశాలు జారీ చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సెంటర్లో అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాల న్నారు. కాంట చేసిన బస్తాలను వెంటనే లారీలోకి ఎక్కించి రైస్ మిల్లులకు తరలించాలన్నారు. ఆయన వెంట గ్రామ పెద్దలు నాయక సాయిలు, సెంటర్ ఇన్చార్జి, రైతులు ఉన్నారు.



# కామారెడ్డి బస్ డిపో వద్ద ఉద్రిక్తత

- అద్దె బస్సు టైర్లలో గాలి తీసిన జేఏసీ నాయకులు
- పోలీసుల ఆగ్రహం, జేఏసీ నేతల మద్దతుదారుల అరెస్ట్
- ఆర్ డి ఓ జోక్యం, పోలీసు బందోబస్తు మధ్య కదిలిన బస్సులు
- సమ్మెతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న విద్యార్థులు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 ప్రజా కలం : తెలంగాణ వ్యాప్తంగా ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో బుధవారం ఉదయం నుంచి బస్ డిపోలలోని బస్సులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఈ క్రమంలో కామారెడ్డి బస్ డిపో వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. నిజాంసాగర్ వైపు వెళ్లడానికి డిపో నుంచి అద్దె బస్సును బయటకు తీయగా ఆర్టీసీ జేఏసీ నాయకులు అడ్డుకొని బస్సు టైర్లలో గాలి తీసేశారు.

పోలీస్ వహారాలో ప్రైవేట్ డ్రైవర్ సాయి రెడ్డి అద్దె బస్సును బస్టాండ్ నుండి బయటకు తీసేందుకు ప్రయత్నించారు. ఈ విషయం తెలుసుకున్న ఆర్టీసీ జేఏసీ నాయకులు, కార్మికులు వెంటనే అక్కడికి చేరుకొని బస్సును అడ్డగించారు. సమ్మెను విఫలం చేసే కుట్ర అని ఆరోపిస్తూ బస్సు టైర్లలో గాలి తీసేశారు. ప్రైవేట్ డ్రైవర్ పై ఆగ్రహం వ్యక్తం చేయ డంతో బస్టాండ్లో కొద్దిసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలీసులు జోక్యం చేసుకొని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

ఆర్టీసీ కార్మికులకు మద్దతుగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు సమ్మెలో కూర్చున్నా రు. దీంతో పోలీసులు వారిని అరెస్టు చేయడానికి ప్రయత్నించగా కార్మికులు అడ్డుకున్నారు. సమ్మెకు మద్దతు ఇస్తే ఎలా అరెస్టు చేస్తారని జేఏసీ నాయకులు ప్రశ్నించడంతో పోలీసులు, కార్మికుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో ఓ డ్రైవర్ను పోలీసులు బురదలోకి తోసేయడంతో ఆ ఘటన ను వీడియో తీస్తున్న వ్యక్తి ఫోన్ లాక్కున్నారని కార్మిక నాయకులు ఆరోపించారు. తమ సమ్మెకు మద్దతు తెలిపిన వారిని అరెస్టు చేసినందుకు పోలీసుల తీరును నిరసిస్తూ ఆర్టీసీ కార్మికులు, జేఏసీ నాయకులు బస్టాండ్ వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికులు మాట్లాడుతూ.... తమకు మద్దతుగా సమ్మెలో కూర్చున్న వారిని అరెస్టు చేయడం సరికాద న్నారు. ఇది తమ సమ్మెను నిర్వీర్యం చేసే కుట్రని విమర్శించారు. ఎన్ని అడ్డంకులు సృష్టించిన 32 డిమాండ్లు పరిష్కరించే వరకు తమ సమ్మె కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ క్రమంలో స్థానిక ఆర్డిఓ గిరి జోక్యం చేసుకొని ధర్నా చేస్తున్న కార్మికుల వద్దకు వచ్చి మాట్లాడారు. బస్సులు నడవక పోవడం వల్ల అనారోగ్యంతో బాధపడుతున్న రోగులు, సాధారణ ప్రజలు, పరీక్షలు రాసే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దారికి అడ్డుతప్పుకోవాలని ఆయన సూ చించారు. సమ్మెను యధావిధిగా కొనసాగించడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆర్డిఓ తెలిపారు. అయితే కార్మికులు దీనికి ఒప్పుకోలేదు. బస్సులకు దారి ఇచ్చిన తర్వాత తాము సమ్మె చేయడంలో అర్థం లేదని, దారి ఇవ్వాలనే ఉద్దేశం ఉంటే డ్యూటీలోనే ఉండే వాళ్ళమని తేల్చి చెప్పారు.

తమ బాధను, డిమాండ్లను ప్రభుత్వానికి నివేదించాలని ఆర్డీవోను వారు కోరారు. ఆర్టీసీ కార్మికులు తమ డిమాండ్ల సాధన కోసం సమ్మె చేయడంతో ఎక్కడి డిపోలోని బస్సులు అక్కడే నిలిచిపోయాయి. దీంతో ఓపెన్ టెన్త్, ఇంటర్, డిగ్రీ పరీక్షలు రాస్తున్న పలువురు విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

బస్సులు లేకపోవడంతో ప్రైవేట్ ఆటోలు, కార్లు, టాటా ఏసీలను వారు ఆశ్రయించాల్సి వచ్చింది. ఇదే అదునుగా భావించిన ప్రైవేటు వాహనాల యజమానులు ప్రయాణికుల నుంచి రెట్టింపు చార్జీలు వసూలు చేసి సొమ్ము చేసుకున్నారని పలువురు ప్రయాణికులు ఆరోపించారు.

# లక్ష్మీ నృసింహా ఆలయ అభివృద్ధికి ఎల్లవేళల కృషి చేస్తా

## - రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 ప్రజా కలం : కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్ లక్ష్మీనృసింహస్వామి ఆలయ అభివృద్ధికి ఎల్లవేళలా తనవంతు కృషి చేస్తానని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. చుక్కాపూర్ లక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన ఆశీర్వచన భవనాన్ని, భక్తుల నివాస గృహాలను బుధవారం ఆయన ప్రారంభించారు. మరిన్ని అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.

అంతకు ముందు షబ్బీర్ అలీకి ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. చుక్కాపూర్ లక్ష్మీ నృసింహా స్వామి ఆలయం ఎంతో మహిమగలదన్నారు. ఛైర్మన్ కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధి జరిగిందని, అందుకే ఆయనను తిరిగి ఛైర్మన్‌గా నియమించామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ మాజీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ నర్సింగ్ రావు, కాంగ్రెస్ పాల్వం చ మండలాధ్యక్షుడు రమేష్ గౌడ్, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ ఇంద్రకరణ్ రెడ్డి, గూడెం శ్రీనివాస్ రెడ్డి, మాచారెడ్డి మండల అధ్యక్షుడు నౌసి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# 'బస్సుల బంద్' తో స్తంభించిన రవాణా వ్యవస్థ

- డిపోలకే పరిమితమైన బస్సులు - బస్సులు, ప్రయాణికులు లేక బోసిపోతున్న బస్టాండ్లు
- ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్న ప్రజలు
- ఆర్టీసీ బందుతో భారీగా దండుకుంటున్న ప్రైవేటు వాహనాల యజమానులు





కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 ప్రజా కలం :

తమ డిమాండ్ల సాధన కోసం టిఎస్ ఆర్టీసి కార్మికులు సమ్మెలోకి వెళ్లడంతో కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితం అయ్యాయి. దీంతో ప్రజారవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయింది . ప్రజలు తమ అత్యవసర ప్రయాణాల కోసం ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తుండగా, ఇదే అదునుగా భావించిన ప్రైవేటు వాహనాల యజమానులు భారీగా దండుకుంటున్నారు. అధికారులు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

జిల్లాలో డిపోల కే పరిమితమైన బస్సులు...

నేటి అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ కార్మికులు సమ్మె చేపట్టడంతో కామారెడ్డి జిల్లాలోని కామారెడ్డి, బాన్సువాడ ఆర్టీసీ డిపోల



నుంచి బస్సులు బయటకు కదలడం లేదు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కామారెడ్డి, బాన్సువాడ, ఎల్లారెడ్డి తదితర ప్రాంతాల నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు ప్రయాణికులు తప్పని పరిస్థితుల్లో ప్రైవేటు వాహనాలైన ఆటోలు, కార్లు, టాటా ఏసీలను ఆశ్రయిస్తున్నారు.

టీఎస్ ఆర్టీసీ జేఏసీ ప్రభుత్వంతో జరిపిన చర్చలు విఫలమయ్యాయి. దీంతో ఆర్టీసీ కార్మికులు సమ్మెలోకి వెళ్లారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ కమిటీ నాలుగు వారాల సమయం కోరగా, అందుకు ఆర్టీసీ జేఏసీ అంగీకరించలేదు. దీంతో సమ్మె అనివార్యమైంది.

ప్రత్యమ్నాయ ఏర్పాట్ల లో అధికారులు.....

ఆర్టీసీ కార్మికుల సమ్మెకు వెళ్లడంతో ప్రజా రవాణాకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ప్రత్యమ్నాయ చర్యలు చేపడుతోంది. జిల్లాల వారీగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని =ూలకు రవాణాశాఖ ఆదేశించింది. ప్రైవేటు డ్రైవర్లు, వాహనాల వివరాలు సేకరించి, అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించింది. ఏది ఏమైనాప్పటికీ ఆర్టీసీ సమ్మెతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# బీ ఆర్ఎస్ ను వీడను, బీజేపీలో చేరను

-నేను పార్టీ మారుతున్నానన్నవార్తలు నిరాధారం
-తీవ్రంగా ఖండించిన బీఆర్ఎస్ నేత జీవన్ రెడ్డి
-కాంగ్రెస్, బీజేపీ కుట్రలో భాగమే నాపై దుష్ప్రచారం
-కంఠంలో ప్రాణమున్నంత వరకూ కేసీఆర్ బాట వీడను

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్22:

తాను బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి బీజేపీలోకి మారుతున్నానని కొన్ని వార్తా సంస్థల్లో జరుగుతున్న ప్రచారం పూర్తిగా నిరాధారమని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. తాను జీవితంలో ఎప్పుడూ బీఆర్ఎస్ ను వీడను, బీజేపీతో సహా మరే పార్టీలో చేరను అని ఆయన స్పష్టం చేశారు. రాజకీయంగా తనను ఎదుర్కొనే దమ్ము లేక కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఒక పథకం ప్రకారం సాగిస్తున్న కుట్రలో భాగమే తనపై ఈ దుష్ప్రచారం అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తన కంఠంలో ప్రాణమున్నంత వరకూ కేసీఆర్ బాట వీడనని, చివరి వరకు గులాబీ నీడలోనే రాజకీయాలు చేస్తానని ఆయన అన్నారు.



తాను రాజకీయ ఓనమాలు దిద్దుకున్న పార్టీ బీఆర్ఎస్ అని, తన రాజకీయ గురువు, ఆరాధ్య దైవం కేసీఆర్ అని జీవన్ రెడ్డి తెలిపారు. తాను బీజేపీలో చేరడానికి కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషీని ఢిల్లీలో కలిసినట్టు కట్టుకథలు ప్రచారం చేసురున్నారని ఆయన మండిపడ్డారు. నిజానికి తాను ఏ కేంద్ర మంత్రిని కలవలేదని, తాను హైదరాబాద్ లోనే ఉన్నానని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి పేక్ ప్రచారాలు మానుకోకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటానని జీవన్ రెడ్డి హెచ్చరించారు.

# రూ. 90 కోట్ల ప్రభుత్వ భూమిని కాపాడిన హైడ్రా

- శంషాబాద్‌లో 9 ఎకరాల స్థలంలో ఆక్రమణల తొలగింపు
- రంగంలోకి దిగి ఫెన్సింగ్, బోర్డులు ఏర్పాటు చేసిన అధికారులు





హైదరాబాద్, ఏప్రిల్ 22 (ప్రజా కలం): రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల పరిధిలో 'హైడ్రా' (న్ణ=ూ) బుధవారం భారీ ఆపరేషన్ చేపట్టింది. సుమారు రూ.90 కోట్ల విలువైన 9.05 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమణ దారుల కబంధ హస్తాల నుంచి కాపాడింది. రెవెన్యూ, మున్సిపల్ అధికారుల పర్యవేక్షణలో అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసి, స్థలాన్ని తిరిగి ప్రభుత్వ పరం చేసింది.

రెవెన్యూ రికార్డుల (ఖస్రా పహాణీ) ప్రకారం శంషాబాద్‌లోని సర్వే నంబర్ 626/2లో మొత్తం 176.05 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో 166 ఎకరాలను ప్రభుత్వం అటవీ అభివృద్ధి సంస్థకు కేటాయించగా, మరో 9.05 ఎకరాల భూమి మిగిలింది. అయితే, ఈ స్థలాన్ని నిజాంల కాలం నాటి (సీఎస్ 14) భూమిగా పేర్కొంటూ కొందరు వ్యక్తులు హక్కుల కోసం కోర్టును ఆశ్రయించారు. ఈ వివాదం ప్రస్తుతం హైకోర్టులో పెండింగ్‌లో ఉంది. తుది తీర్పు వెలువడే వరకు ఆ భూమి స్వరూపాన్ని మార్చరాదని, అక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని ఉన్నత న్యాయస్థానం 'స్టేటస్ కో' (యథాతథ స్థితి) ఆదేశాలు జారీ చేసింది.

కానీ, కోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ తజమ్ముల్ మొయినుద్దీన్ ఖాన్ అనే వ్యక్తి సదరు భూమిని చదును చేసి, ప్రీకాస్ట్ గోడలు నిర్మించి అనధికారికంగా లేఅవుట్‌గా మార్చాడు. అక్కడితో ఆగకుండా అందులో కొన్ని ప్లాట్లను కూడా ఇతరులకు విక్రయించినట్లు రంగారెడ్డి కలెక్టర్, శంషాబాద్ మున్సిపల్ అధికారులకు 'ప్రజావాణి'లో ఫిర్యాదులు అందాయి. క్షేత్రస్థాయిలో పరిశీలించిన అధికారులు.. భూ ఆక్రమణ చట్టం 1905 ప్రకారం కట్టడాలను తొలగించాలని మొయినుద్దీన్‌కు నోటీసులు ఇచ్చారు.

ఆయన ఆ ఆదేశాలను ఏమాత్రం పట్టించుకోకపోవడంతో, ఆక్రమణలను తొలగించాలని మున్సిపల్, రెవెన్యూ అధికారులు హైడ్రాకు అధికారికంగా లేఖ రాశారు.

దీనిపై తక్షణమే స్పందించిన హైడ్రా సిబ్బంది.. బుధవారం ఉదయం భారీ యంత్రాలతో రంగంలోకి దిగారు. లేఅవుట్‌లో వేసిన ప్రీకాస్ట్ గోడలను, ఇతర అక్రమ కట్టడాలను పూర్తిగా తొలగించారు. అనంతరం ఆ 9.05 ఎకరాల భూమి చుట్టూ ఇనుప కంచె (ఫెన్సింగ్) వేసి, 'ఇది ప్రభుత్వ భూమి' అని స్పష్టం చేస్తూ అధికారిక బోర్డులను ఏర్పాటు చేశారు. మున్సిపల్, రెవెన్యూ అధికారుల సమక్షంలోనే ఈ ఆపరేషన్ విజయవంతంగా పూర్తయింది.

# ఇంజనీరింగ్,డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలి

-ఆర్టీసీ కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలి
-ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్

మేడిపల్లి ఎప్రిల్ 22(ప్రజాకలం న్యూస్)

ఆర్టీసీ కార్మికుల రాష్ట్ర వ్యాప్త సమ్మె సందర్బంగా బుధవారం ఉప్పల్ డిపోవద్ద ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెకు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్బంగా పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని చేస్తున్న సమ్మెకు ఏఐఎస్ఎఫ్ మద్దతు ఇస్తుందని, ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు సమ్మె చేయడం వల్ల ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితం



అయ్యాయని, కార్మికుల సమ్మె ప్రారంభం వల్ల ఇంజనీరింగ్ ,డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులు బస్సులు లేక చాలా ఇబ్బందులు పడి సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోలేకపోయారని, మహిళలకు ఉచిత బస్ నేపథ్యంలో ప్రతి విద్యార్థిని ఆర్టీసీ బస్సులోనే ప్రయాణిస్తు కళాశాలలకు వస్తున్నారని అన్నారు. విద్యార్థులు ఆర్టీసీ బస్ పాస్ ల ద్వారా మారుమూల ప్రాంతాలు, పల్లెటూర్ల నుండి కళాశాలలకు వస్తున్నారని, అధికంగా విద్యార్థులు ఆర్టీసీ బస్సులు ఉపయోగిస్తున్నారని, అలాంటప్పుడు పరీక్షల సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతారని, రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నత విద్యాశాఖ, జేఎన్టీయూ అధికారులు వెంటనే విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా సెమిస్టర్ పరీక్షలను సమ్మె విరమణ అయ్యే వరకు తాత్కాలికంగా వాయిదా వేయాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్ కి ఇబ్బంది లేకుండా అధికారులు ఆలోచించాలని, 23 నుండి పాఠశాలలకు కూడా సెలవుల నేపథ్యంలో సంక్షేమ హాస్టల్, గురుకులాల్లో ఉండే విద్యార్థులు ఇంటికి వెళ్లడానికి కూడా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉంటుందని, ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల 32 న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు,గతంలో రేవంత్ రెడ్డి ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు తాము అధికారంలోకి వస్తే ఆర్టీసీ కార్మికుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని, ఆర్టీసీలో గుర్తింపు సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తామని ఇంకా అనేక హామీలు ఇచ్చి ఇప్పటికీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు కావస్తున్నా కమిటీలు వేసి కాలయాపన చేస్తున్నారు తప్ప ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించడం పూర్తిగా విఫలం చెందారని, ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్య ధోరణిని ఖండిస్తూ ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తున్నారని వెంటనే ప్రభుత్వం వారి డిమాండ్లను పరిష్కరించాలని పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

# మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి
- కొండాపూర్ మండలం తేర్పోల్, ఎదురుగుడెం గ్రామాల్లో మహిళా సమాఖ్య భవనాలకు భూమి పూజ చేసిన నిర్మలా జగ్గారెడ్డి



సంగారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 22(ప్రజాకలం ):

రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తుందని టీజీ ఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలరెడ్డి తెలిపారు.బుధవారం మండల పరిదిలోని తేర్పోల్, ఎదురుగూడెం గ్రామాలలో ఎన్ఆర్ ఈజీఎస్ రూ 10 లక్షల తో నిర్మంచే మహిళా సమాఖ్య భవనాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్బంగా నిర్మల రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల పక్షపాతి అని, మహిళల కోసం ప్రత్యేకంగా సఃఓఏమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రతి మహిళను కోటీశ్వరురాలిని చేసేందుకు డ్వాక్రా సంఘాల ద్వారా పావల వడ్డీకే రుణాలను అందించడం జరిగిందన్నారు. రాష్ట్రవలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని మహిళలందరికీ ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. ఇవే కాకుండా మహిళా సంఘాల సభ్యులకు ఇందరిమ్మ చీరలు, మహిళల పేరుపైన నూతన రేషన్ కార్డులు, ప్రస్తుతం ఇళ్ళు లేని వారికి మహిళల పేరుమీదనే ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించుకునేందుకు ప్రభుత్వం విడతల వారీగా రూ 5 లక్షల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు.

గత పాలకుల మాదిరిగా కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదన్నారు. గత 10 సంవత్సరాల గ్రామంలో ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, సర్పంచ్ సతీష్, కాంగ్రెస్ నాయకులు నర్సింహారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, వెంకటేశం గౌడ్. నర్సింలు, ప్రభుదాసు, అశోక్, గోపాల్ తో పాటు పంచాయతీ సభ్యులు, ఐకెపి వీఓలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com